ఆంధ్రజ్యోతి

★★★★★★

అమరావతి కృష్ణా

20 ఆదివారం 20 ఆగస్టు 2017

SUNDAY SPECIAL



బెజవాడ వాసులు భోజన ప్రియులే కాదు... శునక ప్రేమికులు కూడా! హోదాకు జాతి కుక్కల పెంపకం ఓ దర్పంగా భావిస్తున్నారు. ఇంటికి భద్రతదారుల్లా కాకుండా కుటుంబ సభ్యులుగా చూస్తున్నారు. రెండు, మూడేళ్లతో పోల్చి చూస్తే నగరంలో జాతి కుక్కల సంఖ్య పెరిగింది. ఇంకా పెరుగుతున్నది. విజయవాడ వాసులు జాతి కుక్కలపై పెంచుకుంటున్న మోజు ఈ వారం 'సండేస్పెషల్'...

భైరవుడు... మనలో ఒకడు

మధ్య పేజీల్లో



- కుక్కల పెంపకంపై పెరుగుతున్న ఆసక్తి
- గతం కంటే 15శాతం పెరుగుదల

పాములలంకలో జ్వరంతో మహిళ మృతి



పాములలంకలో జ్వరం సోకి మృతి చెందిన నాగరత్నం

3

తునికిపాడులో విషజ్వరాలు

- 400 మంది బాధితులు

హాట్ టాపిక్... నంద్యాల

- ఏ నోట విన్నా ఉప ఎన్నికపై చర్చ
- బెట్టింగులతో బిజీ

12

పల్లె పిలుస్తోంది..



- సమస్యల పరిష్కారానికి పల్లె నిద్ర
- ప్రభుత్వ ఆదేశాలకు జిల్లా యంత్రాంగం స్పందన భేష్
- సమస్యలను తెలుపుకునేందుకు ప్రజలకు అవకాశం
- రాజకీయ విభేదాలు పక్కన పెట్టి అభివృద్ధి బాట పట్టాలి

పల్లెనిద్రలో కలెక్టర్‌కు సమస్యలు తెలుపుకుంటున్న చిన్నాపురం గ్రామస్థులు (పాత చిత్రం)

కృత్తివెన్ను మండలం చినగొల్లపాలెం పల్లెనిద్రలో మండల ప్రత్యేకాధికారి (పాత చిత్రం)

పల్లె ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవడానికి ప్రభుత్వం చేపట్టిన పల్లెనిద్ర కార్యక్రమం పంచాయతీలకు వరమేనని చెప్పాలి. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి దోహదపడనుంది. సీఎం పిలుపులో భాగంగా స్పందించిన కలెక్టర్ ప్రప్రథంగా బందరు మండలం చిన్నాపురంలో ఈనెల 10న పల్లెనిద్ర నిర్వహించిన విషయం తెలిసిందే. తరువాత కలెక్టర్ బాటలో మండల ప్రత్యేకాధికారులంతా పల్లెబాట పట్టారు. ఫలితంగా గ్రామ సమస్యలు ఆలకించడానికి అధికారులకు, తమ సమస్యలను చెప్పుకోడానికి ప్రజలకు అవకాశం దొరికింది. రాజకీయ విభేదాలను పక్కన పెట్టి అధికారులకు సమస్యలు విన్నవించుకుని పరిష్కారానికి ఐక్యతతో అందరూ నడుం కట్టాలి.

9లో



గింజల నుంచి వచ్చిన మొలకలు

తుడిచిపెట్టుకుపోయిన పెసర

- రోజుల తరబడి వర్షాలతో మొలకలు
- ఫంగస్ సోకి బూజు పట్టిన కాయలు
- ఎకరానికి రూ. 16 వేల వరకు నష్టం

19

మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల పెసర పంట తుడిచిపెట్టుకుపోయింది. కాయలు రోజుల తరబడి నానటంతో గింజల నుంచి మొలకలు వస్తున్నాయి. పంట ఇంటికి వచ్చే తరుణంలో వర్షాలు నట్టేట ముంచాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.

రోడ్డు భద్రతపై సర్వే

- ఆరు వారాలపాటు 144 కిలోమీటర్లు
- విద్యార్థులు, రవాణా, పోలీస్, ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు
- ప్రభుత్వానికి నివేదిక



9

హెల్మెట్.... సెప్టెంబర్ ఫస్ట్



- ద్విచక్రవాహనదారులకు తప్పనిసరి
- డ్రైవర్లు సీటు బెల్టు ధరించాల్సిందే
- ఉల్లంఘించిన వారిపై కేసులు
- ట్రాఫిక్ అడ్వయిజరీ కమిటీ సమావేశం


రోడ్డు టెర్రర్‌కు ఫుల్‌స్టాప్ పెట్టడానికి జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ట్రాఫిక్ విషయంలో కఠినంగా అడుగులు వేయాలని నిర్ణయించింది. ఆ రోజు నుంచి ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్, కారు, మినీ వ్యాన్లు నడిపేవారు సీటు బెల్టు ధరించడం తప్పనిసరి చేశారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి డ్రంక్ అండ్ డ్రైవ్, సీటు బెల్టు ధారణపై అవగాహన కల్పించనున్నారు

8లో

గులకరాళ్లనే కాన్వాస్‌గా చేసుకుని ఇంటిని ఆకర్షణీయంగా మలుస్తున్నారు నేటితరం ఇంటీరియర్ డిజైనర్లు. సైజుల వారీగా రాళ్లను ఎంచకుని వాటిని చూడచక్కని చెట్లు, జంతువులు, కూరగాయలు, పండ్లు, పక్షులు, మనుషుల బొమ్మలుగా మలుస్తున్నారు. వీటిని చూస్తుంటే నిజంగా రాళ్లేనా లేక బొమ్మలనే తీసుకొచ్చి ఉంచారా అనే సందేహం కలగకమానదు. ఇలా రంగులతో రకరకాల బొమ్మల ఆకారంలో మలచిన రాళ్లకు చెక్కలను చేర్చి గోడల మీద అద్భుత చిత్ర కళాఖండాలు ఆవిష్కరిస్తున్నారు. సృజన ఉండాలే కానీ కొత్తకొత్త డిజైన్లకు కొదవే లేదన్నట్లుగా సాగుతోంది గృహాలంకరణ. రాళ్లకు రంగుల అద్దకంతో సజీవశిల్పాలుగా మలుస్తున్నారు నేటి గృహాలంకరణ కళాకారులు.

- ఆంధ్రజ్యోతి, విజయవాడఫీచర్స్









గులకరాళ్లతోనే...

● ఇంటికి నవ నగిషీలు

● రంగుల అద్దకంతో ఆకర్షణ ద్విగుణీకృతం

● పాత ఫ్యాషన్‌నే సరికొత్తగా ఆవిష్కరిస్తున్న ఇంటీరియర్ డిజైనర్లు


గృహాలంకరణ




గులకరాళ్ల తాపడంతో గదులు వర్ణరంజితం

రాళ్లకు రంగులద్ది సరికొత్త వన్నె తేవడం ఒక ఎత్తయితే నేరుగా గులకరాళ్లనే గృహాలంకరణలో వాడటం మరో పద్ధతి. ఇంటికి ప్రత్యేకత తీసుకురావడానికి అక్కడక్కడ గోడలకు గులకరాళ్లను తాపడం చేస్తున్నారు. వంటగది, హాలు, లివింగ్‌రూమ్, డ్రాయింగ్‌రూమ్, చిల్డ్రన్స్ బెడ్‌రూమ్... ఇలా గదుల్లోని ఏదో ఒక చోట కేవలం గులకరాళ్ల అమరికతో కొత్త లుక్ మోసుకువస్తున్నారు. అన్ని రాళ్లూ ఒకే ఆకారంలో దొరకవు. సముద్రతీరాల్లో దొరికే రాళ్లు రకరకాల రంగుల్లో గుండ్రంగా నున్నగా మెరుస్తుంటాయి. అలాంటి వాటిని తెచ్చుకునే వాళ్లు కొందరైతే, సిమెంట్, కాంక్రీట్‌తో చేసిన గులకరాళ్లను అలంకరించే వాళ్లు మరికొందరు. ఇవి చూడ్డానికి సహజంగానే ఉంటున్నాయి. కొవ్వొత్తుల స్టాండ్‌లు, కుండీలలోనూ, కుండీల పక్కన, గుమ్మం ముంగిట, పెరటిలో గులకరాళ్లను అలంకరించడం ఏనాటి నుంచో మనం చూస్తూనే ఉన్నాం. డైనింగ్ టేబుల్ మ్యాట్స్ సైతం గులకరాళ్లను అతికించి చేసినవే వాడకునే వారూ ఉన్నారు. పారదర్శకంగా ఉండే గాజు సీసాలు, వేజ్‌ల్లో గులకరాళ్లను పోసి వాటిల్లో ఏదో ఒక అలంకరణ సామాగ్రి, పూల కొమ్మల్ని అమర్చుకుంటున్నారు.





● హద్దేలేని సృజన

మెరిసే రాళ్ల అందమే వేరయా..

సహజమైన గులకరాళ్ల అందాలకు తోడుగా రంగురంగుల్లో రాత్రిపూట మెరిసే గ్లోపెబ్బల్స్ వాడేవారు లేకపోలేదు. చీకటిలో మెరిసే గుణం కలిగి ఉండే ఇవి బయోల్యూమినిసెన్స్ పదార్థం, రెజిన్‌తోనూ చేసిన కృత్రిమ రాళ్లు కావడమే దీనికి కారణం. వీటిని సూర్యకాంతిలో పది నుంచి 20 నిమిషాలు ఉంచితే పదిపన్నెండు గంటల పాటు నిరంతరాయంగా వెలుగుతుంటాయి. వీటి నుంచి ఎలాంటి దుష్పరిణాలు ఎదురుకావు. పర్యావరణానికీ మంచి చేసేవే. పైగా ఇవి నీళ్లలో వేసినా మెరుస్తుంటాయి. బ్యాటరీలు, విద్యుత్‌తో పనిలేకుండా రంగురంగుల్లో మెరిసే గ్లో పెబ్బల్స్ కుండీల్లో అక్వేరియాల్లో, గాజు బౌల్స్‌లో, పెరట్లోని బాటకు ఇరువైపులా ఎక్కడైనా అమర్చుకుంటే ఆ అందం చూడ తరం కాదు. ఇలా సహజమైన గులక రాళ్లతోనూ, కృత్రిమ రాళ్లతోనూ బొమ్మలుగా మలచిన రాళ్లు, గ్లోపెబ్బల్స్‌తో ఇంటిని శోభాయమానం చేసేస్తున్నారు నేటి తరం ఇంటీరియర్ డిజైనర్లు. అతి సాధారణంగా కనిపించే గులకరాళ్లతోనూ ఇంటిని ఆకర్షణీయంగా మలచుకోవడం చూస్తే సృజనకు హద్దేముంది అనిపించట్లేదూ..!

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 23 నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : అక్టోబరు 8 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : అక్టోబర్ 19వ తేదీకి కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను ఆదివారం జారీ చేస్తారు.సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

వణికిస్తున్న సీజనల్ వ్యాధులు

● ఆసుపత్రులు రోగులతో కిటకిట ● వైరల్ జ్వరాల విజృంభణ

గుడివాడ టౌన్: పట్టణంలో సీజనల్ వ్యాధులు విజృంభించాయి. ప్రతి ఇంటిలో జ్వరాలబారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాసుపత్రితోపాటు ప్రతి ప్రైవేట్ ఆసుపత్రిలో జ్వరబాధితులు కిటకిటలాడుతున్నారు. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తుండడంతో పట్టణంలో వైరస్ బాగా వ్యాప్తిచెంది వైరల్ ఫీవర్ విజృంభిస్తోంది. ఒకపక్క రహదారులు చిత్తడి చిత్తడిగా మారడం, పారిశుధ్యం తొలగించినప్పటికీ కంపు, దుర్వాసనతో దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో ప్రజలు అంటువ్యాధుల బారిన పడుతున్నారు. మున్సిపల్ ప్రజారోగ్య శాఖ సిబ్బంది ఎక్కడా బ్లీచింగ్, ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వేసి దోమల నిర్మూలనకు చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. పట్టణంలో టైఫాయిడ్, మలేరియా జ్వరాలతోపాటు అక్కడక్కడా డెంగ్యూ లక్షణాలు కూడా కనిపిస్తున్నాయి. ఆగస్టు నుంచి ప్రతిరోజు 10 నుంచి 15 టైఫాయిడ్, మలేరియా, వైరల్ ఫీవర్ కేసులు ప్రభుత్వాసుపత్రికి వస్తున్నాయి. ఆసుపత్రిలో టైఫాయిడ్, మలేరియా జ్వరాలకు మందులు ఉన్నప్పటికీ ఇన్‌పేషెంట్‌లుగా చేర్చుకోకుండా రోగులకు మందులు ఇచ్చి పంపిణీ చేస్తున్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలో కూడా టైఫాయిడ్, మలేరియా బాధితులు చేరుతున్నారు.

జాగ్రత్తలు పాటించండి

వర్షాలు పడడంతో అపరిశుభ్ర వాతావరణం వల్ల సీజనల్ వ్యాధులు వస్తున్నాయని, పట్టణ ప్రజలు కాచి చల్లార్చిన నీరు తాగాలని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ సత్యనారాయణ తెలిపారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నిల్వనీరు లేకుండా చూడాలని, మున్సిపాలిటి సరఫరా చేసే తాగునీటిలో క్లోరిన్ శాతం సమపాళ్లలో ఉండాలని, నిల్వ ఉంచిన వస్తువులు తినకూడదని సూచించారు. ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలినప్పటికీ ప్రభుత్వాసుపత్రిలో మందులు అందుబాటులో ఉన్నాయని, ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.

సత్యనారాయణ, ఆసుపత్రి సూపరింటెండెంట్

డెంగ్యూ లక్షణాలతో ఆసుపత్రిలో యువకుడు

గుడివాడ టౌన్: డెంగ్యూ లక్షణాలతో ఓ యువకుడు ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నాడు. రాజస్థాన్‌కు చెందిన ప్రకాష్ అనే యువకుడు అలంకార్ టెంట్ హౌస్‌లో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో జ్వరంతో వారం రోజుల క్రితం మాగంటి ఆసుపత్రిలో చికిత్సకు చేరాడు. డెంగ్యూ టెస్టులో పాజిటివ్ రిపోర్టు వచ్చిందని, ప్లేట్‌లెట్స్ 71 వేలకు తగ్గిపోయాయని డాక్టర్ మాగంటి శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం అతనికి ప్రాణభయం లేదని చెప్పారు.



డెంగ్యూ లక్షణాలతో చికిత్స పొందుతున్న ప్రకాష్

బాలుడికి మెదడువాపు వ్యాధి

గుడివాడ టౌన్ : బాలుడికి మెదడు వాపు వ్యాధి సోకడంతో మెరుగైన వైద్య చికిత్సలకు విజయవాడ ఎయిమ్స్‌కు తరలించారు. నాగవరప్పాడుకు చెందిన 11 నెలల ఉదయకుమార్ ఈ నెల 9వ తేదీన జ్వరంతో బాధపడుతుండగా తల్లిదండ్రులు మాగంటి పిల్లల వైద్యశాలకు తీసుకు వచ్చారు. స్కానింగ్ తీయగా మెదడువాపు ఉందని తేలడంతో మెరుగైన వైద్య చికిత్సకు ఎయిమ్స్‌కు తరలించినట్టు డాక్టర్ మాగంటి శ్రీనివాస్ తెలిపారు.

పాములలంకలో జ్వరంతో మహిళ మృతి

తోట్లవల్లూరు: మండలంలోని పాములలంకలో జ్వరం సోకిన పాముల నాగరత్నం(56) శనివారం సాయంత్రం విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో మృతిచెందింది. సాయంత్రం 6 గంటల సమయంలో మృతిచెందటంతో గ్రామంలోని బంధువులకు సమాచారం అందించారు. దీంతో పాములలంక నుంచి బంధువులు విజయవాడ బయలుదేరారు. నాగరత్నం ఈ నెల 15 నుంచి అస్వస్థతకు గురయింది. 16వ తేదీన దగ్గు, జలుబు, జ్వరంతో పాములలంక ఆరోగ్య ఉప కేంద్రానికి వచ్చిందని వైద్యసిబ్బంది తెలిపారు. జ్వరం 96 ఉందని, మందులు తీసుకు వెళ్ళిందని తెలిపారు. అయినా తగ్గకపోవటంతో ఒక ఆర్ఎంపీ వద్ద చికిత్స పొందినట్టు గ్రామస్థులు చెపుతున్నారు. ఆర్ఎంపీ నుంచి శుక్రవారం ఉయ్యూరు ఆస్పత్రికి వెళ్ళగా అక్కడ నుంచి విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. విజయవాడలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. నాగరత్నంకు ప్లేట్‌లెట్స్ పడిపోయి మృతిచెందిందని సర్పంచ్ పాముల శ్రీనివాసరావు చెప్పారు. నాగరత్నం మృతి గ్రామంలో కలకలం కలిగిస్తోంది.

పాములలంకలో పెరిగిన రోగులు



ప్రత్యేక వైద్య శిబిరంలో రోగులకు వైద్యం చేస్తున్న డాక్టర్ గోపాలనాయక్







తోట్లవల్లూరు పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న పాములలంక జ్వర బాధితులు

పాములలంక(తోట్లవల్లూరు): మండలంలోని పాములలంకలో శనివారం జ్వరాల బాధితులు పెరిగారు. స్థానిక ఆరోగ్య ఉప కేంద్రంలోని ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం రోగులతో కిటకిటలాడింది. వర్షాలు కురుస్తు వాతావరణం నిమ్ముగా ఉండటంతో శుక్రవారం రాత్రి జ్వరం బాగా పెరిగి తట్టుకోలేకపోయామని బాధితులు చెప్పారు. శుక్రవారం చికిత్స పొందిన వారు కూడా మరింత నీరసించిపోయి ఆరోగ్య ఉప కేంద్రానికి వచ్చారు. ఉదయం నుంచి జ్వర బాధితులు, ఒళ్లు నొప్పులతో బాధపడేవారు చికిత్స కోసం వస్తూనే ఉన్నారు. డాక్టర్ గోపాలనాయక్ రోగులకు పరీక్షలు నిర్వహించారు. రెండోరోజు వైద్య శిబిరంలో 59 మంది చికిత్సలు పొందారని డాక్టర్ గోపాలనాయక్ తెలిపారు. వీరిలో ఐదుగురు కొత్త బాధితులు ఉన్నారని తెలిపారు. జ్వరాలు తగ్గే వరకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని కొనసాగిస్తామన్నారు.

తోట్లవల్లూరు పీహెచ్‌సీలో: అలాగే పాములలంక ప్రత్యేక వైద్య శిబిరానికి నీరసించి వచ్చిన రోగులు సెలైన్ కోసం తోట్లవల్లూరు పీహెచ్‌సీకి ఆటోలలో వచ్చారు. పీహెచ్‌సీలో బెడ్‌లు పాములలంక జ్వరాల బాధితులతో నిండిపోయాయి.

ఉయ్యూరు, విజయవాడలకు: అదేవిధంగా పాములలంక గ్రామం నుంచి జ్వర పీడితులు సుమారు 50 మంది విజయవాడ, ఉయ్యూరు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్ళారు. ఇక్కడ ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసినప్పటికీ చాలామంది ప్రాణభయంతో ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్ళిపోతున్నారని సర్పంచ్ పాముల శ్రీనివాసరావు చెప్పారు. ఇవి వైరల్ జ్వరాలేనని, ఎలాంటి ప్రాణాపాయం ఉండదని, బాధితులు భయం చెందాల్సిన అవసరం లేదని డాక్టర్ గోపాలనాయక్ చెపుతున్నారు. ఎలాంటి జ్వరాన్నైనా తగ్గించే మందులు ఉన్నాయని భరోసా ఇస్తున్నారు. అయినప్పటికీ రోగులు వెళ్లిపోతున్నారు.

తునికిపాడులో విషజ్వరాలు

● 400 మంది జ్వర పీడితులు





జ్వరంతో బాధపడుతున్న కృష్ణకుమారి, కళావతి

తునికిపాడు - గంపలగూడెం: తునికిపాడు గ్రామంలో 10 రోజుల నుంచి దాదాపు 400 మందికి పైగా విషజ్వరాల బారినపడి బాధపడుతున్నారు. తునికిపాడు గ్రామంలో 3500 మంది జనాభా ఉండగా వారిలో సగటున ఇంటికి ఒకరు చొప్పున జ్వరపీడితులుగా ఉన్నారు. చాలావరకు వైరల్ ఫీవర్లు కావడంతో కుటుంబంలో ఒకరికి వచ్చిన తరువాత కుటుంబ సభ్యులకు సోకి జ్వరపీడితులుగా మారిపోతున్నారు. టైఫాయిడ్, డెంగ్యూ లక్షణాలైన ప్లేట్‌లేట్లు పడిపోవడం జరుగుతోంది. తునికిపాడు ఎంపీటీసీ సభ్యురాలు కర్నాటి రత్నకుమారి టైఫాయిడ్ బారినపడగా, ఎలమా కృష్ణకుమారి, సామ్రాజ్యమ్మ, కొమ్మినేని కళావతి, తదితరులు డెంగ్యూ లక్షణాలతో బాధపడుతున్నారు. గ్రామంలో ఆర్ఎంపీలు చికిత్స చేస్తున్నారు. సమీపంలో తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఉన్న మధిర పట్టణంలోని మూడు ప్రైవేట్ ఆసుపత్రుల్లో తునికిపాడు గ్రామ జ్వరపీడితులు చికిత్స పొందుతున్నారు. విషజ్వరాల విషయంలో తునికిపాడు గ్రామంలోని ముగ్గురు ఆర్ఎంపీల వైద్యపరిధి దాటిపోవడంతో బాధితులకు మెరుగైన వైద్యం కోసం మధిరకు రిఫర్ చేస్తున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యపరీక్షలు రూ. 25 వేల నుంచి రూ.30వేల వరకు ఖర్చు అవుతుండటంతో ప్రభుత్వ వైద్యసహాయం కోసం ఎదురు చూస్తున్నారు.



విషజ్వరంతో బాధపడుతున్న సామ్రాజ్యమ్మ

పేదరికంలో ఉన్న వారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. గ్రామంలో మరుగుదొడ్లు లేనివారు, కొంతమంది మరుగుదొడ్లు ఉన్నా వాటిని ఉపయోగించకుండా కాలకృత్యాలను తీర్చుకోవడానికి తునికిపాడు హైస్కూల్ రహదారి మార్జిన్‌ను బహిర్గభూమిగా ఉపయోగించడం చేస్తుండటంతో పారిశుధ్యం పడకేసి గ్రామంలో విషజ్వరాలు విజృంభించాయి. 15 రోజుల క్రితం మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు గ్రామంలోని పరిస్థితిపై అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదు. గ్రామంలోని అన్ని కాలనీల్లో విషజ్వరాలు ఉన్నాయి. వెంటనే అధికారులు చొరవ తీసుకుని జ్వరపీడితులకు వైద్యం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



ధర్నా సందర్భంగా మాట్లాడుతున్న కేయూ వీసీ రామకృష్ణారావు

కేయూ వద్ద ఎస్ఎఫ్ఐ ధర్నా

మచిలీపట్నం-టౌన్: సకాలంలో పరీక్షలు నిర్వహించి, పరీక్షా ఫలితాలు విడుదల చేయాలంటూ కృష్ణా విశ్వవిద్యాలయం వద్ద శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నూర్‌మహ్మద్ ధర్నా శిబిరాన్ని ప్రారంభించి ప్రసంగించారు. పరీక్షల వాల్యుయేషన్ సక్రమంగా జరగడం లేదన్నారు. విశ్వవిద్యాలయం భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. తూర్పుకృష్ణా కార్యదర్శి ఎం. మహేష్ మాట్లాడుతూ, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ పరీక్షలు సకాలంలో నిర్వహించాలన్నారు. ఈ ధర్నాలో ఎం. సోమేశ్వరరావు, ప్రవీణ్, నాగబాబు, కీర్తి, కోటి, అనిల్, సుమంత్, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు. తొలుత పోలీసులకు నాయకులకు మధ్య వాగ్వివాదం జరిగింది.

డిసెంబరు నాటికి భవనాల నిర్మాణాలు : వీసీ

శిబిరాన్ని ఉపకులపతి ఆచార్య ఎస్. రామకృష్ణారావు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకుల నుద్దేశించి ప్రసంగించారు. డిసెంబరు నాటికి రుద్రవరంలో భవనాల నిర్మాణాలు పూర్తవుతాయన్నారు. సొంత భవనాలు ఏర్పడిన తరువాత సమస్యలు తగ్గుతాయన్నారు.

ఆంధ్రజ్యోతి
అవనిగడ్డ
4
కృష్ణా ● ఆదివారం 20 ఆగస్టు, 2017
అవనిగడ్డ । చల్లపల్లి । కోడూరు । మోపిదేవి । నాగాయలంక । ఘంటసాల

సినిమాలు

చల్లపల్లి: సాగర్: ఆనందో బ్రహ్మ, **కోమల:** నేనే రాజు నేనే మంత్రి, **కమల్:** జయ జానకి నాయక, **అవనిగడ్డ: వెంకటేశ్వర:** జయ జానకి నాయక, **రామకృష్ణ:** లై

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: ఆగస్టు 23 లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: ఆగస్టు 22న

(ఆగస్టు 21వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

పుష్కరఘాట్ వద్ద సామూహిక నదీహారతి నేడు

నాగాయలంక : మండల సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు శ్రీరామపాదక్షేత్రం పుష్కర ఘాట్‌లో కృష్ణమ్మ తల్లికి సామూహిక నదీహారతి కార్యక్రమాన్ని ఫౌండేషన్ అధ్యక్షుడు పిరాటి శ్రీనివాసరావు, కన్వీనర్ రేమాల శ్రీనివాసరావులు తెలిపారు. ఈకార్యక్రమానికి మండలంలోని భక్తులు, ప్రజలు విరివిగా తరలిరావాలని వారు కోరారు.

26న మండల సమావేశం

మోపిదేవి : ఈ నెల 26వ తేదీన మోపిదేవి మండల పరిషత్ పాలకవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జె.స్వర్ణభారతి చెప్పారు. ఎంపీపీ మోర్ల జయలక్ష్మి అధ్యక్షతన జరిగే సమావేశంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు విధిగా హాజరుకావాల్సింది కోరారు.

శివాలయంలో శని త్రయోదశి పూజలు

అవనిగడ్డ : శ్రీ రాజరాజేశ్వరీ సమేత రాజశేఖరస్వామి ఆలయం (శివాలయం)లో నవ గ్రహాలకు శనివారం పలువురు భక్తులు తైలాభిషేకం నిర్వహించి మొక్కు బడులు తీర్చుకున్నారు. వజ్జుల శ్రీనివాసశాస్త్రి ఆధ్వర్యంలో శని త్రయోదశి పూజలు నిర్వహించగా, పలువురు భక్తులు శనిత్రయోదశి పూజలు నిర్వహించారు.



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న న్యాయమూర్తి శ్రీనివాసరావు

ప్రతి విద్యార్థి పరిశోధనాత్మక దృష్టిని అలవర్చుకోవాలి

● సీనియర్ సివిల్ జడ్జి వై.శ్రీనివాసరావు

అవనిగడ్డ : ప్రతి విద్యార్థి పరిశోధనాత్మక దృష్టితో విద్య నేర్చుకోవాలని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి వై.శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఇటీవల స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రాథమిక హక్కులు - విధులు అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లోని విజేతలకు శనివారం బహుమతులు అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటైన సభకు కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ తుంగల లక్ష్మీప్రసన్న అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థి తన మేధస్సుతో మంచి విషయాలను సంగ్రహించి తద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు శ్రీనివాసరావు చేతులమీదుగా బహుమతులు అం దించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అందె శ్రీరామకృష్ణమూర్తి, బార్ అసోసియేషన్ సభ్యుడు గౌరిపర్తి శ్రీనివాసరావు, లోక్ అదాలత్ సభ్యుడు కొండవీటి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఇంగ్లీష్ క్లబ్‌కు ఎన్నికైన విద్యార్థులు

నారాయణలో ఎన్ఈసీ క్లబ్

అవనిగడ్డ : నారాయణ స్కూల్‌లో నారాయణ ఇంగ్లీష్ క్లబ్ (ఎన్ఈసీ) కార్యక్రమం శనివారం జరిగింది. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ గౌతమ్ మాట్లాడుతూ ఇంగ్లీష్ క్లబ్ ద్వారా విద్యార్థులకు ఆంగ్లభాషపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించి వారిలో హెడ్‌బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్‌గర్ల్‌ను నియమించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ విద్యాసంస్థల అధినేత కొండవీటి ఈశ్వరరావు, ఎ.వి.ఆర్.అకాడమి అధినేత గోపాలకృష్ణ, నారాయణ కృష్ణా డివిజనల్ డీన్ శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ఊరమాలపల్లి వద్ద బురదకయ్యగా రహదారి



కె.కొత్తపాలెం ప్రధాన రహదారి సమీపంలో గోతులు పడి నిలిచిన వర్షపునీరు

బురదకయ్యగా ఊర మాలపల్లి రహదారి

● కె.కొత్తపాలెం ప్రధాన రహదారి అధ్వానం ● పట్టించుకోని అధికారులు

కె.కొత్తపాలెం (మోపిదేవి) : మండలంలోని కె.కొత్తపాలెం పోతురాజు చెట్టు ప్రధాన రహదారి నుంచి ఉత్తరపాలెం, ఊరమాల పల్లికి వెళ్లే రహదారి బురద కయ్యగా చెరువును తలపించేలా అధ్వానంగా తయారైంది. గడిచిన నాలుగు సంవత్సరాలుగా రహదారికి విధిగా మరమ్మతులు చేస్తామంటూ దాట వేస్తున్నా రంటూ గ్రామ స్థులు ఆరోపిస్తున్నారు. కొత్తపాలెం ప్రధాన రహదారి నుంచి ఊరమాలపల్లి వరకు 500 మీటర్లు, ఉత్తరపాలెం వరకు మూడు కిలోమీటర్లు మేర ఉండే జిల్లా పరిషత్ రహదారి దశాబ్దాల తరబడి మరమ్మతులకు నోచకపోవటం లేదు. ఏ మాత్రం చినుకు పడినా భారీ స్థాయిలో గోతులుపడి ప్రయాణానికి తీవ్ర ఇబ్బందిగా మారుతుంది. నిత్యం ఈ రహదారిపై పాఠశాల విద్యార్థులు, వ్యాపారస్థులు, రైతులు, ప్రయాణాలు సాగిస్తూనే ఉంటారు. వాహనాలపై ప్రయాణం చేయలేక కె.కొత్తపాలెం గ్రామంలోనే వాహనాలను వదిలి వెళ్లాల్సి వస్తుందని ఆయా కుటుంబాలవారు చెబుతున్నారు. రహదారి దుస్థితిపై గ్రామంలో నిర్వహించే సమావేశాలు, మండల స్థాయిలో అధికారుల దృష్టికి లిఖిత పూర్వకంగా తెలియజేసినప్పటికీ ఏఒక్కరూ పట్టించుకోవటం లేదని గ్రామస్థులు చెబుతున్నారు. ఇప్పటికైనా రహదారికి కనీస మరమ్మతులు చేపట్టాల్సిందిగా దళితవాడ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మరమ్మతులు చేపట్టాలి

దండబత్తిన సురేష్, ఆటోడ్రైవర్



కె.కొత్తపాలెం శివారు ఊర మాలపల్లి వరకు బురద కయ్యగా ఉండే జిల్లా పరిషత్ రహదారి కనీసం మరమ్మతు లైనా చేపట్టాలని అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి ఎన్నో పర్యాయాలు తీసుకెళ్లాను. ప్రస్తుతం కొద్దిరోజుల్లో రహదారికి మరమ్మతులు చేపట్టని పక్షంలో మాలపల్లికి చెందిన దళితుల మంతా ఆందోళన చేపడతాం.

సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభించాం

చందన సుబ్బారావు, సర్పంచ్



కొత్తపాలెం ప్రధాన రహదారి నుంచి ఊర మాల పల్లి వెళ్లే రహదారి 300 మీటర్ల వరకు పంచాయతీ రహదారితో కలిపి సిమెంట్ రోడ్డుగా వేసేందుకు పనులు ప్రారంభించాం. మిగిలిన రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం.



సమ్మెలో పాల్గొన్న గ్రామీణ డాక్ సేవక్‌లు

కొనసాగుతున్న గ్రామీణ డాక్ సేవక్‌ల సమ్మె

అవనిగడ్డ : ఏడవ వేతన ఒప్పందాన్ని అమలుచేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక పోస్టాఫీసు ఎదుట డాక్ సేవకుల సంఘం ఆధ్వర్యంలో నాల్గవ రోజైన శనివారం ధర్నా నిర్వహించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి ఏడవ వేతన సవరణ ఒప్పందాన్ని వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకటేశ్వరరావుతోపాటు గ్రామీణ డాక్ సేవక్‌లు పాల్గొన్నారు.

ఆడపిల్లల శాతాన్ని పెంపొందించాలి

తుంగలవారిపాలెం (అవనిగడ్డ రూరల్): అవనిగడ్డ మండలంలో ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పూర్ణశక్తి కేంద్రం జిల్లా కో-ఆర్డినేటర్ పి.జ్యోతిర్మయి, మండల కో-ఆర్డినేటర్ పి.వరలక్ష్మి అన్నారు. ఆడపిల్లల శాతాన్ని పెంచటంపై అవగాహన కల్పించటానికి మండల పరిధిలోని తుంగలవారిపాలెంలో సర్పంచ్ దోవారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిర్మయి మాట్లాడుతూ ఆడపిల్లల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పలు పథ కాల గురించి అవగాహన కల్పించారు. పథకాలను పూర్తిస్థాయిలో అమలుచేయటం కోసమే పూర్ణశక్తి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు.

పంట కాల్వలో తూటుకాడ తొలగింపు

నాగాయలంక : మండలంలోని సెంట్రల్ ఛానల్ 4వ నెంబర్ కాల్వలో తూటుకాడ తొలగింపు కార్యక్రమాన్ని భావదేవరపల్లి, కమ్మనమోలు నీటి సంఘాలు పాల్గొని పర్యవేక్షించాయి. భావదేవరపల్లి ఆంజనేయస్వామి గుడి 4వ నెంబర్ కాలువ నుంచి కమ్మనమోలు వరకు మూడు కిలోమీటర్ల పొడవునా తూటుకాడ తొలగింపుకు ఇరిగేషన్‌శాఖ నిధులు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో శనివారం భావదేవరపల్లి నీటి సంఘం అధ్యక్షుడు మండలి ఉదయ భాస్కర్, కమ్మనమోలు నీటిసంఘం అధ్యక్షుడు కూనపరెడ్డి నాగమల్లేశ్వరరావు పాల్గొని కూలీలు చేస్తున్న పనులను పర్యవేక్షించారు.



సెంట్రల్ ఛానల్ 4వ నెంబర్ కాల్వలో తొలగిస్తున్న తూటుకాడ

ముగిసిన లబ్ధిదారుల ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మోపిదేవి : వివిధ కార్పొరేషన్లకు సంబంధించి రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు శనివారంతో ముగిశాయి. మం డల పరిషత్ కార్యాలయంలో రెండవ రోజైన శనివారం ఎస్‌బీఐ మోపిదేవి, అవనిగడ్డ, కేడీసీసీ బ్యాంక్ పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన దరఖాస్తు దారులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఆయా బ్యాంక్ శాఖల ప్రతినిధులు రుణాల మంజూరు, మండల స్థాయి కమిటీ సభ్యులు దరఖాస్తుదారులను ఇంటర్వ్యూ చేసి వారి ధ్రువపత్రాలను పరిశీలించారు. రుణాలు తీసుకున్న లబ్ధిదారులు విధిగా యూనిట్లు నెలకొల్పాల్సిందిగా వారు సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు ఎం.మల్లిఖార్జునరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అరజా సుబ్రహ్మణ్య ప్రసాద్, ఎంపీడీవో జె.స్వర్ణభారతి, ఈవోఆర్డీ వి.దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేత

మండల పరిధిలోని నడకుదురు శివారు రాముడుపాలెం ఎంపీయూపీ పాఠశాలలో 40 మంది విద్యార్థులకు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కేసీపీ షుగర్స్ లక్ష్మీపురం కర్మాగార డీజీఎం మండవ రామ్మోహనరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దాతల సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రముఖులు వడ్లమూడి గోపిచంద్, కోటిరెడ్డి, పాల్గొన్నారు. - చల్లపల్లి



భూ సమస్యల పరిష్కారానికే మీ ఇంటికి - మీ భూమి



రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు అందిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు

మోదుమూడి (అవనిగడ్డ రూరల్): రెవెన్యూకు సంబంధించిన సమస్యలను పరిష్కరించటానికి మీ ఇంటికి మీభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఆసియానాయక్ పేర్కొన్నారు. మండల పరిధిలోని మోదుమూడి పంచాయతీ కార్యాలయం వద్ద అన్నిరకాల భూ సమస్యల పరిష్కార నిమిత్తం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ఇంకా పరిష్కారం కాని భూసమస్యల పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాల మేర రైతుల సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా 14 మందికి పట్టాదార్ పాసుపుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీతాశర్మ, ఎంపీపీ బి.కనకదుర్గ, జడ్పీటీసీ సభ్యుడు కొల్లూరి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

● **అయోధ్య (మోపిదేవి):** ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మీ ఇంటికి మీభూమిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జె.విమలకుమారి విజ్ఞప్తి చేశారు. శనివారం మండలంలోని పెదకళ్లేపల్లి పంచాయతీ శివారు మేళమర్రు, అయోధ్య గ్రామాల్లో మీఇంటికి మీభూమి రెవెన్యూ సదస్సులు జరిగాయి. తహసీల్దార్ మాట్లాడుతూ భూములకు సంబంధించి ఏ విధమైన సమస్యలున్నా అర్జీ రూపంలో అందజేసి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. సర్పంచ్ అరజా వెంకట సుబ్బారావు, ఎమ్మార్ఐ పి.శ్రీనివాస్, వీఆర్వోలు కృపారావు, నీలికాంత్, మల్లిక్ తదితరులు ఉన్నారు.

● **కమ్మనమోలు (నాగాయలంక):** మీ ఇంటికి మీభూమి కార్యక్రమాల్లో భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించుకోవాలని తహసీల్దార్ ఎస్.నరసింహారావు రైతులు, ప్రజలకు వినతి చేశారు. శనివారం మండల పరిధిలోని కమ్మనమోలు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అడంగల్‌లో పేర్లు నమోదు సమస్య, పట్టాదారు పాస్‌పుస్తకాలు రానివారు, ఇతర భూసమస్యలను గ్రామసభలలో అర్జీలుగా అందజేసి శాశ్వతంగా పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొక్కిలిగడ్డ వెంకటాద్రి, ఎంపీటీసీ విశ్వనాథపల్లి లక్ష్మి, మాజీ ఎంపీపీ కోలా హరిశ్చంద్రుడు, పాల్గొన్నారు.



ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న తహసీల్దార్

గ్రామంలోని సమస్యలపై తహసీల్దార్ సమీక్ష

● కొత్తమాజేరులో తహసీల్దార్ పల్లెనిద్ర

కొత్తమాజేరు (చల్లపల్లి): కొత్తమాజేరులో తహసీల్దార్ బి.భిక్షారావు పల్లెనిద్ర చేశారు. పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం రాత్రి తహసీల్దార్ గ్రామస్తులతో సమావేశమయ్యారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, గ్రామ సమస్యలపై 19 అర్జీలు వచ్చాయి. అనంతరం తహసీల్దార్ జడ్పీ హైస్కూల్ కంప్యూటర్ ల్యాబ్‌లో పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ కిషోర్, వీఆర్వోలు రాజేంద్ర, రమణ, కృష్ణమోహన్‌లు పాల్గొన్నారు.

దాతల దాతృత్వాన్ని సద్వినియోగం చేసుకోండి



విద్యార్థులకు కాస్మోటిక్స్ అందిస్తున్న ఏఎంసీ ఛైర్మన్ చౌదరిబాబు తదితరులు

శ్రీకాకుళం (ఘంటసాల): దాతల దాతృత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ ఛైర్మన్ తుమ్మల చౌదరిబాబు పేర్కొన్నారు. శ్రీకాకుళం బాలికల హాస్టల్‌కు చెందిన విద్యార్థినులకు శ్రీజ ఇండస్ట్రీస్ అధినేత యార్లగడ్డ శ్రీనివాసరావు అందించిన కాస్మోటిక్స్‌ను శనివారం పంపిణీ చేశారు. చౌదరిబాబు మాట్లాడుతూ సర్పంచ్ తిరుమలశెట్టి భవాని వసతిగృహంలో ఉంటున్న విద్యార్థులకు దాతల సహకారంతో కనీస వసతులు, సౌకర్యాలు ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. అనంతరం 51 మంది విద్యార్థినులకు శ్రీనివాసరావు అందించిన కాస్మోటిక్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుమలశెట్టి భవాని, ఈవోపీఆర్‌డీ దాసి సీతారామారావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్న), తాడికొండ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు రేపు

ఘంటసాల: ఈనెల 21వ తేదీన మండల పరిషత్ కార్యాలయలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లకు సంబంధించిన రుణాలకై ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వి.టి.రామ్‌కుమార్ తెలిపారు. ఎస్సీలకు 93 యూనిట్లకు గానూ 446 మంది, ఎస్టీ నాలుగు యూనిట్లకు 45 మంది, బీసీ 60 యూనిట్లకు గానూ 219 మంది, కాపు 70 యూనిట్లకు 314 మంది, నాయీ బ్రాహ్మణులు ఒక యూనిట్ (15మంది గ్రూప్), క్రిస్టియన్ మైనార్టీ రెండు యూనిట్లకు నలుగురు దరఖాస్తు చేసుకున్నారన్నారు. దరఖాస్తుదారులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు.

ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తాం



రైతులతో మాట్లాడుతున్న ఇరిగేషన్ ఏఈ

కోడూరు: కాలువల చివరి ప్రతి ఎకరానికి వంతులవారీగానైనా సరే సాగునీరు అందిస్తామని ఇరిగేషన్ శాఖ ఏఈ కె.వి.జనార్దనరావు తెలిపారు. శనివారం మండలంలోని ఈస్ట్‌ఛానల్ 14వ నెంబర్ పంట కాలువ సమీపంలోని ద్వారకా గ్రామం వద్ద సాగునీటి ఉధృతిని తహసీల్దార్ కె.ఎ.నారాయణరెడ్డితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఏఈ మాట్లాడుతూ వంతులవారీగా అయినా సరే కాలువ చివరి భూములకు సాగునీరు అందించటానికి కృషి చేస్తున్నామన్నారు. ఎవరైనా అనధికారికంగా రొయ్యలు, చేపల చెరువులకు నీటిని తరలిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, అటువంటివారిపై వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.

ఉల్లి ధరను నియంత్రించాలి

● సీపీఎం తూర్పుకృష్ణా కార్యదర్శి మాగంటి బాబు

చల్లపల్లి : నిత్యావసర వస్తువుల్లో భాగమైన ఉల్లిపాయల ధరలను ప్రభుత్వం నియంత్రించి ప్రజలకు అందించాలని ప్రభుత్వాన్ని సీపీఎం తూర్పుకృష్ణా కార్యదర్శి మాగంటి హరిబాబు డిమాండ్ చేశారు. గుంటూరు బాపనయ్య భవన్‌లో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ చౌక ధరల దుకాణాల్లో బియ్యం తప్ప మిగిలిన నిత్యావసర వస్తువులను సరఫరా చేయటం లేదని, వాటిని వెంటనే సరఫరా చేయాలన్నారు. అవనిగడ్డ మండలంలో లంకమ్మ మాన్యం, నెరేళ్లపాలెం, చల్లపల్లిలోని నారాయణరావునగర్ రేషన్ దుకాణంలో కొత్తగా మంజూరు చేసినప్పటికీ, ఆయా ప్రాంతాల్లో షాపులు ఏర్పాటుచేయలేదని, అధికారులు వెంటనే వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం దివి డివిజన్ కార్యదర్శి శీలం నారాయణరావు, సీపీఎం నాయకులు వాకా రామచంద్రరావు, కొల్లాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

పాపవినాశనం (ఘంటసాల): పాపవినాశనం గ్రామంలో ఉన్న శ్రీరామ మందిరంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీసీతారామ, లక్ష్మణ ఆంజనేయ స్వామివార్ల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని శనివారం వైభవోపేతంగా నిర్వహించారు. గీతామాత గుత్తికొండ కోకిలాంబ సూచన మేరకు పెదపులిపాకకు చెందిన వాసుదేవానందగిరి స్వామీజీ విగ్రహాలను సమకూర్చగా, దేవాలయ ప్రాంగణంలో ఉత్సవమూర్తులకు అభిషేకాలు, ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేదపండితులు అగ్నిహోత్రం భాస్కరాచార్యుల ఆధ్వర్యంలో అర్చకులు ఉత్సవమూర్తులకు విశేష పూజలు నిర్వహించి అనంతరం దేవాలయంలో కొకిలాంబచే ప్రతిష్ఠించారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాల్లో సమరసతా సేవాఫౌండేషన్ ధర్మప్రచారక్ బాలగోపాల దుర్గాప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.

102 అర్జీలు స్వీకరణ

రామకృష్ణాపురం (కోడూరు): రామకృష్ణాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో రైతుల నుంచి 102 అర్జీలు స్వీకరించినట్లు తహసీల్దార్ కె.ఎ.నారాయణరెడ్డి తెలిపారు. మీఇంటికి మీభూమి గ్రామ సభలు ముగియటంతో రైతుల నుంచి వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించటానికి కృషి చేస్తామని తహసీల్దార్ తెలిపారు. ఈగ్రామసభకు ఆర్ఐ నాగవల్లి, డీటీ కె.శ్రీధర్‌బాబు, గ్రామ పంచాయతీ కార్యదర్శి దేగల యూన్సీలక్ష్మి, సర్పంచ్ అద్దంకి శారదాదేవి, వీఆర్వోలు కె.వి.వి.ప్రసాద్, కె.రాజబాబు, ఎం.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

● 160 మందికి గుండె, కిడ్నీ పరీక్షలు

కొత్తమాజేరు (చల్లపల్లి): గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని ఆంధ్రా హాస్పటల్ వైద్యులు డాక్టర్ కామినేని అచ్యుతబాబు అన్నారు. శనివారం ఆంధ్రా హాస్పటల్, సన్‌ఫ్లవర్ ఇంజనీరింగ్ కళాశాల జాతీయ సేవా పథకం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని డాక్టర్ కామినేని అచ్యుతబాబు, సన్‌ఫ్లవర్ గ్రూప్ వైస్ ఛైర్మన్ ఎం.జే.వి.పవన్ ప్రారంభించారు. శిబిరంలో 160 మందికి గుండె, కిడ్నీ వ్యాధుల నిర్ధారణకు ఈసీజీ, కిడ్నీ స్కానింగ్ చేశారు.



కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న ఆనందకుమార్, కళాశాల అధ్యాపక బృందం

ఎస్సార్‌వైఎస్పీలో వనం - మనం

చల్లపల్లి : ఎస్సార్‌వైఎస్పీ జూనియర్ కళాశాలలో వనం - మనం శనివారం ప్రారంభించారు. ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా ఆర్‌ఐవో అయినంపూడి ఆనందకుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ వనం - మనం ద్వారా 2 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కళాశాలలో 800 మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రశాంత వాతావరణంలో చదుకోవాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనం - మనం ఏవో సీహెచ్.జాన్, ప్రిన్సిపాల్ తగిరిశ సాంబశివరావు, అధ్యాపకులు ఎస్.నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

ఘంటసాలలో రూ.1.5 కోట్లతో బౌద్ధ ప్రాజెక్ట్

బౌద్ధ క్షేత్రమైన ఘంటసాలను పర్యాటకంగా అభివృద్ధి చేయడంలో భాగంగా రూ.1.5 కోట్ల నిధులతో రాష్ట్ర ప్రభుత్వం మహాపరినిర్యాణ బౌద్ధ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. బౌద్ధ ప్రాజెక్ట్‌కు సంబంధించిన నమూనా పోస్టర్ ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 100 అడుగుల పొడవు, 15 అడుగుల ఎత్తు గల శయన బుద్ధుని విగ్రహం ఏర్పాటు చేసి ఘటశాలను పర్యాటకంగా తీర్చిదిద్దుతామన్నారు. బుద్ధుని ప్రతిమను రెండు అంతస్థుల భవనంపై నిర్మిస్తామన్నారు. బౌద్ధక్షేత్రానికి వచ్చే భక్తులు, బిక్షవులు ప్రార్థనలు, ధ్యానాలు చేసుకునేందుకు వీలుగా గదులు నిర్మించనున్నామన్నారు. రానున్న బుద్ధ జయంతి నాటికి నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో జేసి2 మార్కండేయులు, డీఆర్వో ఎం.వేణుగోపాల్ రెడ్డి, ఆర్డీవోలు ఎస్.హరీష్, పి.సాయిబాబు, సీహెచ్ రంగయ్య ఉన్నారు. - విజయవాడ



బౌద్ధ ప్రాజెక్ట్ నమూన విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

నృసింహునికి సహస్ర దీపాలంకరణ



మంగళాద్రి వాసునికి శనివారం సాయంకాలం సహస్ర దీపాలంకరణ ఉత్సవం జరిగింది. దిగువ సన్నిధిలోని శ్రీకృష్ణదేవరాయ ముఖమండపంలో ఈ ఉత్సవం అత్యంత కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీదేవీ, భూదేవీ సమేతుడైన శ్రీలక్ష్మీనృసింహస్వామి వారిని దేదీప్యమానంగా ప్రకాశిస్తున్న సహస్ర దీపాల మధ్య వున్న ఊయలపై అధిష్టింపజేశారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ స్వామివార్లకు ఊంజల్ సేవ నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి మండెపూడి పానకాలరావు, ధర్మకర్తలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

- మంగళగిరి టౌన్

ఉప రాష్ట్రపతి వెంకయ్య
సన్మానసభకు సన్నాహాలు



ఐనవోలులో హెలిప్యాడ్ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శశిధర్ తదితరులు

ఆంధ్రజ్యోతి, అమరావతి: ఉప రాష్ట్రపతిగా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన తెలుగుతేజం ముప్పవరపు వెంకయ్య నాయుడికి ఈ నెల 26న జరగనున్న సన్మానసభకు అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయ సముదాయ ప్రాంగణంలో జరపాలని ఇప్పటికే ప్రాథమికంగా నిర్ణయించారు. అయితే అందులో ఎక్కడ అనే విషయాన్ని నిర్ధారించడంలో సీఆర్డీయే, గుంటూరు జిల్లా రెవెన్యూ యంత్రాంగం నిమగ్నమై ఉన్నాయి. ఇందుకోసమే సీఆర్డీయే కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్, గుంటూరు జిల్లా కలెక్టర్ కోన శశిధర్ తదితర అధికారులు శనివారం నాడు వెలగపూడి సచివాలయ సముదాయంలో పరిశీలన జరిపారు. 2, 3 ప్రదేశాలను చూసినప్పటికీ గతంలో రాష్ట్ర మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించిన చోటే వెంకయ్యనాయుడి సన్మానసభనూ జరిపితే బాగుంటుందనే అభిప్రాయం అధికారుల్లో ఉందని తెలిసింది. ఒకట్రెండు రోజుల్లోనే స్థలాన్ని ఖరారు చేసి, సన్మాన కార్యక్రమానికి సంబంధించిన సన్నాహాలను చేపట్టాలని అధికారులు భావిస్తున్నారని, ఉప రాష్ట్రపతి పదవిని చేపట్టిన తర్వాత వెంకయ్యనాయుడు రాష్ట్రాన్ని సందర్శిస్తుండడం ఇదే ప్రథమమైనందున ఈ సభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని, విస్తృత ఏర్పాట్లు చేయనున్నారని సమాచారం.

కలెక్టర్ పరిశీలన

తుళ్లూరు: ఉద్దండ్రాయునిపాలెం రాజధాని శంకుస్థాపన ప్రాంతం వద్ద గల హెలిప్యాడ్‌ను అలాగే సచివాలయం దక్షిణ వైపు స్థలం, ఐనవోలు దగ్గరలో ఉన్న హెలిప్యాడ్‌ను కలెక్టర్ శశిధర్ నేతృత్వంలోని అధికారుల బృందం పరిశీలించింది. వెలగపూడి సచివాలయం పక్కన ఉన్న స్థలంలో వెంకయ్యనాయుడు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులు సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చారు. సీఆర్‌డీయే కమిషనర్ శ్రీధర్, భూవ్యవహారాల డైరెక్టర్ చెన్నకేశవరావు, రూరల్‌ఎస్పీ అప్పలనాయుడు, అమరావతి ఎస్పీ విక్రాంత్ పాటిల్, సీఐ సుధాకర్ ఎలక్ట్రిల్ ఏస్ఈ, ఆర్అండ్‌బీ ఈఈ కలెక్టర్ వెంట ఉన్నారు.

'ఎన్‌డీఆర్‌ఎఫ్' ప్రతిపాదిత ప్రాంతం పరిశీలన

- భూ వివరాలు తెలుసుకున్న ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్

కొండపావులూరు(గన్నవరం): గన్నవరం మండలం కొండపావులూరులో ఎన్‌డీఆర్‌ఎఫ్ 10వ బెటాలియన్ నిర్మించనున్న ప్రాంతాన్ని శనివారం ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ పరిశీలించారు. భూమి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్‌డీఆర్‌ఎఫ్‌కు 50 ఎకరాల భూమి కేటాయించినట్లు కమాండెంట్ జాహెద్‌ఖాన్ వివరించారు. తొలుత రూ.75 కోట్లతో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, ఆఫీసర్స్ మెస్, క్వార్టర్స్ నిర్మించేందుకు ప్రతిపాదనలు ఉన్నట్లు తెలిపారు. నిధులు విడుదల చేసేందుకు భూమి స్థితిగతులను పరిశీలించేందుకే కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ వచ్చినట్లు సమాచారం అలాగే ఎన్ఐడీఎంకు కేటాయించిన పదెకరాల భూమిని కూడా పరిశీలించారు. సెకండ్ కమాండెంట్ లవ్‌కుమార్, నూజివీడు ఆర్డీవో చెరుకూరి రంగయ్య, ఇన్‌చార్జి తహసీల్దారు ముత్యాల శ్రీనివాస్, ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్

హోంగార్డులకు రెండు బీమా పథకాలు

- సద్వినియోగం చేసుకోవాలని డీఎస్పీ సూచన
- గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల హోంగార్డ్సకు అవగాహన సదస్సు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న హోంగార్డ్స్ డీఎస్పీ రామకృష్ణ

గుంటూరు : చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న హోంగార్డుల కోసం రెండు బీమా పథకాలను ప్రవేశపెట్టినట్లు గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల హోంగార్డ్స్ డీఎస్పీ సిహెచ్ రామకృష్ణ స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం గుంటూరులోని పోలీస్ కల్యాణ మండపంలో అర్బన్, రూరల్ హోంగార్డులకు ఆయా బీమా పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోంగార్డ్స్ ఐజీ హోంగార్డుల సంక్షేమం కోసం ఈ రెండు పాలసీలను అందుబాటులోకి తెచ్చారని తెలిపారు. ఇందులో గ్రూప్ జనతా, యాక్సిడెంట్ బీమా ఒకటి కాగా, గ్రూప్ మెడి క్లైమ్ బీమా మరొకటి అన్నారు. ఈ రెండు బీమా పథకాలకు గాను ఒక్కో హోంగార్డు ఏడాదికి రూ.2,097 చెల్లించాలన్నారు.

ఆ విధంగా ప్రీమియం చెల్లించిన వారికి జనతా యాక్సిడెంట్ బీమా ద్వారా రోడ్డు ప్రమాదంలో మృతి చెందితే రూ.2 లక్షలు వస్తాయన్నారు. రోడ్డు ప్రమాదంలో శాశ్వత అంగ వికలాంగులైతే వారికి రూ.లక్ష వస్తుందన్నారు. గ్రూప్ మెడి క్లైమ్ ద్వారా అనారోగ్యానికి గురైతే ఆయా వైద్య సేవలకు సంబంధించి రూ.50వేలు రీయింబర్స్‌మెంట్ వస్తుందన్నారు. అది కూడా సరిపోని పక్షంలో హోంగార్డ్స్ ఐజీని సంప్రదిస్తే ఆయన అవసరమైన మిగిలిన మొత్తాన్ని అందిస్తారన్నారు. ఇందుకు గాను ఇన్సూరెన్స్ సంస్థ రూ.18 లక్షలు పక్కన పెడుతుందన్నారు. ఆ మొత్తాన్ని ఈ విధంగా రీయింబర్స్‌మెంట్‌కు ఎక్కువ మొత్తంలో అవసరమైన వారికి కేటాయించే వీలు ఉందన్నారు.

ఇది హోంగార్డులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ రెండు బీమా పథకాలకు బీమా చెల్లించి సభ్యులుగా చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ మెహర్ బాబు, హోంగార్డ్స్ ఆర్ఐ కృష్ణ, ఆర్ఐ విజయ సారధి, హోంగార్డులు పాల్గొన్నారు.

రోబోటిక్ సర్జరీలకు పెరుగుతున్న ప్రాధాన్యం

- ల్యాప్రోస్కోపిక్ సర్జన్ పళనివేల్
- ఆసక్తికరంగా సైంటిఫిక్ సెషన్

గుంటూరు (మెడికల్): వైద్యరంగంలో రోబోటిక్ సర్జరీలకు ప్రాధాన్యం పెరుగుతోందని జెమ్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్ (కోయంబత్తూరు)కు చెందిన సుప్రసిద్ధ ల్యాప్రోస్కోపిక్ సర్జన్, బీసీ రాయ్ అవార్డు గ్రహీత డాక్టర్ సి.పళనివేల్ తెలిపారు. గుంటూరు వైద్య కళాశాల జింకానా ఆడిటోరియంలో జరుగుతున్న అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సదస్సు ఎసికాన్‌లో శనివారం జరిగిన సైంటిఫిక్ సెషన్‌లో ఆయన ప్రసంగించారు. గతంలో సాంకేతిక పరిజ్ఞానం అంతగా అభివృద్ధి చెందని రోజుల్లో ఓపెన్ సర్జరీలే చేయాల్సి వచ్చేదని, నేడు ల్యాప్రోస్కోపీ, ఎండోస్కోపీ, రోబోటిక్ సర్జరీలు వంటివి అందుబాట్లోకి వచ్చినట్లు చెప్పారు. రోబోటిక్ సర్జరీ వల్ల రక్తస్రావం ఉండదని, తక్కువ నొప్పి, తక్కువ కోత ఉంటుందని, రోగి ఒకరోజు లోనే ఇంటికి వెళ్లవచ్చని వివరించారు. పలు రకాల కేన్సర్ సర్జరీలకు రోబోటిక్ విధానం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. కేన్సర్ కణజాలం మొత్తం తొలగించడం వల్ల భవిష్యత్తులో రోగికి తిరిగి వ్యాధి సోకే అవకాశం


సదస్సులో ఏర్పాటు చేసిన స్టాల్స్

బాగా తగ్గిపోతుందని ఆయన స్పష్టం చేశారు.

రొమ్ము కేన్సర్ స్క్రీనింగ్‌పై శిక్షణ...

దేశంలో ఏటా లక్షా 54 వేల మంది మహిళలు కొత్తగా రొమ్ము క్యాన్సర్ బారిన పడుతున్నట్లు ఉషాలక్ష్మీ బ్రెస్ట్ కేన్సర్ ఫౌండేషన్ (హైదరాబాద్) చైర్మన్, ప్రముఖ బ్రెస్ట్ సర్జన్ డాక్టర్ పి.రఘురామ్ ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాధిని తొలిదశలో గుర్తించే మామోగ్రఫీ, ఇతర బ్రెస్ట్ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఖరీదైనవి కావడంతో అందరికీ అందుబాట్లో లేవన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య కార్యకర్తలకు క్లినికల్ బ్రెస్ట్ స్క్రీనింగ్ పరీక్షలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 3,061 మంది ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ ఇవ్వగా, వీరు క్షేత్రస్థాయిలో 3,990 గ్రామాల్లో 2 లక్షల


ప్రసంగిస్తున్న డాక్టర్ పళనివేల్, రఘురామ్

మందికి బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్లు వివరించారు. 221 మంది రొమ్ము క్యాన్సర్ రోగులను గుర్తించినట్లు చెప్పారు. అతి తక్కువ ఖర్చుతో సులువుగా వ్యాధి నిర్ధారణ చేసేందుకు ఆరోగ్య కార్యకర్తల శిక్షణ కార్యక్రమం గురించి కేంద్ర ఆరోగ్య శాఖకు ప్రతిపాదనలు పంపినట్లు ఆయన వెల్లడించారు. జాతీయస్థాయిలో ఈ కార్యక్రమం అమలు చేసేందుకు ప్రధానమంత్రి మోదీ ఆసక్తిగా ఉన్నట్లు డాక్టర్ రఘురామ్ తెలిపారు. సైంటిఫిక్ సెషన్‌లో కాంటినెంటల్ హాస్పిటల్ (హైదరాబాద్)కు చెందిన బేరియాట్రిక్ సర్జన్ డాక్టర్ వి.మహిధర్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటిరాలజిస్ట్ డాక్టర్ వెనిగళ్ల ప్రతాప్ మౌళి, డాక్టర్ చంద్రమోహన్ తదితరులు వివిధ అంశాలపై ప్రసంగించారు.

నేడు లైవ్ సర్జికల్ వర్క్‌షాప్

ఏపీ ఎసికాన్ సదస్సులో ప్రధాన ఆకర్షణగా ఆదివారం జరిగే లైవ్ సర్జికల్ వర్క్‌షాప్ నిలవనుంది. ప్రభుత్వాస్పత్రిలోని పొదిల ప్రసాద్ బ్లాక్‌లో మాడ్యులార్ థియేటర్లలో నిర్వహించే పలు శస్త్రచికిత్సలను జింకానా ప్రధాన ఆడిటోరియంలో హైలూమినెంట్ బ్రైట్ ఎల్‌సీడీ ప్రొజెక్టర్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. వీటిని తిలకిస్తూ ఆడిటోరియంలో వైద్యులు అడిగే ప్రశ్నలకు ఆపరేషన్లు చేస్తూనే సర్జన్లు సమాధానం ఇస్తారు. సుప్రసిద వైద్యనిపుణులు పళనివేల్ తదితరులు లైవ్ సర్జికల్ డెమాన్‌స్ట్రేషన్ నిర్వహించనున్నారు. ఈ వర్క్‌షాప్ పీజీ విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరగా ఉంటుంది. జింకానా ఆడిటోరియం సెల్లార్‌లో మందుల కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పెద్దసంఖ్యలో వైద్యులు తిలకించారు. ప్రదర్శన ఉంచిన ఆధునిక వైద్య పరికరాలను పరిశీలించారు.

నోటి క్యాన్సర్ నివారణకు పరిశోధనలు చేపట్టాలి

- విజయవాడలో ప్రారంభమైన ఆసియా రీజన్ ఓరల్ పెథాలజి స్పెషలిస్టుల సదస్సు
- ప్రారంభించిన ఏపీ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ బాబ్జి

గుంటూరు (కార్పొరేషన్): నోటిలో వచ్చే క్యాన్సర్ నివారణకు పరిశోధనలు చేపట్టాలని ఏపీ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ బాబ్జి తెలిపారు. గుంటూరు సిబార్ దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే ఆసియా రీజియన్ ఓరల్ ఫెథాలజి స్పెషలిస్టుల 8వ వార్షికోత్సవ సదస్సును శనివారం విజయవాడలోని హోటల్ గేట్‌వేలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబ్జి మాట్లాడుతూ ఏటా వేలాదిమంది యువత నోటి క్యాన్సర్‌తో మరణిస్తున్నారని తెలిపారు. గుంటూరు సిబార్ దంత వైద్య కళాశాల డీన్ డాక్టర్ లింగమనేని కృష్ణప్రసాద్ మాట్లాడుతూ క్యాన్సర్ కారక ఉత్పత్తులను



సదస్సులో ప్రసంగిస్తున్న డాక్టర్ బాబ్జి

నిషేధించాలని కోరారు. రానున్న రోజుల్లో నోటి క్యాన్సర్ నివారణకు మరిన్ని ప్రయోగాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. సదస్సులో భారతదేశంలోని వివిధ రాష్ట్రాల ప్రతినిధులతో పాటు మలేషియా, శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్, దక్షణ కొరియా దేశాల నుంచి సుమారు 250 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. సదస్సులో ఆయా దేశాల ప్రతినిధులు పరిశోధన పత్రాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఓరల్ ఫెథాలజి అంతర్జాతీయ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ తిలకరత్నే, ఆసియా విభాగం అధ్యక్షుడు డాక్టర్ రోజ్నా బింటీ జైన్, కార్యదర్శి, సదస్సు ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ రంగనాధన్ కన్నన్, సదస్సు ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ బీవీ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయేషా కేసు పునర్విచారణ పిటీషన్ తిరస్కరణ

ఆంధ్రజ్యోతి, విజయవాడ : అయేషా హత్య కేసు పునర్విచారణకు అనుమతి ఇవ్వాలని విజయవాడ నాలుగో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ కోర్టులో ప్రభుత్వ న్యాయవాది నాగరఘు దాఖలు పిటీషన్‌ను న్యాయమూర్తి ఇందిరా ప్రియదర్శిని తిరస్కరించారు. రెండు రోజుల క్రితం ఆయన ఈ పిటీషన్‌ను దాఖలు చేశారు. ఇంతకు ముందు ఈ కేసును ఇదే కోర్టు విచారించినందున పునర్విచారణకు అనుమతి ఇవ్వాలని పేర్కొన్న పిటీషన్‌ను తిరస్కరిస్తూ న్యాయమూర్తి శనివారం తీర్పు ఇచ్చారు.

21న బాధ్యతలు స్వీకరించనున్న షన్మోహన్?

ఆంధ్రజ్యోతి, విజయవాడ : ఇటీవల సీఆర్డీయే అడిషనల్ కమిషనర్‌గా నియమితులైన షన్మోహన్ 21న(సోమవారం) బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిసింది. ఐఏఎస్ అధికారి అయిన ఈయన ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పనిచేస్తూ ఇక్కడికి బదిలీ అయ్యారు. చార్జి తీసుకున్న అనంతరం షన్మోహన్‌కు అమరావతిలోని గవర్నమెంట్ కాంప్లెక్స్ నిర్మాణ బాధ్యతలను అప్పగించనున్నట్లు తెలిసింది.

నూతన పరిశ్రమల పాలసీలతో మేలు

- ఏపీ స్పిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ చైర్మన్ దండా ప్రసాద్
- హాయ్‌ల్యాండ్‌లో జౌళి, నూలు యంత్ర పరికరాల ప్రదర్శన

మంగళగిరి రూరల్: పరిశ్రమలకోసం ప్రభుత్వం చేస్తున్న నూతన పాలసీలు బాగున్నాయని ఏపీ స్పిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ చైర్మన్ దండా ప్రసాద్ చెప్పారు. మండలంలోని చినకాకాని హాయ్‌ల్యాండ్‌లో శనివారం జాతీయ జౌళి, నూలువస్త్రాల తయారీ యంత్ర పరికరాల ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ స్పిన్నింగ్ మిల్స్ అసోసియేషన్, ఐటీఏఎంఎంఏ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దండా ప్రసాద్ చంద్రబాబు నాయుడు చక్కటి ఇండస్ట్రీ పాలసీలను ప్రవేశపెడుతుందని చెప్పారు. పరిశ్రమల యజమానులు వేరే ప్రాంతాలకు వెళ్ళకుండా ఇక్కడే పెట్టుబడి పెట్టే విధంగా చర్యలు చేపడుతున్నారని చెప్పారు. జీఎస్టీ వచ్చిన తరువాత యారన్‌కు డిమాండ్ తగ్గిందని, అన్ని టెక్స్‌టైల్ మిల్స్ నష్టాలలోనే ఉన్నాయన్నారు. పెండింగ్‌లో ఉన్న సబ్సిడీలను మంజూరు చేస్తే ఇబ్బందులను అధిగమించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రదర్శనలో 49 కంపెనీలు పాల్గొన్నాయి. ఇండియన్ టెక్స్‌టైల్ యాక్ససరీస్ అండ్ మిషనరీ మాన్యుఫ్యాక్చర్స్ అసోసియేషన్ డైరెక్టర్ జనరల్ (టెక్నికల్) ఎన్‌డి మాత్రే మాట్లాడుతూ సప్లయర్స్‌ను, బయర్స్‌ను ఒక చోట చేర్చి, యంత్ర పరికరాలపై అవగాహన కల్పించేందుకు ఈ ప్రదర్శన ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఏపీ స్పిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్ కాంతారావు, పలువురు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.


ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న దండా ప్రసాద్

ఛాయాచిత్రాల్లో ప్రజా సమస్యలు ప్రతిబింబించాలి



ఏఎన్‌యూ : ఛాయాచిత్రాలు మానవతా విలువలను పెంచాలని, ప్రజా సమస్యలను ప్రతిబింబించాలని ఏఎన్‌యూ రెక్టార్ సాంబశివరావు సూచించారు. జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలో శనివారం జరిగిన అంతర్జాతీయ ఫొటోగ్రఫీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఫొటోగ్రఫీ పితామహుడైన సర్ లూయిడేగర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మీడియా రంగంలో ఫొటోగ్రఫీ ప్రధాన పాత్ర సంతరించుకుందన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో ఫొటోగ్రఫీ విభాగంలో అవార్డు వచ్చిన యూనివర్సిటీ ఫొటోగ్రాఫర్ సునీల్‌ను ఆయన అభినందించారు. జర్నలిజం డిపార్ట్‌మెంట్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి.అనిత మాట్లాడుతూ మీడియాలో కూడా నవీన మహిళలు తమ సత్తా చాటుతున్నారని తెలిపారు. మారుతున్న అవసరాలకు అనుగుణంగా సరికొత్త ఆలోచనలతో ఫొటోగ్రఫి మరింతగా ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రముఖ జాతీయ ఫొటోగ్రాఫర్ టి.వీరభద్రరావు ఫొటోగ్రఫీలో వస్తున్న నూతన విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

కేఎల్‌యూలో మెగా రక్తదాన శిబిరం


రక్తదాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

తాడేపల్లి: తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విద్యార్థుల నుంచి అనూహ్యా స్పందన లభించింది. యూనివర్సిటీ న్యూ సెమినార్ హాలులో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వీసీ డాక్టర్ ఎల్ఎస్ఎస్ రెడ్డి, రిజిస్ట్రార్ టీ.ఉమామహేశ్వర రావు ప్రారంభించారు. సుమారు వెయ్యి మందికి పైగా విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొన్నట్టు స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ డాక్టర్ హబీబుల్లా ఖాన్ వెల్లడించారు. విద్యార్థుల నుంచి సేకరించిన రక్తాన్ని రెడ్‌క్రాస్, ఎన్టీఆర్ ట్రస్టు, లయన్స్ క్లబ్ ప్రతినిధులకు అందజేస్తున్నట్టు చెప్పారు. విద్యార్థులకు రక్తదానం అంశం పట్ల అవగాహన, ఉపయోగాలు తెలియజేయడంతోపాటు నిరుపేదలకు విలువైన రక్తాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు హబీబుల్లా ఖాన్ చెప్పారు. విద్యార్థి సంక్షేమ విభాగం అసోసియేట్ డీన్ రవీంద్రనాథ్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటరు శ్రీపతిరాయ్ తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

హెల్మెట్.. సెప్టెంబర్ ఫస్ట్

- ద్విచక్రవాహనదారులకు తప్పనిసరి
- కారు డ్రైవర్లు సీటుబెల్టు ధారణ
- ఉల్లంఘించిన వారిపై కేసులు
- ట్రాఫిక్ అడ్వయిజరీ కమిటీ సమావేశం

(ఆంధ్రజ్యోతి - విజయవాడ)

రోడ్డు టెర్రర్‌కు ఫుల్‌స్టాప్ పెట్టడానికి జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ట్రాఫిక్ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. ఆ రోజు నుంచి ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్, కారు, మినీ వ్యాన్లు నడిపేవారు సీటు బెల్టు ధరించడం తప్పనిసరి చేశారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి డ్రంక్ అండ్ డ్రైవ్, సీటు బెల్టు ధారణపై అవగాహన కల్పిస్తున్నారు. సీటు బెల్టు ధారణలో వినియోగదారులకు ఒక స్పష్టత వచ్చాక హెల్మెట్‌పై ప్రచారం చేయాలనుకున్నారు. పోలీసులు సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులు, వ్యాన్లు నడిపే వారు సీటు బెల్టు కచ్చితంగా ధరించాలని ట్రాఫిక్ అడ్వయిజరీ కమిటీ నిర్ణయం తీసుకుంది. జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అధ్యక్షతన కమిటీ సమావేశం విజయవాడలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ సమావేశంలో



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

ఉపకమిషనర్ గజరావు భూపాల్, డీఆర్వో వేణుగోపాల్ రెడ్డి, రవాణా శాఖ ఉపకమిషనర్ మీరాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

- హెల్మెట్, సీటు బెల్టు ధారణ విషయంలో సెప్టెంబర్ ఒకటి నుంచి పోలీసులు, రవాణా శాఖ అధికారులు కఠినంగా వ్యవహరిస్తారు.
- నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి, జరిమానాలు విధిస్తారు.
- హెల్మెట్, సీటుబెల్టు ధరించని వాహనదారులకు రూ.500 వరకు జరిమానా విధించవచ్చు.
- అప్పటి వరకు విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. సినిమా థియేటర్లలో ఈ రెండు నిబంధనలకు సంబంధించిన ప్రకటనలు ప్రదర్శిస్తారు.
- నిబంధనలను కఠినంగా అమలు చేస్తే జిల్లాలో రోడ్డుప్రమాదాల సంఖ్య తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కమిటీ అభిప్రాయపడింది.
- జిల్లాలో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 207 మందిని జైలుకు పంపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన మరో 192 మంది లైసెన్సులు రద్దు చేశారు.
- జిల్లాలో 24లక్షల వాహనాలు ఉన్నాయి.



సమావేశంలో మాట్లాడుతున్న గొట్టిపాటి రామకృష్ణప్రసాద్

వైసీపీ నేతల తీరు బాధాకరం

టీడీపీ రాష్ట్రకార్యదర్శి గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్

విజయవాడ: నంద్యాల్లో వైసీపీ నేతల తీరు బాధాకరమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ విమర్శించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు భద్రతా బలగాల వాహనాలను అడ్డుకోవడం వైసీపీ నేతల అవగాహన రాహిత్యానికి నిదర్శనమన్నారు. జెడ్ ప్లస్ కేటగిరీకి చెందిన భద్రతా బలగాలకు చెందిన ప్యాట్రీ వాహనం తాళాలు బద్దలుకొట్టడంతో వైసీపీ రౌడీ రాజకీయాలు పరాకాష్టకు చేరాయని ఆందోళన వ్యక్తం చేశారు. నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో జగన్ అండ్ కో ప్రజల శాంతి భద్రతలకు విఘాతం సృష్టించే విధంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర పోలీస్ యంత్రాంగం దృష్టి సారించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు సాయిరాం గౌడ్ ఉన్నారు.



ముకుందసింగ్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న ఆంజనేయులు

'పోలవరాని'కి నిధులు అందించాలి

విజయవాడ: పోలవరం ప్రాజెక్ట్‌కు నిధులు సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర పార్లమెంటరీ జలవనరుల కమిటీకి రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్ట్ పరిశీలనకు వచ్చిన కేంద్ర పార్లమెంటరీ జలవనరుల కమిటీ చైర్మన్ ముకుందసింగ్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చలసాని ముకుందసింగ్‌తో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్‌ను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పనులు వేగవంతం చేస్తున్నట్లు, ప్రాజెక్ట్ నిర్మాణం త్వరగతిన పూర్తి చేసి రాష్ట్ర ప్రజలకు సాగు,తాగునీరు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కృతనిశ్చయంతో పనిచేస్తున్నట్లు వివరించారు. దేశానికి తలమానికంగా అవతరించనున్న ప్రాజెక్ట్ పనులకు కావలసిన నిధులు సకాలంలో మంజూరు జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

డీఆర్ సిరీస్ నంబర్లకు భలే గిరాకీ

ఏపీ 16 డీఆర్ 6666కు రూ.5.10లక్షలు

విజయవాడ, ఆంధ్రజ్యోతి : రవాణాశాఖ కార్యాలయంలో డీఆర్ సిరీస్‌కు శనివారం నిర్వహించిన వేలంలో ఐదు దరఖాస్తులకు గాను రూ.80 వేలు, బిడ్డింగ్‌లో 12 దరఖాస్తులుగాను రూ.2,30,000+ 15,14,198 సమకూరినట్లు రవాణా శాఖ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఫీజు కింద రూ.3,10,000, బిడ్డింగ్ కింద రూ.15,14,198 లభించినట్లు కార్యాలయం వివరించింది. ఏపీ 16 డీఆర్ 3456ను పున్నమ్మతోటకు చెందిన చాగర్లమూడి నిరుపమా చౌదరి తన ఆడికార్ కోసం రూ.3,27,500లకు దక్కించుకున్నారు. ఏపీ 16డీఆర్ 6666 నంబర్‌ను వర్శిటీ ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఆడికార్‌కు రూ.5,10,000కు దక్కించుకున్నారు. ఏపీ 16 డీఆర్ 7777 నంబర్‌ను రూ.3,10,999లకు చలసాని భార్గవ్ తన మెర్సిడస్ బెంజికార్ కోసం దక్కించుకున్నారు. ఏపీ 16 డీఆర్ 9999 నంబర్‌ను రూ.1,90,000లకు వీరవనేని రవికాంత్ తన కారు కోసం దక్కించుకున్నారు.

మంత్రి అచ్చెన్నాయుడికి ఘన సన్మానం

బస్‌స్టేషన్ (వన్‌టౌన్) : రవాణా శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడుని ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. సమైక్యాంధ్ర ఉద్యమంలో ఏపీఎన్‌జీవోలతో పాటు ఏపీఎస్ ఆర్టీసీ కార్మికులు 2013 ఆగస్టు 13 నుంచి అక్టోబర్ 11 వరకు సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెకాలం 60 రోజులను ప్రత్యేక సెలవుగా ప్రకటించాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబును, మంత్రి అచ్చెన్నాయుడులను పలు దఫాలు కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి పలు సూచనలు రవాణా మంత్రికి చేశారు. దీంతో శుక్రవారం సమైక్యాంధ్ర సమ్మెకాలం 60 రోజులు ప్రత్యేక సెలవుగా పరిగణిస్తున్నట్లు ఆర్టీసీ ఎండీ ఆదేశాలు జారీ చేశారు. దీంతో నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ శనివారం విజయవాడలో మంత్రి నివాసంలో కలిసి ఆయను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రయ్య కార్యనిర్వాహక అధ్యక్షుడు పివి రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు ఎం.దుర్గాప్రసాద్, విజయవాడ రీజియన్ కార్యదర్శి ఆర్.సుబ్బారావు, వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు.



అచ్చెన్నాయుడిని సన్మానిస్తున్న ఎన్ఎంయూ నేతలు

12న ఎన్ఎంయూ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు

ఆర్టీసీ ఎన్ఎంయూ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు సెప్టెంబర్ 12న సాయంత్రం 4.30 గంటలకు పీబీఎన్ఎస్ ఎదురుగా ఉన్న పద్మావతి ఘాట్‌లో నిర్వహిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు చల్లా చంద్రయ్య వై.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఒక ఇండిపెండెంట్ ట్రేడ్ యూనియన్‌గా ఏపీఎస్ ఆర్టీసీలో కార్మికుల మన్ననలు పొందుతూ అతి పెద్ద సంఘంగా ఆర్టీసీలో కొనసాగుతూ 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి చేతులు మీదుగా సావనీర్ విడుదల చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.



పతకాలు సాధించిన క్రీడాకారిణులు

విజయవాడ రైల్వేకు పతకాలు తెచ్చిన మహిళా అథ్లెటిక్స్

లబ్బీపేట : తమిళనాడులోని తిరుచ్చిలో జరుగుతున్న ఆల్ ఇండియా రైల్వే అథ్లెటిక్ చాంపియన్ షిప్‌లో విజయవాడ డివిజన్‌కు చెందిన క్రీడాకారిణులు పతకాలు సాధించారు. మహిళల అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్ల రిలేలో సౌత్ సెంట్రల్ మహిళా జట్టు క్రీడాకారిణులు అఖిల, సౌమ్య, కార్తీక్‌లు గోల్డ్ మెడల్ సాధించారు. క్రీడాకారిణి సౌమ్య హెప్టోథ్లైన్ ఈవెంట్‌లో కాంస్య పతకం సాధించగా, క్రీడాకారిణులు అఖిల, కార్తీక్‌లు 100 మీటర్ల ట్రిపుల్ జంప్ వ్యక్తిగత ఈవెంట్‌లో నాల్గవ స్థానంలో నిలిచారు. 100 మీటర్ల హర్డిలెస్ విభాగంలో సౌమ్య కాంస్య పతకం సాధించింది.

అధికారుల పర్యవేక్షణలో ఇసుక రవాణా

- అధికారుల సమీక్షా సమావేశంలో కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

విజయవాడ: ప్రభుత్వం విడుదల చేసిన నూతన ఇసుక చార్జీల అమలు, అనధికార ఇసుక రవాణా నియంత్రణ వంటి అంశాలతో పాటు అధికారుల పర్యవేక్షణలో ఇసుక రవాణా జరగాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. క్యాంపు కార్యాలయంలో శనివారం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక రవాణాలో నిర్దిష్టమైన విధానాలను అమలు చేస్తున్నప్పటికీ ప్రజల నుంచి స్పందన రావడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రెవెన్యూ, పోలీస్, మైన్స్, రవాణా శాఖలు నిరంతరం పర్యవేక్షిస్తూ రవాణా చార్జీల్లో అధికంగా వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక రీచ్‌ల్లో సీసీ కెమెరాలు వారం రోజుల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గన్నవరం విమానాశ్రయ విస్తరణ, వినాయక చవితి ఉత్సవాల అనుమతులపై మార్గదర్శకాలు జారీ చేశారు.

బెల్టుషాపులపై కఠిన చర్యలు

జిల్లా వ్యాప్తంగా బెల్టు షాపులను నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ బి. లక్ష్మీకాంతం అన్నారు. క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగిన అధికారుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో అనధికారంగా 191 బెల్టు షాపులు మూయించి 1,897 మందిపై బైండోవర్ కేసులు



అధికారుల సమావేశంలో కలెక్టర్ లక్ష్మీకాంతం

నమోదు చేశామని, 10 వాహనాలు సీజ్ చేసినట్లు తెలిపారు. వీటితో పాటు ఇసుక అనధికార రవాణాదారులపై, గుట్కా అమ్మకాలు, అనధికార బియ్యం నిల్వలు, కాలం చెల్లిన మందుల అమ్మకాలు లాంటి వాటిపై ఉక్కుపాదం మోపుతామన్నారు.

పరిశ్రమల స్థాపనకు దరఖాస్తుల ఆహ్వానం

30 వరకు గడువు

లబ్బీపేట : వస్తువుల తయారీ పరిశ్రమలు, సర్వీసింగ్ పరిశ్రమలు స్థాపించబోయే ఔత్సాహికులు దరఖాస్తు చేసుకోవలసిందిగా జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎ.సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని జిల్లా పరిశ్రమల కేంద్రం, ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్, ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ద్వారా పరిశ్రమలు స్థాపించాలనుకునే వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. వస్తువులు తయారీ పరిశ్రమకు రూ.25 లక్షలు, సర్వీసింగ్ పరిశ్రమలకు పది లక్షల వరకు రుణం పొందుటకు అర్హులని తెలిపారు. ఆసక్తిగల వారు తమ దరఖాస్తులను ఈ నెల 30వ తేదీ లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాలని తెలిపారు. దరఖాస్తులను www.kviconline.gov.in ద్వారా విద్యా అర్హత, ఫొటో, ఆధార్, కుల ధృవీకరణ పత్రం ప్రాజెక్టు రిపోర్ట్, గ్రామ పరిధిలో ఉన్నావారు జనన ధృవీకరణ, లోను పొందువారు బ్యాంక్ వివరాలు ఆన్‌లైన్ దరఖాస్తులో పొందుపరచాలని తెలిపారు. పట్టణ, గ్రామ పరిధిలో ఉన్న వారు జిల్లా పరిశ్రమల కేంద్రం వారికి, గ్రామ పరిధిలో వారు ఖాదీవిలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ (కేవీఐసీ), ఖాదివిలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ (కేవీఐబీ) వారికి దరఖాస్తు చేసుకోవచ్చునని తెలియజేశారు. ఇతర వివరాలకు కేవీఐసీ 98497 12900, కేవీఐబీ 94408 14620, డీఐసీ 88850 94095 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

రోడ్డు భద్రతపై సర్వే

- ఇంజనీరింగ్ విద్యార్థులతో సెప్టెంబరు నెలాఖరు వరకు
- రోడ్లు సక్రమంగా ఉన్నాయా ..
- ప్రమాదాలకు గల కారణాలు ఇతర అంశాల పరిశీలన

రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించడంతో పాటు గాయపడిన వారికి సకాలంలో మెరుగైన వైద్య సేవలందించడానికి రోడ్డు భద్రతపై సర్వే రవాణా శాఖ సర్వే చేస్తోంది. ఇది ఈ నెల 15 వ తేదీన ప్రారంభమైంది. సెప్టెంబరు నెలాఖరు వరకు కొనసాగుతుంది. సర్వేలో ఇండియన్ రోడ్డు కాంగ్రెస్ నిబంధనలను ప్రామాణికంగా తీసుకుంటున్నారు. జాతీయ రహదారుల డిజైన్, భద్రత, వైద్యం తదితర అంశాలను సమగ్రంగా పరిశీలిస్తారు. మూడు కళాశాలలకు చెందిన సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఆరు వారాలు చేయనున్న ఈ సర్వేలో రవాణా, పోలీస్, ఎన్‌హెచ్ఏఐ అధికారులు భాగస్వామ్యులవుతారు. సర్వే అంశాలను, తీసుకోవాల్సిన చర్యలు ప్రభుత్వానికి నివేదిస్తారు.

కంచికచర్ల : జాతీయ రహదారులను నాలుగు లైన్లు, ఆరు లైన్లుగా అభివృద్ధి చేసినా ప్రమాదాల సంఖ్య మాత్రం తరగటం లేదు. స్పీడ్ గన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్, హైవే పెట్రోలింగ్ వాహనాలు, అడుగడుగున తనిఖీలు ఇలా రోజుకొక సరికొత్త ప్రయోగం చేసినప్పటికీ ఆశించిన ఫలితాలు రావటం లేదు. ఈ నేపథ్యంలో రోడ్డు భద్రతపై సమగ్ర సర్వే చేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఇండియన్ రోడ్డు కాంగ్రెస్ నిబంధనలకనుగుణంగా రోడ్లు ఉన్నాయా అన్న అంశాలను క్షుణంగా పరిశీలించనున్నారు.

● 144 కిలో మీటర్ల సర్వే

జిల్లా మీదుగా 65వ నెంబర్ జాతీయ రహదారి, 16వ నెంబర్ జాతీయ రహదారి వెళుతున్నాయి. విస్తరణ పనులు జరుగుతున్నందున విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు సర్వే నుంచి మినహాయించారు. 65వ నెంబర్ జాతీయ రహదారిపై జిల్లా, రాష్ట్ర సరిహద్దుగా ఉన్న గరికపాడు నుంచి విజయవాడ వరకు 97 కిలోమీటర్లు, 16వ నెంబర్ జాతీయ రహదారిపై హనుమాన్‌జంక్షన్ నుంచి విజయవాడ వారధి వరకు 47 కిలోమీటర్లు, వెరశి 144 కిలోమీటర్లు సర్వే చేయనున్నారు. . జాతీయ రహదారుల సమీపంలో ఎన్ని ఆసుపత్రులు, పీహెచ్‌సీలు అందుబాటులో ఉన్నాయి. వాటిలో లభ్యమవుతున్న వైద్యసేవలు గురించి పరిశీలన చేస్తారు. ముఖ్యంగా గాయపడిన వారిని తక్షణమే ఆసుపత్రులకు తరలించేందుకు ఎన్ని ప్రభుత్వ అంబులెన్సులు, ప్రైవేట్ అంబులెన్సులు ఉన్నది లెక్కిస్తారు.

సర్వే విధానం ఇలా ..

సర్వే చేయడానికి పరిటాల అమ్రిత సాయి, కేఎల్ యూనివర్శిటీ, వీఆర్ సిద్దార్థ కళాశాలలు ముందుకు వచ్చాయి. 20 కిలోమీటర్లకు ఒక టీమ్ వంతున మొత్తం ఆరు టీమ్‌లు ఏర్పాటు చేశారు. ఒక్కో టీమ్‌లో పది నుంచి 20 మంది వరకు ఉన్నారు. సెప్టెంబరు నెలాఖరులోగా సర్వే పూర్తి చేయాలన్నది లక్ష్యం. వీలైనంత త్వరగా సర్వే పూర్తి చేయాలన్న పట్టుదలతో అధికారులు, విద్యార్థులు పనిచేస్తున్నారు. సర్వే



సర్వే గురించి విద్యార్థులకు వివరిస్తున్న రవాణా శాఖాధికారులు (పాతచిత్రం)

ప్రధానంగా రెండు అంశాలపై ఉంటుంది. ఒకటి ప్రమాదాలు జరగటానికి కారణాలు. రెండోది సకాలంలో వైద్య సేవలు అందుతున్నాయా లేదా? అంశాలపై జరుగుతోంది.

● ప్రమాదాలకు కారణాలేమిటి?

రోడ్డు డిజైన్‌లో లోపాలున్నట్టుగా ఇటీవల ఎక్కువగా విమర్శలు వస్తున్నాయి. ఫిబ్రవరి నెలాఖరున దివాకర్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో పది మంది మృతి చెందిన సంగతి విదితమే. డ్రైవర్ కునుకు తీయటం వల్ల వేగంగా వెళుతున్న బస్సు అదుపు తప్పి కల్వర్టులో పడిపోయిందని రవాణా శాఖాధికారులు చెపుతున్నా, రోడ్డు డిజైన్ లోపం కూడా ఒక కారణమన్న ఆరోపణలు వచ్చాయి. ప్రమాదాలకు కారణాలేమిటన్న దానికి సంబంధించి ఇండియన్ రోడ్డు కాంగ్రెస్ నిబంధనలకనుగుణంగా రోడ్లు ఉన్నాయా లేదా, ఒకవేళ డిజైన్‌లో, లేదా నిర్మాణంలో లోపాలున్నాయా అన్నది పరిశీలిస్తారు. గమనిస్తారు. రోడ్డు సమీపంలో గల గ్రామాలకు వెళ్లేందుకు మార్గాలు, సర్వీస్ రోడ్లు, క్రాసింగులు, అండర్ పాస్‌లపై సమగ్ర పరిశీలన చేస్తారు. ఏ వాహనాలు ఎక్కువగా వెళుతున్నాయి అనేది తెలుసుకునేందుకు టోల్‌గేట్ల వద్ద పరిశీలన చేస్తారు.

సమగ్ర సర్వే

రోడ్డు భద్రతపై సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు చేస్తున్న ఈ సర్వే సమగ్రంగా ఉంటుంది. సెప్టెంబర్ నెలాఖరుకు సర్వే పూర్తి చేయాలన్నది లక్ష్యం కాగా, ఒకటి రెండు వారాలు ముందుగానే సర్వే పూర్తి కావచ్చు. ప్రమాదాలు జరగకుండ చూడాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అందుకు అనుగుణంగా సర్వే నివేదిక రాగానే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది.

మీరా ప్రసాద్ (డీటీసీ)

పల్లె పిలుస్తోంది

పల్లె ప్రజల కష్టసుఖాలు తెలుసుకోడానికి అధికారులు పల్లెనిద్ర చేయాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశం జిల్లాలో సక్రమంగా అమలు జరిగితే గ్రామాల్లో కొన్ని సమస్యలకైనా పరిష్కారం దొరుకుతుంది. రాజకీయ విభేదాలు వీడి అందరూ గ్రామాలకు వచ్చిన అధికారులకు సమస్యలు చెప్పుకుంటే ఇబ్బందులు పరిష్కారమయ్యే అవకాశం వుంది.

- పల్లె నిద్రతో కొన్ని సమస్యలకైనా పరిష్కారం
- రాజకీయ విభేదాలు విడనాడాలి
- పంచాయతీలను పటిష్ట పరచాలి
- ఇవి చేస్తే లక్ష్యం చేరుకోవచ్చు

ఆంధ్రజ్యోతి - మచిలీపట్నం

ప్రభుత్వ పల్లెనిద్ర పిలుపునకు కలెక్టర్ లక్ష్మీకాంతం వెంటనే స్పందించారు. ప్రప్రథమంగా ఆయన బందరు మండలం చిన్నాపురంలో ఈనెల 10న పల్లెనిద్ర నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ తరువాత కలెక్టర్ బాటలో మండల ప్రత్యేకాధికారులంతా పల్లెబాట చేపట్టారు. జిల్లాలో ఒక్కొక్క మండలానికి ఒక్కో జిల్లా అధికారి ప్రత్యేకాధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయా అధికారులంతా తమతమ మండల అధికారులతో పల్లె నిద్ర ప్రారంభించారు. ఫలితంగా గ్రామ సమస్యలు తెలుసుకోవడానికి అధికారులకు అవకాశం దొరికింది. ఈ తరహా పల్లె నిద్రలు గతంలో జిల్లాలో జరిగాయి. 2011 లో అప్పటి కలెక్టర్ పీయూష్‌కుమార్ పల్లె నిద్ర నిర్వహించారు. అప్పుడు కలెక్టర్ మాత్రమే పల్లె నిద్ర నిర్వహించారు. ఇప్పుడు కలెక్టర్‌తో పాటు మండల ప్రత్యేకాధికారులంతా పల్లెబాట పట్టడంతో సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కలెక్టర్ లక్ష్మీకాంతం పల్లెనిద్ర చేసిన చిన్నాపురం గ్రామం ఇందుకు నిదర్శనంగా కనిపిస్తోంది. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలి. తూతూ మంత్రంగా చేస్తే ప్రభుత్వ లక్ష్యం నెరవేరే అవకాశం ఉండదు.

పంచాయతీలను పటిష్టం చేయాలి

అభివృద్ధి పనులు చేయడానికి పంచాయతీలను పటిష్టం చేయాలి. సుపరి పాలనకు ఇది ఎంతగానో దోహద పడుతుంది. ప్రతి పంచాయతీ పరిధిలో దాదాపు 50 మంది ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ సభ్యులు పనిచేస్తారు. పాలక వర్గాలు కాకుండా గ్రామ కార్యదర్శులు, రెవెన్యూశాఖ పరంగా ఒక వీఆర్వో, వీఆర్ఏ పని చేస్తారు. ఆరోగ్యశాఖకు సంబంధించి ఏఎన్ఎం, ఆశావర్కర్ ఉంటారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్యను బట్టి ఎనిమిది వరకు టీచర్లు పనిచేసే అవకాశం ఉంది. నీటి సరఫరా కోసం ఓ ఉద్యోగి, మరో వాటర్‌మెన్ ఉంటారు. విద్యుత్‌శాఖలో లైన్‌మన్, పశుసంవర్థక శాఖ సిబ్బంది విధులు నిర్వహిస్తారు. అలాగే వ్యవసాయశాఖ నుంచి ఏవీవో, ఐసీడీఎస్ నుంచి అంగన్‌వాడీ టీచర్, వర్కర్, ఐకేపీ సిబ్బంది, రేషన్ షాపు డీలరు, విద్యా వలంటీర్, మధ్యాహ్న భోజన ఏజెన్సీలు దాదాపు అన్ని గ్రామాల్లో ఉన్నాయి. వీరంతా గ్రామ పంచాయతీ ఆధీనంలో పనిచేయాల్సి ఉంది. ఇది ఎన్ని గ్రామాల్లో జరుగుతుంది. అసలు ఇంత మంది సిబ్బంది ఉన్నారనే విషయం ఎన్ని గ్రామాలకు తెలుసు. ఏఏ గ్రామాలలో సిటిజన్ పట్టికలు పెడుతున్నారు. అసలు వీటన్నింటిని పర్యవేక్షించే నాధుడున్నాడా. ఈ అంశాలన్నింటిపై పల్లెనిద్రలో చర్చ జరగాల్సి ఉంది. ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు సంబంధిత సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించడానికి తద్వారా సుపరిపాలనకు ఆస్కారం ఏర్పడుతుంది.



పెదపారుపూడిలో పల్లెనిద్రకు వచ్చిన అధికారులకు సమస్యలు విన్నవిస్తున్న గ్రామస్తులు (పాతచిత్రం)


సమస్యలతో స్వాగతం

జిల్లాలో 970 గ్రామ పంచాయతీలున్నాయి. వాటిలో 800 మైనర్ పంచాయతీల పరిస్థితి దయనీయంగా ఉంది. వెలగని వీధి లైట్లు అడిగినా పట్టించుకోని అధికారులు కనిపిస్తున్నారు. డ్రెయినేజీ వ్యవస్థ ఏ పంచాయతీలోనూ సక్రమంగా లేకపోవడంతో ముంపు బెడద తప్పడం లేదు. తాగునీటి కష్టాలు తప్పడం లేదు. రోడ్ల పరిస్థితి కొంతమెరుగ్గా ఉన్నా అంతర్గత రోడ్లు అస్తవ్యస్తంగానే ఉన్నాయి. వీటితో పాటు పలు గ్రామాల్లో ప్రైవేటు చెరువుల నిర్వహణాలోపంతో చెత్తా చెదారంతో నిండిపోయి అపరిశుభ్రతకు నిలయాలుగా మారుతున్నాయి. వీటిపై దృష్టి సారించాల్సిన కార్యదర్శులు అదనపు భారంతో ఆపసోపాలు పడుతున్నారు. ప్రతి గురువారం నిర్వహించే స్మార్టు గ్రామాల పర్యటన పరిమితంగా జరుగుతుంది. అక్రమ లే అవుట్లు పంచాయతీలకు తలనొప్పిగా తయారైంది. వీటికితోడు అనైఖ్యత, గ్రూపులు, ముఠాలు, రాజకీయ పరిణామాలు పల్లె సీమల్ని అభివృద్ధి చెందకుండా చేస్తున్నాయి. రాజకీయ విభేదాలను పక్కన పెట్టి తమ గ్రామాలకు వచ్చిన అధికారులకు సమస్యలు విన్నవించుకుని పరిష్కారానికి ఐక్యతతో అందరూ నడుం కడితే పల్లెనిద్ర లక్ష్యం నెరవేరుతుంది.

ఏదీ అసలు ?

- బాక్సింగ్ అసోసియేషన్‌లో రెండు వర్గాలు
- తమదంటే తమదని ప్రకటనలు

లబ్బీపేట స్పోర్ట్స్ : నవ్యాంధ్ర రాజధానిలో క్రీడలపై పట్టుకోసం కొన్ని క్రీడా సంఘాలు పోటీపడుతున్నాయి.ఒలంపిక్ అసోసియేషన్‌లో రెండు వర్గాలు తమదే అసలైన అసోసియేషన్ అంటూ వీధికెక్కాయి. ఆ వివాదం ఒక కొలిక్కి రాక మునుపే బాక్సింగ్ అసోసియేషన్‌లో కూడా రెండు వర్గాలు తమ అసోసియేషనే నిజమైనదని గురువారం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వేదికగా ఒక అసోసియేషన్, గాంధీనగర్ రైల్వే స్టేడియం వేదికగా మరో అసోసియేషన్‌లు విలేకరుల సమావేశం పెట్టి మరీ ప్రకటించుకున్నాయి. రెండు వర్గాల వారు బాక్సింగ్ అసోసియేషన్ టోర్నమెంట్‌లు నిర్వహిస్తున్నామని ప్రకటించాయి. ఒక వర్గం ఈ నెల 20వ తేదీ నుంచి రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో జిల్లా స్థాయి చాంపియన్‌షిప్ నిర్వహిస్తున్నామని చెప్పగా, మరో వర్గం వచ్చే నెలలో పోటీలు నిర్వహిస్తామని ప్రకటించారు. దీంతో ఎవరిది అసలో, ఎవరిది నకిలీనో అర్థంకాక క్రీడా కారులు సతమతమవుతున్నారు. ఒక అసోసియేషన్‌కు డీఎస్ఏ నుంచి గుర్తింపు ఉందని, మరో వర్గం రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ నుంచి గుర్తింపు ఉందని చెప్పుకున్నాయి. ఈ వివాదంపై డీఎస్ఏ, రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో చూడాలి.



ఆసనాలు అదుర్స్

సీఆర్‌కే స్టేడియంలో యోగా చాంపియన్ షిప్ పోటీలు

పిట్టకొంతం కూత ఘనమన్నట్లు ఎనిమిది సంవత్సరాల వయస్సు నుంచి యోగాసానాలలో చిన్నారులు అపారమైన నైపుణ్యాన్ని కనబరిచారు. చూపరులను అబ్బురపరిచేలా యోగా విన్యాసాలతో కళ్లను కట్టిపడేశారు. జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం పటమట హైస్కూల్ రోడ్డులోని చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో యోగా చాంపియన్ షిప్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో ఎనిమిదేళ్ల వయస్సు నుంచి 40 ఏళ్ల వయస్సు కలిగిన దాదాపు 300 మంది పాల్గొన్నారు. మొత్తం 14 విభాగాలలో పోటీలను నిర్వహించారు. ఒక్కో విభాగానికి నలుగురు చొప్పున మొత్తం 56 మంది విజేతలకు బహుమతులు అందజేసి సత్కరించారు. వీరిని సెప్టెంబరు 9న తిరుపతిలో జరగనున్న 42వ ఏపీ యోగాసన స్పోర్ట్స్ చాంపియన్ షిప్ పోటీలకు పంపనున్నట్లు జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు వి.వి. రామారావు తెలిపారు.

- పటమట



అర్ధ సర్వాంగాసనంలో జయప్రకాష్



వృశ్చికాసనంలో అమృత





వేగ్రాసనంలో సత్య ప్రసాదరాజు



గండబేరుండాసనంలో జాహ్నవి



చక్రబంధాసనంలో హర్షవర్ధన



పోటీల సందర్భంగా బాలిక యోగాసనం



sunday special



We Are Very Cute

SUNDAY SPECIAL

భైరవుడు మనలో ఒకడు

● కుక్కల పెంపకంపై పెరుగుతున్న ఆసక్తి
● గతం కంటే 15శాతం పెరుగుదల
● ఆరు జాతులకే వాతావరణం అనుకూలం
● దేశంలో శునకాలపై రూ.1000కోట్ల వ్యాపారం
● తలసరి ఆదాయంతోపాటు పెరిగిన వ్యయం

జర్మన్ షెపర్డ్... పమేరియన్... పగ్.... డాల్మేషియన్... డాబర్‌మ్యాన్... పాయింటర్... ఇవన్నీ కుక్కల్లో టాప్ జాతులు. వాటి ధరా టాప్ లేపేస్తోంది. అయినా వెనక్కి తగ్గం అంటున్నారు మన బెజవాడ వాసులు. జాతి కుక్కలపై మమకారం, ప్రేమ పెరిగిపోతున్నాయి. అమ్మ, నాన్న, అన్న, తమ్ముడు, అక్క, చెల్లి... ఉండడానికి ఇల్లే కాదు... మనలో ఒకడు 'భైరవడు' అనుకుంటున్నారు. గడచిన రెండు, మూడేళ్లలో ఈ సంఖ్య పెరుగుతుండడం దీనికి నిదర్శనంగా కనిపిస్తున్నది. రాష్ట్ర విభజన తర్వాత భాగ్యనగరం నుంచి ఉద్యోగులు, వివిధ జిల్లాల నుంచి వ్యాపారులు విజయవాడకు వచ్చారు. వీళ్లలోనూ చాలామంది ఖరీదైన జాతి శునకాల పెంపకానికి ప్రాముఖ్యమిస్తున్నారు. - ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీలైఫ్

ఆరు జాతులకు అనుకూల వాతావరణం

విజయవాడ వాతావరణంలో తేమ ఎక్కువ. ఇక్కడ వేసవికాలం టాప్ లేపేస్తోంది. మామూలు రోజుల్లోనూ ఉష్ణోగ్రత స్వల్పస్థాయిలో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. మనుషులే బాబోయ్ అనే పరిస్థితి. అటువంటిది భౌ... భౌ..లు ఎలా తట్టుకుంటాయి? జాతి కుక్కల్లో మొత్తం రెండొందల రకాల వరకు ఉన్నాయి. అవన్నీ బెజవాడ వాతావరణాన్ని తట్టుకోలేవు. ఆరు జాతులు మాత్రమే ఇక్కడి వాతావరణాన్ని తట్టుకుని తిరగ్గలవు. ఇదే విషయాన్ని పశు వైద్యులు చెబుతున్నారు. లాబ్రడార్, డాబర్‌మ్యాన్, పగ్, జర్మన్ షెఫర్డ్, పమేరియన్, డాల్మేషియన్, పాయింటర్ జాతులకు చెందిన కుక్కలకు ఈ భౌగోళిక పరిస్థితులు అనుకూలిస్తాయి. ఇవి కాకుండా సిల్క్ జూలుతో చూడడానికి ముచ్చటగా ఉండే ల్యాసాన్స్, సిల్క్ సిడ్నీ, పూడర్ జాతుల కుక్కల పెంపకానికి ఈ వాతావరణం అనుకూలించదు. ఒకవేళ పెంచాలనుకుంటే వాటిని పూర్తిగా శీతల వాతావరణం (ఏసీ)లో ఉంచాలి.



శునకాలపై రూ.1000 కోట్ల వ్యాపారం

ఏటా దేశంలో శునకాలపై జరుగుతున్న వ్యాపారం ఎంతో తెలుసా... అక్షరాలా రూ.1000 కోట్లు. పెరుగుతున్న తలసరి ఆదాయంతోపాటు కుక్కలకు పెట్టే ఖర్చూ పెరుగుతోంది. జాతి కుక్కల పిల్లల క్రయవిక్రయాలు, వాటికి ఇచ్చే ఆహార ఉత్పత్తులు, అనారోగ్యం చేస్తే వేసే మందులు, ఇచ్చే ఇంజక్షన్లపై జరుగుతున్న వ్యాపారం రూ.1000 కోట్లు. మామూలు కుక్కల కంటే జాతి కుక్కల పెంపకం విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. వాటి ఆరోగ్యం మొదలు ఆహారం వరకు అన్నింటిలోనూ శ్రద్ధ చాలా అవసరం. రాయల్ కానిన్, సైన్స్‌డైట్, ఫెరిగ్రి, పిల్స్ వంటి ఆహారాన్ని వీటికి ఇవ్వాల్సి ఉంటుంది. జాతి కుక్కలను పెంచే ప్రతి ఒక్కరికీ ఇది సాధ్యమా అంటే చెప్పడం కష్టం. జాతి కుక్కలను పెంచడం ఒక హోదాగా మారిపోయిన తరుణంలో స్థాయికి తగినట్టుగానే ఖర్చును భరిస్తున్నారు. ఆహారంలోనూ అనేక రకాలు ఉన్నాయి. డయాబెటిక్, లాస్ వెయిట్ వంటి ఆహారాన్ని ఎక్కువగా జాతి శునకాలకు ఇస్తుంటారు.




దేశంలో మూడు కోట్ల జాతి కుక్కలు

మనదేశంలోనూ జాతి కుక్కల సంఖ్య ఏటా పెరుగుతోంది. జాతీయ పశు గణాంకాల ప్రకారం 2004లో దేశంలో 70 లక్షలు కుక్కలు ఉండగా, ఆ సంఖ్య 2011లో కోటికి చేరింది. జాతి కుక్కల కేటగిరిలో ఈ సంఖ్య మూడు కోట్లు రికార్డులకెక్కింది. ఇక విజయవాడ విషయానికొస్తే ఆరు వేల జాతి కుక్కలు ఇక్కడ ఉన్నాయి. రెండు, మూడేళ్లతో పోల్చి చూస్తే 10 - 15 శాతం వరకు పెరిగిందని పశువైద్యాధికారులు చెబుతున్నారు. రాష్ట్ర విభజన తర్వాత జాతి కుక్కల పెంపకం బాగా పెరిగిందని అభిప్రాయపడుతున్నారు. రాబోయే రోజుల్లో ఇది మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. బెజవాడవాసులు ఎక్కువగా జర్మన్ షపర్డ్, పగ్, పమేరియన్ జాతుల పెంపకానికి ప్రాధాన్యం ఇస్తున్నారు.













REAL ESTATE



➼ **విజయవాడ :** అమరావతి AP CRDA అప్రూవ్డ్ 114 ఎ॥ల మెగా వెంచర్ రాజధాని హద్దుగా మంగళగిరి దగ్గరలో (114 ఎ॥ల లే అవుట్ మధ్యగా Kaza toll గేట్ నుండి సెక్రటేరియెట్‌కు 164 అ॥ల వెడల్పు గల సీడ్ క్యాపిటల్ రోడ్ కలదు). 183&1000 చ॥గ॥లలో ప్లాట్స్ & విల్లాస్ 50% LIC Loan సౌకర్యంతో అమ్మకం. ఫోన్ : 8309532223

AJG-400719

PLOTS FOR SALE

☞ శ్రావణమాసం ఆఫర్: 10 గ్రా॥ గోల్డ్ + రిజిస్ట్రేషన్ ఫ్రీ నున్నకి 5 కి.మీ. దూరంలో హైవేకి (150 మీటర్లు) దగ్గరలో ప్లాట్స్ కలవు. గజం 7200 విలువ చేసేవి 4300 మాత్రమే. సెల్ : **97037 67152, 74167 74365**

AJB-392463

☞ **విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు. చ.గ. 4,900/-, 8,200/- మీ సొంతం సంప్ర. సెల్ : **95057 22843**

AJB-362

➼ **AP రాజధాని, సీడ్** యాక్సెస్ రోడ్డుకి ఇరుప్రక్కల SRM, VIT యూనివర్శిటీలకు చేరువలో CRDA అప్రూవల్‌తో 114 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ "శ్రీ సిటి" లే-అవుట్‌లో లోన్ సౌకర్యంతో విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్‌కై సంప్ర॥ 09490450177

AJG-318

➼ **గన్నవరం సాయిదుర్గ** బృందావనం LP 16/2011 న 130చ.గ. E-2, W-2, N/W-1 మరియు West 200చ.గ. అమ్మకం. వెంచరు ఎంట్రన్స్‌లోనివి. ప్రక్కన కన్‌స్ట్రక్షన్స్ జరుగుచున్నది. 9030115905

AJG-400427

➼ **Amaravathi Outer** Ring Road near CRDA Approval Venture Open Plots Ready for sale @ 12.00 Lakhs. Registration Free. Contact : 9121526537, 9505116073

AJG-972

FLATS FOR SALE

☞ పెనమలూరు హైస్కూలు దగ్గర బస్టాఫ్‌ను ఆనుకొని 3 బెడ్‌రూమ్ ఫ్లాట్‌లు, సీలింగ్, కబోర్డ్స్‌తో 48 లక్షలు మాత్రమే. **సెల్: 79895 37498, 93912 95583.**

AJB-398576

☞ **పోరంకి - బందరురోడ్డుకు అతి దగ్గరలో** 3 బెడ్‌రూమ్ ఫ్లాట్స్ కబోర్డ్స్‌తో 1770, 1900, 2200 Sqft. లలో అమ్మకమునకు కలవు. **సంప్ర॥ సెల్: 92999 90923**

AJB-398575

HOUSE FOR SALE

☞ **కూచిపూడికి 2 కిలో మీటర్ల దూరంలో** పెడసనగల్లు గ్రామంలో 6 సెంట్ల స్థలంలో నిర్మించిన రేకులషెడ్ అమ్మకము. సంప్ర. సెల్ **: 94943 18961, 73372 33899**

AJB-385890

VEHICLE FOR SALE

☞ **Renault Selection, Vijayawada అరుణా మోటర్స్** Pvt. Ltd., Opp: NTR Health University. Certified pre-owned Cars for sale * Lodgy 85 PS RXZ 2015 * Lodgy 85PS RXE 2015 * Duster AWD 110PS 2015 * Duster 110PS RXZ 2012 * Duster 85 RXL 2012 * Kwid 0.8 ltr RXTO 2016 * Swift Dezire LDI 2009 * Ford Figo Titanium 2011 * Ford Ikon 1.4 TDI 2009 * Indica DLS 2008. Cell: **81435 88840, 77299 42333**

AJB-1283

WANTED



☞ Wanted Experienced Interested Marketing Executives (Male/Female) for a Leading Construction Company. Contact: **Cell: 88 99 11 88 88**

AJB-398574

☞ **BKMN AQUA GROUP** కు వ్యవసాయం, రొయ్యల చెరువుల ఉత్పత్తులు అమ్మకాలు చేయుటకు కమిషన్ ఏజెంటులుగా పనిచేయుటకు చురుకైన యువతీ, యువకులు కావలెను. సంప్ర. సెల్ : **90105 88555**

AJB-375900

☞ **కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో** మార్కెటింగ్ చేయుటకు 'లేడి సేల్స్ మేనేజర్స్' కావలెను. Age: 18-35 yrs, (P/F టైం), మంచి జీతం, వాహన సదుపాయం కలదు. Espionage Technologies సంప్రదించండి. సెల్ : **0866-6624959, 9246292679**

AJB-450

BUSINESS OFFER

➼ **గణేష్ నాగ కుటీర పరిశ్రమ:** 23వేల పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయు మిషన్‌లు కలవు. ముడి సరుకు మేమే ఇస్తాము తయారు అయినవి మేము కొంటాం. గుంటూరు. అగ్రిమెంట్ కలదు. 9505688898

AJG-400316

జ్యోతిష్యాలయం



☞ **శ్రీసాయి జ్యోతిష్యాలయం. జ్యోతిష్యం అంటే** కంప్యూటర్, పుస్తకాలు చూసి చెప్పేది కాదు. పుట్టుకతో వచ్చిన హస్త, నుదిటిరేఖలు (తలరాతలు) బట్టి చెప్పేది. జ్యోతిష్యం స్త్రీ, పురుష. **సెల్: 94416 59274**

AJB-392248

➼ **శ్రీ దుర్గామల్లేశ్వర జ్యోతిష్యాలయం :** కుటుంబ, వివాహ, వ్యాపార, విద్య, ఉద్యోగ, యడబాట్లకు యేలినాటి శనిద్రుష్టులు కుజ, రాహు కేతు, బుధ, గురు, శుక్ర, జాతక లగ్న గోచార అన్ని గ్రహ సమస్యలకు తావీదులో యంత్ర కవచం ఇవ్వబడును. 3 నెలల్లో పరిష్కార మార్గం, షుగరు, నరాల నొప్పులకు మందు ఇవ్వబడును. ఫీజు లేదు. సాదు సాంబశివరావు సిద్ధాంతి, ఐటిఐ కాలేజి దగ్గర, ప్రగడకోటయ్యనగర్, 7వ లైను, తెనాలి. ఫోన్ : 9396221372

AJG-387429

వాస్తు

☞ **RK వాస్తు విద్వాన్, వాస్తులో మంచి అనుభవం** మీ గృహ, స్థల, వ్యాపార, ఆఫీసులు, ఫ్యాక్టరీ, వాణిజ్య సంస్థలు వాస్తు లోపం వల్లన కలిగే కష్ట నష్టాలు వాటి పరిష్కారం కొరకు సంప్ర : **89905 74488**

AJB-392242

సినిమా ఛాన్స్

ఫిల్మ్ డైరెక్టర్ బి.పి.రాజు నెం. 884, తిరుపతి వచ్చారు. ఆఫర్ గ్యారంటి. ఎవడు, అధినాయకుడు, రౌడి మొ॥ 60 సినిమాలకు సెన్సార్ బోర్డు మెంబర్‌గా 24 సం॥ అనుభవంతో అనేక మందిని సినీఫీల్డ్‌కు పరిచయం చేసిన జి.పి.ఆర్ దర్శకత్వంలో సినిమాలకు కొత్త నటీనటులు, డైరెక్టర్స్, రచయితలు, నిర్మాతలకు సువర్ణవకాశం. సెల్ : 98492 04067, 81799 77540.

AJT - 393280

నవ్య వీక్లీ
చదవండి చదివించండి

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్



హాట్ టాపిక్... నంద్యాల

● ఏ నోట విన్నా ఉప ఎన్నికపై చర్చ ● ఇరు పార్టీల్లో ఉత్కంఠ
● బెట్టింగులతో బిజీ ● చేతులు మారుతున్న లక్షలాది రూపాయలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

నంద్యాల.... నంద్యాల.... ఎవరి నోట విన్నా ఇదే మాట... ఏ నలుగురు చేరినా నంద్యాల ఉప ఎన్నికల గురించే చర్చ.... నంద్యాల ఎలా ఉంది? టీడీపీ గెలుస్తుందా? ఎంత మెజారిటీ వస్తుంది? వైసీపీకి ఏమైనా అవకాశం ఉందా? పందెం పెట్టొచ్చా? జిల్లా అంతటా నంద్యాల హాట్ టాపిక్ అయింది. హోటళ్లు, బార్లు, ఆర్టీసీ బస్సులు, ప్రభుత్వ కార్యాలయాలు.... ఎటు చూసినా నంద్యాల ఉప ఎన్నిక ఊసే.... ఎన్నిక జరిగే సమయం దగ్గరపడుతున్న కొద్దీ ఈ ఉప ఎన్నికపై ఉత్కంఠ పెరుగుతోంది. టీడీపీ, వైసీపీలకు చెందిన జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యమైన నాయకులందరూ నంద్యాలలోనే తిష్ట వేశారు. ఎమ్మెల్యే బోడే ప్రసాద్, బొండా ఉమా గత 15 రోజులుగా అక్కడే ఉంటున్నారు. వీరితో పాటు నాయకుల ముఖ్య అనుచర గణాలు కూడా నంద్యాల ప్రచార కార్యక్రమాలలోనూ ఇతర వ్యవహారాల లోనూ తలమునకలై ఉన్నారు. వైసీపీకి చెందిన ఒకరిద్దరు ఎమ్మెల్యేలతో పాటు కొంత మంది ముఖ్య నాయకులు కూడా నంద్యాల వెళ్లారు. ఇరు పార్టీలకు చెందిన ముఖ్య నేతలందరూ ఉప ఎన్నిక సమరంలో తలమునకలై ఉంటే జిల్లాలోని వారి అనుచరులు, రెండు పార్టీల అభిమానులు బెట్టింగులతో బిజీగా ఉన్నారు. లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి. ప్రచారానికి వెళ్లిన నాయకులతో బెట్టింగ్ రాయుళ్లు టచ్‌లో ఉంటూ పందేలకు దిగుతున్నారు. వైసీపీ అభిమానులు 2 వేల ఓట్లతో నంద్యాలను గెలుచుకోబోతున్నామని ధీమాగా చెబుతున్నారు. టీడీపీ నాయకులు తమ పార్టీ అభ్యర్థి పది వేల మెజారిటీ తగ్గకుండా గెలుపొందుతారని పందేలకు దిగుతున్నారు. ఇతర జిల్లాల నుంచి కూడా ఫోన్‌లపై నంద్యాల ఉప ఎన్నిక గురించి ఆరా తీస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మూడేళ్ల అనంతరం జరుగుతున్న తొలి ఉప ఎన్నిక కావడంతో దీనిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. 2014 ఎన్నికలలో వైసీపీ గెలుచుకున్న సీటును టీడీపీ వశం చేసుకోగలుగుతుందా? లేదా? అన్నదే ఇప్పుడు అందరిలోనూ వ్యక్తమవుతున్న ప్రశ్న. ప్రతిపక్ష నాయకునిగా జగన్ సమర్థతకు, చంద్రబాబు పరిపాలనా దక్షతకు అగ్నిపరీక్షగా మారిన నంద్యాల ఉప ఎన్నిక పట్ల రాజకీయ పరిశీలకులు కూడా ఆసక్తి చూపుతున్నారు. పోలింగ్ జరగటానికి మరో నాలుగు రోజులు మాత్రమే వ్యవధి ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా శని, ఆదివారాలు నంద్యాలలో ప్రచారం చేయటానికి వెళ్లారు. దీంతో జిల్లాలోని ముఖ్య నాయకులందరూ శనివారం అక్కడికి చేరుకున్నారు.

జిల్లా నాయకులకు అక్కడ ప్రచార నిర్వహణా బాధ్యతలు, పోలింగ్ బూత్‌ల నిర్వహణతో పాటు మరికొన్ని కీలకమైన బాధ్యతలను అధిష్టానం అప్పగించింది. నంద్యాలలో ముస్లింలు అధికంగా ఉండటంతో అక్కడ ప్రచారం చేయటానికి ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ కూడా తరలివెళ్లారు. రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్‌మీరా సైతం నంద్యాల ప్రచారంలో ఉన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని నాని, మచిలీపట్నం ఎంపీ కొనకళ్ల నారాయణను హైదరాబాద్ కేంద్ర కార్యాలయానికి పంపారు.

నంద్యాల నుంచి వచ్చే సమాచారాన్ని క్రోడీరించుకుంటూ పార్టీ అధిష్టానం నుంచి అక్కడికి పంపాల్సిన సమాచారాన్ని సంబంధిత నాయకులకు పంపే బాధ్యతలు వీరికి అప్పగించారు. పోలింగ్ జరిగే వరకు జిల్లాకు చెందిన రెండు ముఖ్య పార్టీల నాయకులు నంద్యాలలోనే ఉండనున్నారు.

బాలల కమిషన్ కార్యవర్గ సభ్యుడిగా 'వల్లభనేని'

గుడ్లవల్లేరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలబాలికల హక్కుల సంరక్షణ కమిషన్ నూతన కార్యవర్గ సభ్యుడిగా గుడ్లవల్లేరుకు చెందిన మాజీ గ్రంథాలయ చైర్మన్ వల్లభనేని బాబురావు తనయుడు వల్లభనేని శ్రీ వెంకటకృష్ణ కుమార్ నియమితులయ్యారు. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలబాలికల హక్కుల సంరక్షణ కమిషన్ సెక్రటరీ కె.సునీత శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిషన్ చైర్మన్‌గా విజయనగరం జల్లాకు చెందిన గంటా హైమావతిని నియమించగా సభ్యులుగా వల్లభనేని శ్రీ వెంకటకృష్ణ కుమార్‌తోపాటు మరో ఐదుగురిని నియమిస్తూ జీవోను విడుదల చేశారు. గుడ్లవల్లేరుకు చెందిన కుమార్‌కు ఈ పదవి రావడంపట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. కుమార్ అభయ కేర్ ఫౌండేషన్‌ను స్థాపించి మానసిక దివ్యాంగుల సంరక్షణ పాఠశాలను గత పది సంవత్సరాలుగా హైదరాబాద్‌లోను, మూడు సంవత్సరాలుగా విజయవాడలోను నిర్వహిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలబాలికల హక్కుల సంరక్షణ కమిషన్ సభ్యుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం కుమార్ విజయవాడలో వాణిజ్యవేత్తగా కొనసాగుతున్నారు.



శ్రీ వెంకటకృష్ణకుమార్

నారు అమ్మకాలు లేవు.. కొనుగోళ్లు లేవు



రామచంద్రపురంలో వరినాట్లు వేస్తున్న రైతులు

రామచంద్రపురం (అవనిగడ్డ రూరల్): అవనిగడ్డ మండలంలో వరినారు విషయంలో అమ్మకాలు లేవు...కొనుగోళ్లు లేవనే విధంగా ఉంది. గతేడాది ఖరీఫ్ సీజన్‌లో సెంటు నారుకు రూ.1000 వరకు రైతులు చెల్లించారు.

ప్రస్తుతం రైతులే తమ పొలాల్లో సొంతంగా నారుమడులు పోసుకోవటంతో వరినారు కొరత పూర్తిగా తీరినట్లు పలువురు రైతులు చెబుతున్నారు. ముందుగానే వరినాట్లు వేసుకోవటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రామచంద్రపురంలో రైతులు నారుమడి నుంచి కట్టలు కట్టి నాట్లు వేసేందుకు సిద్ధపడుతున్నారు.

సూక్తి

మనిషి
ఔన్నత్యానికి
కొలబద్ద మేధస్సు
కాదు హృదయం

- మదర్ థెరిసా

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంన ▸ ....
2. రకొత ▸ ....
3. రంశిబి ▸ ....
4. కివాలి ▸ ....

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Two tiny tigers take two taxis to town.

ఔనా!

ఆస్ట్రేలియాలో 10 వేల బీచ్‌లు ఉన్నాయి. రోజుకో బీచ్‌ను సందర్శించినా 27 ఏళ్లు పడుతుంది.







ఎవరైనా పిల్లలు బాగా హుషారుగా ఉంటే అబ్బో ఈ అబ్బాయికి తెలివి అంతా ఇంతా కాదు అని అంటుంటారు. మరి నిజంగా తెలివిని పరీక్షలించాలంటే? ఓ వ్యక్తిని మేధావిగా గుర్తించాలంటే? అవి తెలుసుకోవడానికే ఓ పరీక్ష ఉంది.. అదే - 'ఐక్యూ(Intelligence Quotient) టెస్ట్. మహామహులే ఆ పరీక్షలో నెగ్గాలంటే తలలు పట్టుకుంటారు. అలాంటిది తెలివితేటల్లో ప్రఖ్యాత శాస్త్రవేత్తలు అల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌ల స్థాయిని దాటేశాడు ఓ తెలుగు కుర్రాడు. అతడే బండి యశ్వంత్.

ఐక్యూ 162.. భాషలు 5

తెలివితేటలకు తూకం వేయాలంటే.. 'ఐక్యూ'(ఇంటెలిజెన్స్ కోషంట్) పరీక్షలో సత్తా చాటాల్సిందే. అందులో నెగ్గితే.. ప్రపంచ మేధావుల జాబితాలో ఒకరిగా పేరు పొందొచ్చు. బ్రిటన్‌లో ఈమధ్యే జరిగిన ఐక్యూ టెస్ట్‌లో మన తెలుగు అబ్బాయి మెరిశాడు. పన్నెండేళ్ల 'బండి యశ్వంత్' 162 మార్కులు గానూ, 162 సాధించి(ఐక్యూ పరీక్షలో అత్యధిక మార్కులు) ఔరా అనిపించాడు. వృత్తిరీత్యా యశ్వంత్ కుటుంబం లండన్‌లోని 'రీడింగ్'లో నివాసముంటుంది. యశ్వంత్ తండ్రి కృష్ణమోహన్, తల్లి మాధవి లత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా చేస్తున్నారు. కృష్ణమోహన్ స్వస్థలం తెనాలి(గుంటూర్)లోని కొలకలూరు కావడం విశేషం.



బ్రిటన్‌లో ఉన్న 'మెన్సా' క్లబ్ ఐక్యూను పరీక్షించడంలో ఎంతో ప్రఖ్యాతి చెందింది. ప్రపంచంలోనే అతి పురాతనమైన ఐక్యూ క్లబ్ ఇదే కావడం విశేషం. 1964లో రోలాండ్ బెరిల్, డాక్టర్ లాన్స్‌వేర్ కలిసి దీన్ని ప్రారంభించారు.

Mensa
The High IQ Society

'నేను ఈ విజయాన్ని నమ్మలేకపోతున్నాను. ఎంతో ఆనందంగా ఉంది. నాకు పజిళ్లు పూర్తి చేయడమంటే భలే సరదా. రూబిక్ క్యూబ్ సాల్వ్ చేసేదాకా పట్టు వదలను. త్వరలోనే ముంబైలో జరిగే 'ప్రపంచ రూబిక్ క్యూబ్ టోర్నమెంట్'లో పాల్గొనబోతున్నాను. నాకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులంటే చాలా ఇష్టం. భవిష్యత్తులో మంచి వ్యాపారవేత్తను కావాలని అనుకుంటున్నాను. కాల్పనిక కథలు చదువుతుంటాను. కొత్త టెక్నాలజీ గురించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాను. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించాను. క్రికెట్ నా ఫేవరేట్ గేమ్. జర్మనీ, ఫ్రెంచి, స్పానిష్ భాషల్లో కూడా మాట్లాడగలను. ప్రస్తుతం లాటిన్, రష్యన్ భాషలను నేర్చుకుంటున్నాను. 'ఆస్ట్రానమీ క్లబ్'లో నేను ఓ మెంబర్‌ని కూడా. నాకు ఇష్టమైన పనిని, మనసు పెట్టి చేస్తాను'.

- యశ్వంత్

ఐక్యూ టెస్ట్ పరీక్ష ఎలా ఉంటుందంటే..

- ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. ఒకటి 'కెటెల్ 3బీ పేపర్'. రెండోది 'కల్చర్ ఫెయిర్ స్కేల్'. ఈ రెండూ కలిపి రెండున్నర గంటల పరీక్ష ఇది. మొదటి పేపర్లో 42 ప్రశ్నలుంటే, రెండో దాంట్లో 250 ప్రశ్నలు ఉంటాయి.
- ఇందులో కష్టమైన ఇంగ్లీష్ పదాలకు అర్థాలు, వ్యతిరేక పదాలతో పాటు, బంధుత్వ ప్రశ్నలు, చిక్కులెక్కలు, మెదడు స్థాయిని పరీక్షించే తార్కిక ప్రశ్నలుంటాయి.

నవ్వుల్ నవ్వుల్

ఇద్దరు మేధావుల మాటలు..



మిస్టర్ మేధావి లింగం : ఒరేయ్! నువ్వు గేదె మీద వెళ్తున్నావు కదా. నిన్ను పోలీసులు పట్టుకుంటారు.

మిస్టర్ మేధావి గంగ : ఎందుకురా?

మిస్టర్ మేధావి లింగం : నువ్వు హెల్మెట్ పెట్టుకోలేదు కదా!

మిస్టర్ మేధావి గంగ : ఒరేయ్ ఇది ఫోర్ వీలర్. అందుకే బెల్టు పెట్టుకున్నా చూడు.

మిస్టర్ మేధావి లింగం : !!!!!!!!

చెప్పగలరా?

ఊరిలో ఉన్నా
కానీ గురిలో లేను
మేడలో ఉన్నా
కానీ మేనులో లేను
రాతలో ఉన్నా
కానీ రాయిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో
చెప్పగలరా?



రంగులు వేయండి



జవాబులు


జంతర్‌మంతర్ : 1. వినయం 2. కొరత 3. శిబిరం 4. వాకిలి
జంబ్లింగ్ వర్డ్స్ : 1.COLD 2.SOFT 3.RIDE 4.LIKE
చెప్పగలరా? : ఉడత

జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. LCOD ▸ ....
2. STOF ▸ ....
3. DERI ▸ ....
4. KELI ▸ ....

దారి కనుక్కోండి



బొమ్మ గీయండి



మునిసిపల్ పాలకవర్గాన్ని మార్చండి

- పెద్దమనుషుల ఒప్పందం అమలు చేయాలి
- తిరువూరు టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో కార్యకర్తల హల్‌చల్
- పెటోల్రు పోసుకుని నిప్పంటించుకుంటామని బెదరింపు, బైఠాయింపు

తిరువూరు: పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం మునిసిపల్ పాలకవర్గాన్ని మార్పు చేయాలని తెలుగు తమ్ముళ్లు పెట్రోల్ సీసాలు పట్టుకుని టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో హల్‌చల్ చేశారు. శనివారం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు అధ్యక్షతన నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. పాలకవర్గాన్ని మార్చకపోతే పెట్రోలు పోసుకొని అంటించుకుంటామని హెచ్చరిస్తు కార్యకర్తలు కొందరు పెట్రోల్ సీసాలతో సమావేశంలో హల్‌చల్ చేయడంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. మునిసిపల్ పాలకవర్గం ఎంపిక సందర్భంలో రెండున్నర సంవత్సరాలకు మార్పు చేయాలని ఒప్పందం కుదుర్చుకుని చైర్‌పర్సన్‌గా మరకాల కృష్ణకుమారి, వైస్ చైర్మన్‌గా సోమవరపు నరసింహారావును ఎంపిక చేశారు. ఒప్పందం ప్రకారం రెండున్నర సంవత్సరాలకు వారు రాజీనామా చేస్తే చైర్‌పర్సన్‌గా మోదుగు రాజకుమారి బాధ్యతలు స్వీకరించాల్సి ఉంది. అయితే స్థానిక పార్టీ నాయకత్వం ఒప్పందం అమలుపై అసక్తి చూపించక పోవడంతో కొందరు మార్పుపై పట్టుబడుతున్నారు. గతంలో ఈ సమస్యపై ప్రశ్నించిన ప్రతిసారి జిల్లా, రాష్ట్ర పార్టీల దృష్టిలో ఈ సమస్య ఉందని, జిల్లాలో ఎక్కడా పాలకవర్గాల మార్పులు జరగలేదని, పార్టీ అధిష్ఠానం సూచనల మేరకు మార్పులు జరుగుతాయని ఆశావహుల్ని స్థానిక నాయకత్వం బుజ్జగిస్తూ వస్తోంది. ప్రస్తుతం జిల్లాలో కొన్ని స్థానిక సంస్థల పాలకవర్గాలలో మార్పులు జరగడంతో తిరువూరు మునిసిపల్ పాలకవర్గం ఒప్పందం ప్రకారం మార్పు జరగవల్సిందే అని కార్యకర్తలు పట్టుబట్టారు. కొందరు కార్యకర్తలు సమస్య తేలేవరకు సమావేశం నుంచి కదలం అంటూ బైఠాయించారు. పార్టీ నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు, దేవభక్తుని శీతారామ ప్రసాదు, తాళ్ళూరి రామారావు మాట్లాడుతూ, అధిష్ఠానం నిర్ణయం ప్రకారం జరుగుతుందని చెప్పడంతో పాటు ఈనెల 27న ప్రత్యేక సమావేశం నిర్వహించి పాలకవర్గంపై చర్చించాలని సూచించారు. మాజీ జడ్పీటీసీ గద్దె రమణ మాట్లాడుతూ, ఎవరూ పార్టీకి వ్యతిరేకం కాదని, కార్యకర్తలు కోరుతున్నట్లు నాటి పెద్ద మనుషుల ఒప్పందం అమలు జరిగేలా చూడవలసిన బాధ్యత నాయకులపై ఉందన్నారు. నినాదాలు, బెదిరింపులు, బైఠాయింపుల మధ్య జరిగిన సమావేశం చివరకు నాయకులు సర్ది చెప్పడంతో ప్రశాంతంగా ముగిసింది. సమావేశంలో నాయకులు దొడ్డా లక్ష్మణరావు, యనమద్ది నాగమల్లేశ్వరరావు, దిరిశాల వెంకటకష్ణారావు, వాసం మునియ్య, అలవాల రమేష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, డాబాశ్రీను తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో బైఠాయించిన కార్యకర్తలు, పెట్రోలు పోసుకుంటామంటూ బెదిరింపు

పొరుగింటి వ్యక్తిపై కర్రలతో దాడి

ఆగిరిపల్లి: తమ ఇంటి మీదుగా మురుగునీరు వెళుతోందని పొరుగింటి వ్యక్తితో ముగ్గురు ఘర్షణపడి గాయపరిచారు. ఈ సంఘటన శనివారం మండల పరిధిలోని ఈదులగూడెం గ్రామంలో జరిగింది. పెనుముచ్చు సుభాష్‌చంద్రబోస్ ఇంటి నుంచి మురుగునీరు తమ ఇంటి మీదుగా వెళుతోందని పక్కింట్లో ఉంటున్న పెనుముచ్చు కోటేశ్వరరావు, పెనుముచ్చు మురళీ, పెనుముచ్చు వీరమ్మ కలిసి కర్రలతో దాడిచేసి సుభాష్‌చంద్రబోస్ తలపగులకొట్టారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆగిరిపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆరుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

ఆగిరిపల్లి: ఆగిరిపల్లి గ్రామంలో శనివారం పేకాడుతున్న ఆరుగురిని ఆగిరిపల్లి ఎస్సై ఎం.లక్ష్మణ్ అరెస్టు చేశారు. ఆగిరిపల్లి - విజయవాడ రోడ్డులోని రామమందిరం సమీపంలో పేకాడుతున్న ముగ్గురిని అరెస్టు చేసి రూ.620 స్వాధీన పరుచుకున్నారు. స్థానిక పశువుల ఆసుపత్రిలో పేకాడుతున్న మరో ముగ్గుర్ని అరెస్టు చేసి రూ.260 స్వాధీన పరుచుకున్నారు. నిందితులను సోమవారం నూజివీడు కోర్టులో హాజరుపర్చనున్నట్లు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

జి.కొండూరు: మోటార్ బైక్ అదుపుతప్పి తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మండల పరిధిలోని గడ్డమణుగుకు చెందిన సరేపల్లి రాజు, సరేపల్లి రవి, కాటూరి గోపి ఈనెల 16న రాత్రి విజయవాడ నుంచి బైక్‌పై ఇంటికి తిరిగి వస్తూ గడ్డమణుగు రోడ్డులో మట్టికుప్పపైకి బైక్‌ను ఎక్కించారు. బైక్ అదుపు తప్పి గోపికి, రవికి తీవ్ర గాయాలయ్యాయి. రవి(30) విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్సపొందుతూ శనివారం మృతి చెందాడు.

50 కిలోల గంజాయి

గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

సత్యనారాయణపురం: ఆటోలో గుట్టు చప్పుడు కాకుండా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని శుక్రవారం రాత్రి టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి రూ.2 లక్షల విలువైన 50 కిలోల గంజాయి, 3,000 గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. బీఆర్టీఎస్ రోడ్డులో టాస్క్‌ఫోర్స్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అప్పీ ఆటోలో పైన గోనె సంచులు, కింద బాక్సులో గంజాయి, గుట్కా ప్యాకెట్లు కనిపించాయి. ఆటోలో గంజాయి తరలిస్తున్న తాడేపల్లిగూడేనికి చెందిన కరిమి సాయిమల్లేశ్వరరావు (24)ను అరెస్టు చేశారు. తదుపరి విచారణకు సత్యనారాయణపురం పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేశారు. గతంలో నిందితుడిపై గుట్కా అమ్ముతున్న కేసులు పెనమలూరు పోలీసు స్టేషన్‌లో నమోదయ్యాయని సీఐ ఎం.సత్యనారాయణ తెలిపారు.

ఐదు మద్యం దుకాణాలపై కేసులు


విలేఖరులతో మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ వైకుంఠరావు

మచిలీపట్నం-రూరల్: పట్టణ పరిధిలో నిబంధనలు ఉల్లఘించి మద్యం వ్యాపారాలు నిర్వహిస్తున్న ఐదు వైన్‌షాపులపై కేసులు నమోదు చేసినట్టు మచిలీపట్నం ఎక్సైజ్ సీఐ వి.వైకుంఠరావు అన్నారు. శనివారం స్థానిక మాచవరంలోని పోలీసుస్టేషన్‌లో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిబంధనల ప్రకారం విక్రయాలు లేనందున వైన్ షాపులపై కేసులు నమోదు చేశామన్నారు. ఉదయం 9 గంటలకే మద్యం విక్రయాలు చేస్తున్నట్లు గుర్తించి సెక్షన్ 41 కేసు నమోదు చేశామన్నారు. సెంట్రల్ వైన్స్, విజయరామదుర్గా, వాసవిబార్, విజయకృష్ణ, సాయిదుర్గా వైన్స్‌పై కేసులు నమోదు చేశామన్నారు. మండలంలో నవోదయం అమలు ద్వారా నాటు సారా తయారీ, అమ్మకాలు అరికట్టామన్నారు. బెల్టు షాపుల నియంత్రణకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల మండల పరిధిలోని పెదకరగ్రహారంలో పరసా కళ్యాణి నాటు సారా విక్రయించడంతో పట్టుకుని కేసు నమోదు చేసి ప్రత్యేక కోర్టుకు పంపామన్నారు. గతంలో ఆమెపై బైండోవర్ కేసులు ఉండటంతో లక్ష రూపాయల జరిమానా విధించి పది రోజుల్లో చెల్లించాలని తహసీల్దారు నారదముని నోటీసు ఇచ్చారని తెలిపారు. నాటుసారా, బెల్టుషాపులపై సమాచారాన్ని తనిఖీ అధికారులు పెడన కె.శేఖరబాబు(9440374998), గూడూరు మండలం కె.కిశోర్‌బాబు(9491644916), మచిలీపట్నం వైకుంఠరావు(9440902443)కు తెలపాలని కోరారు.

అనుమానాస్పద స్థితిలో లారీ క్లీనర్ మృతి


పంటబోదెలో బాలిగ రమేష్ మృతదేహం

పామర్రు: కురుమద్దాలిలో లారీ క్లీనర్ పంటబోదెలో పడి అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. లారీ క్లీనర్ బాలిగ రమేష్ (24) శుక్రవారం అర్ధరాత్రి వరకు తన బంధువులతో మాట్లాడి, రాత్రి ఒంటిగంట సమయంలో డ్యూటీకు వెళ్లాలని ఇంటి నుంచి వెళ్లాడు. శనివారం ఉదయం కురుమద్దాలి చెరువు ఎదురుగా ప్లాట్స్ సమీపంలో ఉన్న పంటబోదెలో అతని మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గుడివాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనుమానాస్పద స్థితిలో మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి. అభిమన్యు తెలిపారు. గుడివాడ డీఎస్పీ మహేష్, ఇన్‌చార్జి సీఐ శ్రీనివాసరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

పెరుగుతున్న చైన్ స్నాచింగ్‌లు

నూజివీడు టౌన్: నూజివీడు పట్టణంలో చైన్‌స్నాచింగ్‌లు పెరుగుతున్నాయి. ఇటీవల కాలంలో బైక్‌లపై సంచరిస్తున్న దొంగలు మహిళల మెడల్లోని బంగారు ఆభరణాలను అపహరించుకుని చిటికెలో మాయం అవుతున్నారు. ప్రధానంగా నిర్మానుష్యంగా ఉన్న పట్టణ అంతర్గత రహదారులను లక్ష్యంగా ఎంచుకుంటున్న వీరు స్పోర్ట్స్ బైక్‌లపై సంచరిస్తూ మహిళల మెడలోని ఆభరణాలు తెంచుకు పోతున్నారు.

తాజాగా శనివారం తుమ్మలవారివీధిలో ఓ మహిళ మెడలోని గొలుసు తెంచుకువెళ్లేందుకు ఇద్దరు యువకులు ప్రయత్నించారు. స్థానికులు గమనించి వారిని వెంబడించేందుకు ప్రయత్నించగా స్పోర్ట్స్‌బైక్‌పై పరారయ్యారు.

అదే విధంగా ఇటీవల స్థానిక సెయింట్ ఆన్స్ పాఠశాల వద్ద, డమ్‌డమ్‌గార్డెన్, కుమ్మరిపేట ఏరియాల్లో కూడా గొలుసు చోరీలకు పాల్పడ్డారు.

కాగా శనివారం జరిగిన చోరీ యత్నం తమ దృష్టికి వచ్చినా ఇంకా ఎటువంటి ఫిర్యాదు నమోదుకాలేదని నూజివీడు పట్టణ ఎస్సై వెంకట్‌కుమార్ తెలిపారు.

రూ.10 లక్షల చేపలు హాంఫట్

- పెనుమాకలంక గ్రామ పంచాయతీ చెరువు నుంచి రాత్రికి రాత్రే తరలింపు
- స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలతో కలిసి జేబులు నింపుకున్నారని ఆరోపణలు


పంచాయతీ చెరువును పరిశీలిస్తున్న గుడివాడ డీఎల్‌పీవో విక్టర్

మండవల్లి(పెనుమాకలంక): కొల్లేటిలంక గ్రామాల్లో గ్రామ కట్టుబాటుల పేరుతో ప్రభుత్వ సొమ్ముకు గండి కొట్టేశారు. ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన సొమ్మును జేబులో వేసుకున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామపెద్దలతో చేతులు కలిపి జేబులు నింపుకున్నారు. మండవల్లి మండలం పెనుమాకలంక గ్రామ పంచాయతీ చెరువులో రూ.10 లక్షల విలువైన చేపలను గ్రామస్థాయి ప్రజాప్రతినిధి, మరికొంత మంది కలిసి దొడ్డిదారిన రాత్రికి రాత్రే తరలించేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఇంత జరిగినప్పటికీ అధికారుల మౌనం దాల్చడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పంచాయతీ చెరువులో చేపలను పట్టేందుకు ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉంది. చేపలను పట్టేందుకు తొలుత పంచాయితీ తీర్మానం చేయాల్సి ఉంది. తదుపరి వీవోపీఆర్‌డీ ద్వారా డీఎల్‌పీవో అనుమతి పొందాల్సి ఉంది. అనంతరం వేలం తేదీని ఖరారు చేసి గ్రామంలో దండోరా వేయాల్సి ఉంటుంది. వేలంలో ఇచ్చిన సొమ్మును ప్రభుత్వ ఖజానకు జమా చేయాల్సి ఉంది. పెనుమాలంకలో ఈ నిబంధనలు ఏమీ పాటించలేదు. చెరువులో చేపలను గుట్టుచప్పుడు కాకుండా అమ్ముకుని పెద్దలతో కలిసి, పంచాయతీ నేతలు జేబులు నింపుకున్నారు.

సొమ్ము జమ చేయాల్సిందే

గుడివాడ డీఎల్‌పీవో విక్టర్

పెనుమాకలంక పంచాయతీ పరిధిలోని మంచినీటి చెరువులో చేపల అక్రమ ఎగుమతిపై గుడివాడ డీఎల్‌పీవో విక్టర్ సీరియస్ అయ్యారు. సమాచారాన్ని తెలుసుకున్న ఆయన జోరు వానలో శనివారం పెనుమాకలంక చేరుకుని వీవోపీఆర్‌డీ నగేష్, కార్యదర్శి దయమణితో సమీక్షించారు. చేపల ఎగుమతిపై మండిపడ్డారు.

ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తారా, తక్షణం పంచాయతీకి సొమ్ము జమ చేయాల్సిందేనని హెచ్చరించారు.

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

కరెంట్ అఫైర్స్


రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పోలియో రహిత దేశంగా సోమాలియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ సోమాలియాను పోలియో రహిత దేశంగా ఆగస్టు 13న ప్రకటించింది. మూడేళ్లగా సోమాలియాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్ఘనిస్థాన్, నైజీరియా, పాకిస్థాన్‌లలో మాత్రమే పోలియో కేసులు నమోదవుతున్నాయి. సోమాలియాలో చివరిగా 2014లో పోలియో కేసు నమోదైంది. సోమాలియాను పోలియో రహిత దేశంగా ప్రకటించినా వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల టీకాలను నిరంతరం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది.

బార్సిలోనాలో ఉగ్రదాడి



స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఆగస్టు 17న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 13 మంది మరణించారు. బార్సిలోనాలోని లస్ రంబ్లస్ రహదారిలో ఉగ్రవాదులు వ్యానుతో పాదచారుల పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. దాడి తమ పనేనని ఐసిస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. పోలీసులు ఐదుగురు ఉగ్రవాదులను కాల్చి చంపారు. పర్యాటకులు, జనసంచారంతో ఉండే ఈ దారిని దాడికి ఉగ్రవాదులు ఎన్నుకొన్నారు. 2004లో స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో అల్‌ఖైదా ప్రేరేపిత ఉగ్రవాదులు రైళ్లలో పేలుళ్లకు పాల్పడటంతో 191 మంది మరణించారు.

అమెరికా ఉగ్ర జాబితాలో 'హిజ్బుల్ ముజాహిదీన్'

కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హిజ్బుల్ అధిపతి సయ్యద్ సలావుద్దీన్‌ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 1989లో ఏర్పాటైన హిజ్బుల్ కశ్మీర్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థల్లో ఒకటి. తాజా ప్రకటనతో ఆ సంస్థకు నిధుల సమీకరణ కష్టతరం కానుంది. ఆంక్షల కారణంగా హిజ్బుల్‌పై చట్టపరమైన సంస్థలు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

జాతీయం

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడి

దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 2016-17 సంవత్సరంలో రికార్డు స్థాయిలో నమోదైంది. 2016-17 మొత్తం 27.56 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు కేంద్రం ఆగస్టు 16న ప్రకటించింది. 2015-16లో 25.17 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి వచ్చింది. వరి దిగుబడి 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, పప్పు ధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది.

ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా రాజీనామా



ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా తన పదవికి ఆగస్టు 18న రాజీనామా చేశారు. సీఈవోగా తప్పుకొన్న సిక్కాను కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా నియమించారు. తాత్కాలిక సీఈవో & ఎండీగా యూబీ ప్రవీణ్ రావును నియమించారు. 2014 జూన్ 12న సిక్కా ఇన్ఫోసిస్ సీఈవో & ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 1986లో ఇన్ఫోసిస్‌లో చేరిన ఆయన ప్రస్తుతం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీఐఐ నేషనల్ కౌన్సిల్, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ బీపీవోకు కూడా ప్రవీణ్ చైర్మన్.

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి మిల్కాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో 2025 నాటికి శారీరక శ్రమ 90 శాతం ఉండేలా, అంటువ్యాధులు కాని రోగాల విస్తృతిని 25 శాతానికి పరిమితం చేసేలా డబ్ల్యూహెచ్ఓ కార్యాచరణ రూపొందించింది. దీనికి ప్రచారకర్తగా మిల్కాను నియమించింది.

పురస్కారం

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

చత్తీస్‌గఢ్ పోలీస్ జవానుకు ఈ ఏడాది అత్యున్నత పోలీస్ పురస్కారం లభించింది. కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం 'రాష్ట్రపతి పోలీస్ శౌర్య' పతకాన్ని ప్రకటించారు. 2015లో నక్సల్స్‌తో జరిగిన పోరులో చత్తీస్‌గఢ్ పోలీస్ ప్లటూన్ కమాండర్ శంకర్‌రావు ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ విభాగంలో అత్యున్నత పురస్కారంగా భావించే రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని పొందారు.

ఐదుగురికి 'కీర్తిచక్ర'

శాంతి సమయంలో సైనికులకు ఇచ్చే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తిచక్ర'కి ఈ సారి ఐదుగురిని ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురికి మరణానంతరం ప్రకటించారు. వారిలో గూర్ఖా రైఫిల్స్‌కి చెందిన హవాల్దార్ గిరిస్ గురుంగ్, నాగా రెజిమెంట్‌కు చెందిన మేజర్ డేవిడ్ మన్లుం, సీఆర్పీఎఫ్ 49వ బెటాలియన్ కమాండెంట్ ప్రమోద్ కుమార్ ఉన్నారు. గార్వారా రైఫిల్స్‌కు చెందిన మేజర్ ప్రీతం సింగ్, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారి చేతన్‌కుమార్ చీతా కీర్తిచక్ర పొందిన మిగిలిన ఇద్దరు.

క్రీడలు

బల్గేరియా ఓపెన్ విజేత లక్ష్యసేన్



బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత యువ క్రీడాకారుడు లక్ష్యసేన్ నిలిచాడు. బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో క్రోయేషియాకు చెందిన రెండో సీడ్ డుర్‌కిన్ జాక్‌పై గెలిచి టైటిల్ సొంతం చేసుకొన్నాడు. లక్ష్యకు ఇది రెండో అంతర్జాతీయ టైటిల్. గతేడాది ఇండియా ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్‌ను గెలుచుకొన్నాడు. ప్రస్తుతం జూనియర్ ప్రపంచ నెంబర్ వన్‌గా ఉన్న లక్ష్యసేన్‌కు సీనియర్ విభాగంలో ఇది రెండో అంతర్జాతీయ టైటిల్.

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ క్లీన్‌స్వీప్

శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది.



'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' శిఖర్ ధావన్‌కు, 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు హర్దిక్ పాండ్యకు లభించింది. చివరి టెస్టులో భారత ఇన్నింగ్స్ 171 పరుగులతో విజయం సాధించింది. తాజా విజయంతో టెస్టు ర్యాంకింగ్‌లో భారత్ 125 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

రోజర్స్ కప్ విజేత అలెగ్జాండర్

వింబుల్డన్ గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న రోజర్ ఫెదరర్‌ను రోజర్స్ కప్ ఫైనల్లో జర్మనీ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఓడించాడు. మాంట్రియాల్‌లో జరిగిన ఫైనల్లో జ్వెరెవ్ 6-3, 6-4 తేడాతో ఫెదరర్‌ను ఓడించి కప్ గెలుచుకొన్నాడు. ఈ విజయంతో అలెగ్జాండర్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకొన్నాడు.

స్వయం ఉపాధి


మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

కారప్పూస, బూందీ, మురుకులు, మిక్చర్ వంటి సంప్రదాయ చిరు ఆహార పదార్థాలు; ఆలు చిప్స్, ఫ్రెంచి ఫ్రైస్, కుర్‌కురే, ఫ్రెయూమ్స్ వంటి ఆధునిక టైంపాస్ స్నాక్స్ గురించి మనందరికీ తెలుసు. వీటిలో కొన్ని వంటనూనెలో ఫ్రై చేసినవి కాగా మరికొన్ని ఎక్స్‌ట్రూడెడ్ ఆహార పదార్థాలు. మధ్యాహ్న సమయంలో టీ తోపాటు స్నాక్స్‌గా/ టైంపాస్ స్నాక్స్‌గా వీటిని ఎక్కువగా తింటుంటారు. ఈ ఆహార పదార్థాలు రుచిగా ఉన్నప్పటికీ కొన్ని రకాల అనారోగ్యాలకు కారణమౌతున్నాయి. అందుకే వీటికి ప్రత్యామ్నాయంగా సహజమైన గింజలను లేదా నట్స్‌ను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. జీడిపప్పు, వేరుశనగ గింజలు, బఠాణీలు వంటివి మంచి బలవర్ధకమైన

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్



పోషకవిలువలు ఉన్న నట్స్/ గింజలుగా పరిగణించవచ్చు. వీటిలో తక్కువ కార్బొహైడ్రేట్స్, అధిక పీచు పదార్థం, అధిక కేలరీల శక్తితోపాటు అధికంగా అన్‌శాచురేటెడ్ కొవ్వు ఉంటాయి. అందుకే ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా పుష్టిగా ఉంచేందుకు తోడ్పడతాయి. వేరు శనగ గింజల్లో ఉండే మోనోశాచురేటెడ్ ఫాటీ యాసిడ్స్, రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి తోడ్పడుతున్నట్లు పరిశోధనల్లో వెల్లడయింది. అంతేకాకుండా వీటిలో పుష్కలంగా ఖనిజాలు, విటమిన్లు ఉండటం వల్ల ప్రతిరోజూ పిడికెడు వేరుశనగ గింజలను తినడం ఆరోగ్యానికి మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. జీడిపప్పులో అధిక అన్‌శాచురేటెడ్ కొవ్వు, విటమిన్ ఇ, మెగ్నీషియం, జింక్ ఖనిజాలు అధికంగా ఉంటాయి. జీడిపప్పును తినడం వల్ల గుండె సంబంధ వ్యాధులు రాకుండా నివారించవచ్చని, మధుమేహాన్ని కూడా రానివ్వదని పరిశోధకులు తెలియజేస్తున్నారు. బఠానీల్లో ఎముకల వృద్ధికి తోడ్పడే విటమిన్ కె, మాంగనీస్ ఖనిజాలు అధికంగా ఉంటాయి.

రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్: ఇటీవల మనదేశంలో ప్యాక్‌డ్ ఫుడ్ వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రెడీ - టు - ఈట్ స్నాక్స్, నమ్‌కిన్స్ మార్కెట్ రూ.50,000 కోట్లకు పైగా ఉంది. 2014 - 19 కాలంలో సగటున ఏడాదికి 22 శాతం వృద్ధి ఉండవచ్చని పరిశ్రమ వర్గాల అంచనా. పల్లెలు, పట్టణాలు, నగరాల్లో మారుతున్న జీవన సరళి; నూతన ఉత్పత్తుల ఆవిష్కరణపై పెరుగుతున్న ఆసక్తి; పెరుగుతున్న రిటైలింగ్ ; ప్రభుత్వ ప్రోత్సాహకాల కల్పన వంటి కారణాల వల్ల రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్ రోజురోజుకీ వృద్ధి చెందుతోంది.

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్: పలు ఆరోగ్య అనుకూల లక్షణాలు ఉన్న అన్ని రకాల గింజలను కలిపి తినడం ద్వారా శరీరానికి మెరుగైన పలు పోషకాలు లభించడానికి అవకాశం ఉంటుంది. బఠాణీలు, జీడిపప్పు, వేరుశనగ వంటివాటిని నేరుగా తినడానికి వీలుగా ఉండేలా తయారుజేసి నిర్ణీత నిష్పత్తిలో వాటిని కలిపి ప్రత్యేకమైన ఒక ప్యాకెట్ ద్వారా అందివ్వడమే మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్ యూనిట్ పని.

అవసరమైన యంత్ర పరికరాలు: ● ట్రే డ్రయ్యర్ ● రోస్టర్ ● ఫ్రయ్యింగ్ పాన్ ● కోటింగ్ పాన్ ● ప్యాకింగ్ మిషన్ ● తూనిక యంత్రాలు తదితరాలు

ముడి పదార్థాలు: ● జీడిపప్పు ● వేరుశనగ గింజలు ● డ్రై బఠాణీలు ● వంట నూనె ● ఉప్పు ● మసాలా దినుసులు ● ప్లాస్టిక్ ప్యాకింగ్ ఫిల్మ్ ● అట్టపెట్టెలు

తయారీ విధానం: బఠాణీలను ముందుగా 8 గంటలపాటు నీటిలో నానబెట్టి తరవాత నీరు తీసివేసి రోస్టింగ్ చేయాలి. బఠాణీల పై పొర తీసివేయాలి. వేరు శనగ గింజలను కూడా రోస్టింగ్ చేసి పైపొట్టు తీసివేయాలి. నాణ్యమైన జీడిపప్పును కూడా రోస్టింగ్ చేయాలి. ఈ మూడింటిని నిర్ణీత నిష్పత్తిలో కలిపి ఉప్పు చేర్చి రెడీ టు ఈట్ స్నాక్స్‌గా ప్యాక్ చేయాలి. వీటికి కొంత పరిమాణంలో మసాలా దినుసుల పొడి కలిపి మసాలా నట్స్‌గా కూడా తయారుచేయవచ్చు. మార్కెటింగ్ అవసరాల మేరకు 35గ్రా, 100గ్రా, 250గ్రా, 500గ్రా, 1 కిలో పరిమాణాల్లో ప్యాకెట్లను రూపొందించుకోవచ్చు. ఎక్కువగా 35గ్రా, 50గ్రా ప్యాకెట్స్ వినియోగదారులకు అనుకూలంగా ఉంటాయి.

మార్కెటింగ్: వినియోగదారుల సౌలభ్యం మేరకు అన్ని రకాల రిటైల్ దుకాణాల్లో, సూపర్ మార్కెట్లలో రెడి టు ఈట్ స్నాక్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లలో, బార్ & రెస్టారెంట్లలో వీటికి డిమాండ్ అధికంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

7. What is the average marks scored in Reasoning by all the students?
(1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these

8. Marks scored by Kumkum in Computer is **approximately** what percentage of marks scored by Alka in English?
(1) 42% (2) 41% (3) 40% (4) 39%
(5) None of these

9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Priti in Reasoning and Alka in Math?
(1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these

10. What is the aggregate **approx** percentage of Poonam considering all the six subjects?
(1) 47% (2) 54% (3) 57% (4) 50%
(5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
(1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33

12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
(1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5

13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
(1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25

14. 19 35 89 217 ? 899
(1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467

15. 19 29 47 77 125 ?
(1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 225

16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
(1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these

17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
(1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
(4) 66 cm/s (5) 44 cm/s

18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
(1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :

1. (3) $\frac{\sqrt{4356} \times \sqrt{?}}{\sqrt{6084}} = 11$
$\Rightarrow \frac{66 \times \sqrt{?}}{78} = 11$
$\Rightarrow \sqrt{?} = \frac{78 \times 11}{66} = 13$
$\therefore ? = 169$

2. (1) $4\frac{1}{2} + \left(1 \div 2\frac{8}{9}\right) - 3\frac{1}{13} = ?$
$= \frac{9}{2} + \left(1 \times \frac{9}{26}\right) - \frac{40}{13}$
$= \frac{9}{2} + \frac{9}{26} - \frac{40}{13}$
$= \frac{117+9-80}{26}$
$= \frac{46}{26} = \frac{23}{13}$

3. (2) $\left[(441)^{\frac{1}{2}} \times 207 \times (343)^{\frac{1}{3}}\right] \div \left[(14)^2 \times (529)^{\frac{1}{2}}\right]$
$= (21 \times 207 \times 7) \div (196 \times 23)$
$= \frac{21 \times 207 \times 7}{196 \times 23} = 6.75$

4. (5) –676.76 + 1237 + 897.34 – ? = 1294.25
$\Rightarrow$ 1457.58 – ? = 1294.25
$\Rightarrow$? = 1457.58 – 1294.25
= 163.33

5. (4) $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6+36\times2} + \frac{85\times240\times750}{51\times8\times100} + \frac{800\times289}{17\times25}$
$= \frac{(110+64+16)^2}{100} + 375 + 544$
$= \frac{36100}{100} + 919$
= 919 + 361 = 1280

(6-10) :

6. (3) Required total
$= 150 \times \frac{70}{100} + 120 \times \frac{50}{100} + 50 \times \frac{56}{100} + 50 \times \frac{58}{100} + 100 \times \frac{57}{100} + 200 \times \frac{54.5}{100}$
= 105 + 60 + 28 + 29 + 57 + 109
= 388

7. (4) Required average
$= \frac{50}{5\times100} \times (52 + 56 + 70 + 64 + 48)$
$= \frac{1}{10} \times 290$
= 29

8. (2) Required percentage (%)
$= \left[\frac{50 \times \frac{54}{100}}{120 \times \frac{55}{100}} \times 100\right]\%$
$= \left(\frac{27}{66} \times 100\right)\%$
= 40.90% ≈ 41%

9. (5) Required difference
$= \left(50 \times \frac{52}{100} + 200 \times \frac{57}{100}\right) - \left(50 \times \frac{56}{100} + 150 \times \frac{48}{100}\right)$
= (26 + 114) – (28 + 72)
= 140 – 100 = 40

10. (4) Total marks obtained by Poonam
$= 150 \times \frac{56}{100} + 120 \times \frac{40}{100} + 50 \times \frac{48}{100} + 50 \times \frac{46}{100} + 100 \times \frac{53}{100} + 200 \times \frac{52.5}{100}$
= 84 + 48 + 24 + 23 + 53 + 105
= 337
$\therefore$ Required % $= \left(\frac{337}{670} \times 100\right)\%$
= 50.29 %
≈ 50%

(11-15) :

11. (2) The number series is as follows
3 × 2 + 5 = 11
11 × 3 – 6 = **27**
27 × 4 + 7 = 115
115 × 5 – 8 = 567
567 × 6 + 9 = 3411

12. (4) The number series is as follows:
326.34375 ÷ 1.5 + 1.5 = 219.0625
219.0625 ÷ 2.5 + 2.5 = 90.125
90.125 ÷ 3.5 + 3.5 = 29.25
29.25 ÷ 4.5 + 4.5 = 11
11 ÷ 5.5 + 5.5 = **7.5**

13. (4) The number series is as follows
5 × 4 + 3 = 23
7 × 3 + 3 = 24
9 × 2 + 3 = **21**
11 × 1 + 3 = 14


14. (5) The number series is as follows :
$19 + 2 \times 2^3 = 35$
$35 + 2 \times 3^3 = 89$
$89 + 2 \times 4^3 = 217$
$217 + 2 \times 5^3 =$ **467**
$467 + 2 \times 6^3 = 899$

15. (3) The number series is as follows:
19 29 47 77 125 **200**
+10 +18 +30 +48 +75
+8 +12 +18 +27
×1.5 ×1.5 ×1.5

16. (1) Let the no. of filler pipe = x
$\therefore$ No. of empty pipe = $8 - x$
ATQ, $\frac{8-x}{6} - \frac{x}{8} = \frac{1}{6}$
$\Rightarrow \frac{4(8-x)-3x}{24} = \frac{1}{6}$
$\Rightarrow 32 - 4x - 3x = 4$
$\Rightarrow 7x = 28$
$\Rightarrow x = 4$

17. (4) Let the speed of smaller wheel = x c.m/s
In 10 sec, it will cover $10x$ cm.
$\therefore$ Distance covered by the smaller wheel in one revolution
$= 2 \times \frac{22}{7} \times 3.5 = 22$ cm
$\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec
$= \frac{10x}{22} = \frac{5x}{11}$ .... (i)
Distance covered by bigger wheel in 10 sec = $(1980 - 10x)$ cm
$\therefore$ No. of revolutions made by bigger wheel in 10 sec $= \frac{1980-10x}{44}$ ....(ii)
ATQ,
$\frac{5x}{11} = \frac{1980-10x}{44}$
$\Rightarrow 20x + 10x = 1980$
$\Rightarrow 30x = 1980$
$\Rightarrow x = \frac{1980}{30} = 66$ cm/sec.

18. (3)



Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 27
హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ ఖాళీలు: 20
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్‌డి/ హెచ్‌ఆర్‌ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ ఖాళీలు: 5
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ ఖాళీలు: 2
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)
ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్/ రోల్ నెం వచ్చిన తరవాతనే ఓఎన్‌జిసికి అప్లయ్ చేసుకోవాలి
యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
యుజిసి నెట్ 2017 : నవంబరు 5
యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in
ఓఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి
ఓఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
ఓఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో
వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్‌ఎఫ్‌ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్‌ఎఫ్‌ఎల్)- **మేనేజ్‌మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 36**
విభాగాలవారీ ఖాళీలు: హెచ్ఆర్ 12, మార్కెటింగ్ 24
వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు
అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబిఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబిఏ/ పీజీడిబిఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న
పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు
దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్/ దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6
వెబ్‌సైట్: www.nationalfertilizers.com

అవకాశాలు

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు)- కింది **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంట లెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా/ కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్) **అర్హత:** డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in

శ్రీ వాసవి కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

పెడన రూరల్: మండలంలోని శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. బెంగుళూరుకు చెందిన జేనోసిస్ కంపెనీ ప్రతినిధులు నాల్గో సంవత్సరం ఈసీఈ, సీఎస్ఈ విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆన్‌లైన్ పరీక్ష, గ్రూపు డిస్కర్షన్ నిర్వహించారు. అనంతరం వ్యక్తిగత ఇంటర్వ్యూలు చేసి విద్యార్థులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కాకి కుమార్‌బాబు, ప్రిన్సిపాల్ ఏవీ శ్రీనివాసరావు, డైరెక్టర్లు తమ్మన సాయి, దోసపాటి బాబా, పీవో ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సోషల్ ఆడిట్

పెడన రూరల్: ఉపాధి హామీ ద్వారా చేపట్టిన పనుల నాణ్యత సోషల్ ఆడిట్ ద్వారా వెలుగులోకి వస్తుందని ఎంపీడీవో కెవి రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో శనివారం గత ఏడాది గ్రామాల్లో నిర్వహించిన ఉపాధి పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించారు. కాకర్లమూడి, బల్లిపర్రు, నేలకొండపల్లి, లంకలకలవగుంట గ్రామాల్లో వర్మికంపోస్టు కోసం నిర్మించిన పది నీటి తొట్లెలను రైతులు ఇతర అవసరాలకు వినియోగించడంతో వాటిని పునర్నిర్మించాలని, లేనిపక్షంలో అయిన ఖర్చును లబ్ధిదారులే బరాయించాలని అడిషనల్ పీవో జ్యోతిబసు తెలిపారు. మండలంలో వృద్ధాప్య ఫించన్లు పొందుతున్న వారిలో మార్చి నాటికి 113 మంది చనిపోయినట్లు గుర్తించారు. పింఛన్‌దారులు చనిపోతే వెంటనే బ్యాంకులో వారి లావాదేవీలు నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. గత ఏడాది 24 గ్రామ పంచాయతీల్లో 1264 పనులకు రూ.3.12 కోట్లతో చెరువుల తవ్వకం, సీసీ రోడ్లు, ఇతర పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఏపీవో అశోక్‌కుమార్, డీవీవో సుభాషిణి, స్టేట్ రీసోర్సుపర్సన్ పొన్నప్పనాయుడు, టెక్నికల్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, ఫీల్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పేకాట శిబిరాలపై దాడి

కృత్తివెన్ను: మండలంలోని చినగొల్లపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరాలపై పోలీసులు శనివారం దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై లోవరాజు తెలిపారు. వారివద్ద నుంచి రూ.1570 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి


విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి ఇబ్రహీం

గూడూరు: చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్కే ఇబ్రహీం షరీఫ్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన గూడూరు ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లా న్యాయసేవాధికారసంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండటం వల్ల ఎటువంటి మోసాలకు గురికాకుండా జీవించవచ్చన్నారు. కొనుగోలు చేసే వస్తువులు, ఎరువులు వంటివి కల్తీ ఉన్నట్లయితే వినియోగదారుల చట్టం ద్వారా కేసు వేసి నష్టపరిహారం పొందవచ్చన్నారు. బాల్య వివాహాలు చేయడం నేరమని, పెళ్లి వయస్సు వచ్చిన తరువాతే వివాహాలు చేయాలన్నారు. ఎవరైనా బాల్య వివాహాలు చేస్తుంటే టోల్‌ఫ్రీ నెం 15100కు ఫోన్ చేసి బాల్యవివాహాలను అరికట్టవచ్చన్నారు. ఖాళీ ప్రామిసరీ నోట్లపై సంతకాలు చేయకూడదని, నోట్లను పూర్తి చేసిన తరువాతే సంతకాలు చేయాలన్నారు. బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదవాలన్నారు. కార్యక్రమంలో అడ్వకేట్ సీహెచ్ ముసలయ్య, హెచ్‌ఎం లక్ష్మీనాంచారమ్మ, నిరంజనరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేత

పెడన: గత విద్యాసంవత్సరం పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రభుత్వం నుంచి ప్రతిభా అవార్డులు అందుకున్న ఆరుగురు విద్యార్థులకు ఎంఈవో బి.శంకరనాథ్ శనివారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ట్యాబ్‌లను అందజేశారు. స్థానిక జడ్పీ హైస్కూల్‌కు చెందిన జె.నాగసుజాత, ఎస్ వెంకటేశ్వరమ్మ, విశ్వభారతి హైస్కూల్‌కు చెందిన అంబటి మణిచందన, పల్లోటి హైస్కూల్‌కు చెందిన ఆర్ దివ్య, కె గోపీచంద్, జి నాగఅశ్వినిలు ట్యాబ్‌లు అందుకున్నారు. కార్యక్రమంలో విశ్వభారతి ప్రిన్సిపాల్ గౌరీప్రసాద్, సీఆర్పీలు హమీద్, హమీదుల్లా పాల్గొన్నారు.

21, 22, 23 తేదీల్లో టెలీ కాన్ఫరెన్స్

రాష్ట్ర విద్య, పరిశోధన శిక్షణా మండలి ఆదేశాల మేరకు ఈ నెల 21, 22, 23 తేదీల్లో స్థానిక ఎమ్మార్సీ భవనంలో ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్సు ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంఈవో శంకరనాథ్ తెలిపారు. 21, 22 తేదీల్లో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులపై, 23వ తేదీన హైస్కూల్ స్థాయి ఉపాధ్యాయులకు తెలుగు, గణితం, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రంపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి


కళాశాలలో మొక్క నాటుతున్న ఇంటర్ బోర్డు ఆర్ఐవో ఆనందకుమార్

బంటుమిల్లి: మనం-వనం కార్యక్రమంలో భాగంగా బంటుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బోర్డు ఆఫ్ ఇంటర్మీడియేట్ ఆర్ఐవో ఆనందకుమార్ మొక్కలు నాటారు. స్థానిక న్యాయవాది అశోక్‌కుమార్ నాలుగు ట్రీ గార్డులు వితరణగా అందించారు. అనంతరం జరిగిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జేఎల్ జాన్, ప్రిన్సిపాల్ సాల్మన్‌రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళికతో ముందుకు సాగాలి


విద్యార్థినికి అవార్డు ప్రదానం చేస్తున్న వెంకటేశ్వరరావు

పెడన: విద్యార్థులు స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగితే విజయం తథ్యమని ఏపీ మునిసిపల్ స్కూల్స్ ఫౌండేషన్ కోర్సు సమన్వయకర్త డా. దిట్టకవి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక విజయానంద జూనియర్ కళాశాల స్వాగతోత్సవ అవార్డుల ప్రదానం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకాగ్రతతో వినడంతో పాటు అభ్యసన నైపుణ్యం ఉన్న వారు జీవితంలో ఏ రంగంలో ఉన్నా విజయం సాధిస్తారన్నారు. ఆత్మవిశ్వాసం, స్పష్టమైన లక్ష్యం, తనమీద తనకు నమ్మకం వంటి ఉత్తమ గుణాలు కలిగిన వ్యక్తులు విజేతలుగా నిలుస్తారన్నారు. ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో బాలభాను విద్యాలయం కరస్పాండెంట్ సీహెచ్ఎస్ఎన్ రాజు, విశ్రాంత ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, సాయిబాబా విద్యాసంస్థల కరస్పాండెంట్ టి.మధుసూదనరావు, పెనుమల్లి జడ్పీ హైస్కూల్ హెచ్ఎం కె.ఉదయభాస్కరరావు, పెడన జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం జ్యోతి పాల్గొన్నారు.

పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కృష్ణమూర్తి మృతి


గాదె కృష్ణమూర్తి

బంటుమిల్లి: మండలంలోని ముంజులూరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, బర్రిపాడు మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు గాదె కృష్ణమూర్తి(75) శనివారం మధ్యాహ్నం మృతి చెందారు. కృష్ణమూర్తి పీఏసీఎస్ అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు పనిచేశారు. ముంజులూరు పాలకేంద్రం సొసైటీ ఏర్పడిన నాటి నుంచి దాదాపు ఆరు పర్యాయాలు అధ్యక్షుడిగా పనిచేశారు. ముంజులూరు సర్పంచ్ కూనపరెడ్డి సులోచన, ఎంపీటీసీ సభ్యురాలు జోగి నళిని, జోగి గౌరీశంకర్, మాజీ సర్పంచ్ కూనపరెడ్డి వీరబాబు, వెంకటేశ్వరరావు తదితరులు ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు.

‘మీ ఇంటికి-మీ భూమి’ సద్వినియోగం చేసుకోవాలి

గూడూరు: భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని రామన్నపేట, ఐదుగుళ్లపల్లి గ్రామాల్లో శనివారం రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ రైతుల వద్దకే ప్రభుత్వం వెళ్లి వారి సమస్యలను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. తహసీల్దార్ రోజా మాట్లాడుతూ అడంగల్‌లో తమ భూముల వివరాలు నమోదు కాని రైతులు వివరాలు సమర్పిస్తే పరిశీలించి ఆన్‌లైన్ చేస్తారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రవికుమార్, కిషోర్, ఎంపీటీసీ సభ్యుడు దారపురెడ్డి సత్యనారాయణ, ఆర్ఐ సత్యనారాయణ, వీఆర్వోలు రాజమోహన్, బషీర్, ప్రసాద్ పాల్గొన్నారు.


రామన్నపేట రెవెన్యూ సదస్సులో సమస్యలు వివరిస్తున్న రైతులు


కమలాపురంలో మీ ఇంటికి-మీ భూమి

పెడన రూరల్‌లో వ్యవసాయ భూములకు సంబంధించి అడంగల్, 1-బీ రికార్డుల్లో రైతులు పేర్లు నమోదు చేయించుకోవాలని తహసీల్దార్ ఎంవీ సత్యనారాయణ పేర్కొన్నారు. కొప్పల్లి, కమలాపురం గ్రామాల్లో శనివారం మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమం నిర్వహించారు. రెవెన్యూశాఖలో రిజిస్టర్ అయిన ఆస్తులనే రైతులు విక్రయించాలని, లేని యెడల వాటిని సరిచేయించుకుని హక్కులు పొందాలని తహసీల్దార్ సత్యనారాయణ పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గుడిసేవ ప్రమీలారాణి, కాగిత శివపార్వతి, ఆర్ఐ అనీల్‌కుమార్, సర్వేయర్ ఫర్విన్‌సుల్తానా, వీఆర్వో గోవిందు, కార్యదర్శి అహ్మద్ పాల్గొన్నారు.

ఐదుగురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

పెడన: మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఐదుగురు వ్యక్తులపై పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ఎస్సై గణేష్‌కుమార్ శుక్రవారం రాత్రి తన సిబ్బందితో కలసి స్థానిక గుడివాడ రోడ్డులో వాహనాలను తనిఖీ చేశారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకుని, వీరిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశారు.

గూడూరులో వాన జోరు

గూడూరు: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మండల పరిధిలోని పలు గ్రామాల్లో వానలు కురుస్తున్నాయి. శుక్రవారం సాయంత్రం నుంచి శనివారం సాయంత్రం వరకు పలు దఫాలుగా వర్షాలు పడ్డాయి. అడపాదడపా జల్లులతో కూడిన వర్షం కురవడంతో పౌర జీవనానికి అంతరాయం ఏర్పడింది. కొన్ని రోజులుగా ఉక్కపోతలు, ఎండలతో గడిపిన ప్రజలకు వాతావరణం చల్లబడటంతో సేద తీరారు.

లక్ష్మీనగర్ కాలనీలో వైద్య శిబిరం

గుడివాడ రూరల్: గుడివాడ రూరల్ మండలం మల్లాయిపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న లక్ష్మీనగర్ కాలనీలో శనివారం వైద్య సిబ్బంది వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మల్లాయిపాలెం పంచాయతీ పరిధిలో వైరల్ ఫీవర్ ఉన్న దృష్ట్యా మల్లాయిపాలెం పరిధిలో లక్ష్మీనగర్ కాలనీలో నిర్వహించారు. ఈ క్యాంప్‌లో 45 మంది రోగులు చూపించుకోగా కొంతమందికి వైరల్ ఫీవర్ ఉన్నట్టు గుర్తించారు. డాక్టర్ వరప్రసాదరావు మాట్లాడుతూ ఈ క్యాంపును వైరల్ ఫీవర్ తగ్గే వరకు కొనసాగిస్తామన్నారు. మండలంలో అక్కడక్కడా వైద్య శిబిరాలు నిర్వహించి వైరల్ ఫీవర్‌లు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకుంటామని, నివారణకు అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. ఎంపీడీవో కె . జ్యోతి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు మల్లాయిపాలెంను సందర్శించారు.


సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీడీవో కె. జ్యోతి

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

గుడివాడ రూరల్: ఆరోగ్యవంతమైన సమాజం కావాలంటే పప్పుదినుసులు, చిరుధాన్యాలు, ప్రకృతి ప్రసాదించిన ఫలాలు ఎక్కువగా తీసుకోవాలని ఎంపీడీవో కె. జ్యోతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆరోగ్యజ్యోతి చిరుధాన్యాలపై రెండవ రోజు శిక్షణా కార్యక్రమానికి శనివారం ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సీడీపీవో ఎం. సముద్రవేణి మాట్లాడుతూ గుడివాడ మండలంలో 100 మంది కార్యకర్తలను ఎంపిక చేశామని, వారు ప్రతి గ్రామ వార్డులోకి వెళ్ళి చిరు ధాన్యాలను ఏఏ రూపాలలో తీసుకోవాలి తదితర విషయాలపై వివరించి ఆరోగ్య సూత్రాలు తెలియజేస్తారన్నారు.. ఎంపీలో గంటా చిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రుగ్మతలను తగ్గించుకోవడానికి తాజా కూరగాయలు, తాజా ఫలాలు చక్కటి చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కంపెనీ సెక్రెటరీ కోర్సుకు మంచి డిమాండ్


సదస్సులో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్

గుడివాడ (రాజేంద్రనగర్): కంపెనీ సెక్రెటరీ కోర్సుకు మంచి డిమాండ్ ఉందని ఏఎన్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శంకర్ అన్నారు. స్థానిక ఏఎన్‌ఆర్ కళాశాల యూజీ సెమినార్ హాల్‌లో కంపెనీ సెక్రెటరీ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో కంపెనీ సెక్రెటరీ కోర్సుపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కంపెనీ తప్పనిసరిగా సెక్రెటరీని నియమించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కోర్సు నిపుణుడు ఆర్. మణికిరణ్ మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా ఉద్యోగస్తులు, విద్యార్థులు ఎవరైనా ఈ కోర్సు నేర్చుకోవచ్చున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

ఎల్‌ఆర్ మేళాను విజయవంతం చేయండి

గుడివాడ టౌన్: రోడ్డు భద్రత దృష్ట్యా ఆటో లైసెన్స్ లేని ఆటోడ్రైవర్ల కోసం ఈ నెల 21వ తేదీ రాజేంద్రనగర్‌లోని ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో ఎల్‌ఆర్ మేళా నిర్వహిస్తున్నట్టు రవాణా శాఖ అధికారి సురేష్ శనివారం తెలిపారు. లైసెన్స్ లేకుండా ఆటోలు నడుపుతున్న డ్రైవర్లు పట్టుబడితే ఆటో సీజ్‌చేసి జరిమానాతోపాటు మూడు రోజులు జైలు శిక్ష విధిస్తామన్నారు. ఈ క్రమంలో నిరుద్యోగ సమస్య వల్ల ఆటోలు నడిపి జీవిస్తున్న డ్రైవర్లకు రవాణా శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఎల్.ఆర్. మేళ నిర్వహిస్తున్నామన్నారు. ఆటో డ్రైవర్‌లకు నాన్ ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. 8వ తరగతి పాసై ఉండాలని, చదువు సర్టిఫికెట్ లేకపోతే రూ. 10 స్టాంప్‌మీద సెల్ఫ్ డిక్లరేషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని, ఆధార్‌కార్డు, మూడు పాస్‌పోర్టు ఫోటోలు, ఫారం నెం-ఎ లో వైద్యులు ధ్రువీకరించిన ఫిజికల్ సర్టిఫికెట్ తీసుకు రావాలన్నారు. అదే విధంగా ఒక ఏడాది ఆటో నడిపిన అనుభవం ఉన్న వారికి లైసెన్స్‌తోపాటు ఎల్ఎల్‌ఆర్ ఇస్తామన్నారు.

స్థలాల పంపిణీకి మెరక మెలిక

●పోలుకొండలో పేదల కోసం 2007లో స్థలం కొనుగోలు ●మెరక సమస్యతో నిలిచిన పంపిణీ ●చుట్టూ చేపల చెరువులతో నీట మునిగిన స్థలం

నందివాడ: మండలంలోని పోలుకొండ గ్రామంలో ఇళ్ళ స్థలాల పంపిణీ ఎప్పుడు జరుగుతుందా అని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. దశాబ్దం క్రితం స్థలాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం భూమిని సేకరించినా మెరక చేయలేదు. స్థలాలు పంపిణీ చేయకపోవడంతో భూమిలేని నిరుపేదలు అద్దె ఇళల్లో, కాలువగట్టు కరకట్టలపై నివాసం ఉండవలసిన దుస్థితి నెలకొంది.

పోలుకొండ గ్రామంలో నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు పంపిణీ చేసేందుకుగాను ప్రభుత్వం ఎకరానికి రూ. 5 లక్షలు వెచ్చించి ఐదు ఎకరాలను 2007లో కొనుగోలు చేసింది. భూమిని మెరక చేసే బాధ్యతను గృహ నిర్మాణ శాఖ అధికారులకు అప్పచెప్పారు. అప్పటినుంచి ఇప్పటి వరకు స్థలాలను మెరక చేసిన పాపాన పోలేదు. స్థలాలను ఆనుకొని ఉన్న పొలాలను గుడ్డిగా రెవెన్యూ అధికారులు చేపల చెరువులు తవ్వేందుకు అనుమతులు ఇచ్చేశారు. స్థలాల చుట్టూ చేపల చెరువులు తవ్వేయడంతో స్థలాలు కేటాయించిన భూమి చేపల చెరువు ఊటకు తటాకంలా మారింది. వర్షాలకు స్థలాల్లో భారీగా నీరు చేరడంతో పెద్ద చెరువునే తలపిస్తోంది. మెరక చేసే బాధ్యతలను తీసుకున్న గృహనిర్మాణ శాఖ అధికారులు స్థలాల వైపు కన్నెత్తి చూడడం లేదు. ఊరు చుట్టూ పొలాలు పూర్తిగా చెరువులుగా మారడంతో గ్రామంలో ఇళ్ళ స్థలాలు కరువయ్యాయి. ముఖ్యంగా ఎస్సీ కాలనీలో పరిస్థితి దయనీయంగా ఉంది. ఒక్కొక్క గృహంలో నలుగైదురు కాపురాలు ఉండవలసిన పరిస్థితి తలెత్తింది. చంద్రయ్య డ్రైన్‌కరకట్టపైన నివాసం ఉందామనుకుంటే చాలా మంది ఇప్పటికే కరకట్టలపై నివాసం ఉంటున్నారు. నేతలు మారినా, ప్రభుత్వాలు మారినా ఇళ్ళ స్థలాల సమస్య మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడ మాదిరిగానే ఉంది.


చెరువులా మారిన ఇళ్ళ స్థలాల భూమి

ఇప్పటికైనా జిల్లా ఉన్నతస్థాయి అధికారులు స్పందించి స్థలాలను మెరక చేయించి నిరుపేదలకు పంపిణీ చేయాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు.

ఈ ఏడాది మెరక చేస్తాం
శ్రీనివాస్‌నాయక్, తహసీల్దార్

స్థలాల మెరక పనులు జాతీయ, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేయాల్సి ఉంది. గృహనిర్మాణ, డ్వామా అధికారులు మెరక పనులను చేయించాలి. మెరక పనులు ఈ ఏడాది చేయిస్తాం.

ఒకే ఇంట్లో నాలుగైదు కుటుంబాలు



ఎస్సీ కాలనీలో ఒక్కొక్క ఇంట్లో నాలుగైదు కుటుంబాలు వారు ఉంటున్నారు. ఇరుకు ఇరుకుగా ఉండాల్సి వస్తోంది. కొందామన్నా స్థలాలు లేవు. ప్రభుత్వం సేకరించిన స్థలాలు మెరక చేయకపోవడం వల్ల పంపిణీ చేయలేదు. స్థలాలను మెరకచేసి నిరుపేదలకు పంపిణీ చేయాలి.

వల్లె డేవిడ్, ఎస్సీ కాలనీవాసి

కరకట్టలే గతి



నాలుగు దశాబ్దాలుగా చంద్రయ్య డ్రెయిన్ కరకట్టపై నివాసం ఉంటున్నాం. గ్రామంలో పేదలకు ఇళ్ళ స్థలాలు పంపిణీ దాఖలాలు లేవు. పదేళ్ళ క్రితం ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు భూమిని కొన్నా మెరక చేయలేదు. అధికారులు ఇళ్ళ స్థలాల పంపిణీ వ్యవహారంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు.

శ్రీనివాస్, గ్రామస్థుడు

ఉచిత నేత్ర పరీక్షలు

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. లయన్స్ సేవా భవన్‌లో 42 మందికి గుడివాడ లయన్స్ నేత్రాలయ వైద్యులు పరీక్షలు నిర్వహించారు. వారిలో ఐవోఎల్ ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి గుడివాడ లయన్స్ నేత్రాలయానికి పంపించారు.

గుడ్లవల్లేరు గ్రామ ప్రముఖులు కొసరాజు శేషగిరిరావు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు శనివారం నిరుపేద వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముప్పిడిశెట్టి ఉమాశంకర్, చాపరాల గాంధీ ప్రసాద్, గంటా చంద్రశేఖరరావు, జంగం మోహన్‌రావు, కొసరాజు వెంకటాద్రిచౌదరి, వల్లభనేని వెంకట సుబ్బారావు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్సీ నెంబర్‌ల వేలం ద్వారా రూ. 26 లక్షల ఆదాయం



గుడివాడ : వాహనాల ఫ్యాన్సీ నెంబర్‌లపై మోజుతో, ఉత్సాహంతో, పోటీతోనైతేమి ఫ్యాన్సీ నెంబర్‌ల వేలంపాట ద్వారా గుడివాడ రవాణా శాఖకు నాలుగు రోజుల్లో రూ. 26,01,958 ఆదాయం లభించింది. వాహనాల ఫ్యాన్సీ నెంబర్‌ల కోసం రాజకీయ నాయకులు, వ్యాపారులు, ధనవంతులు పోటీపడ్డారు. ఈ నెల 16వ తేదీ నుంచి 19 వరకు ఆన్‌లైన్‌లో 74 స్పెషల్ రిజర్వేషన్ నెంబర్‌లకు పోటీ పడగా శనివారం ఆర్టీవో కార్యాలయంలో ఈ నెంబర్లకు వేలంపాట నిర్వహించారు. పెద్ద మొత్తంలో ప్రభుత్వానికి ఆదాయం లభించిందని ప్రాంతీయ రవాణా శాఖ అధికారి ఆర్ సురేష్ తెలిపారు. ఎపి16డిఎస్ 0001, 0003, 0005, 0007, 0222, 0234, 0789, 0666, 0909, 1188, 1234, 1818, 2277, 1111, 2222, 2345, 2727, 3699, 4444, 4545, 3456, 4455, 5499, 5555, 6666, 7227, 7777, 8888, 9009, 9099 ఫ్యాన్సీ నెంబర్లకు వేలంపాట జరిగింది. కాగా జులై 2016 బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు వేలంపాట ద్వారా గుడివాడ ఆర్టీవో కార్యాలయానికి రూ.60,16,951లు ఆదాయం లభించిందని ఆర్టీవో సురేష్ తెలిపారు.

కూరగాయల ధరలు

టమోటా	40					కంద	24
వంకాయ	24					బీట్‌రూట్	22
బీర	12					కీరదోస	18
బెండ	18	క్యారెట్	44	దోస	12	బీన్స్	58
దొండ	22	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	22	కాప్సికం	48
కాకర	10	ఉల్లిపాయలు	21	చేమదుంప	25		
మిర్చి	20	గోరుచిక్కుడు	20	క్యాబేజి	20		

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
● విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
● అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
● సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
● పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

భాస్కర్ 70ఎంఎం : లై
భాస్కర్ 35 ఎంఎం : జయ జానకి నాయక
శ్రీరామ్ : ప్రతిక్షణం
శ్రీలక్ష్మి : ఆన్‌బెల్
శ్రీ బ్రహ్మ : గ్రీన్‌కార్డు
శ్రీ బాలాజి : ఇదేం దెయ్యం
ఆనంద్ (ఏసీ) : డిజె
సింధూర(జి3) : ఆనందోబ్రహ్మ
బొమ్మరిల్లు 70 ఎంఎం : నేనే రాజు నేనే మంత్రి
మినీ బొమ్మరిల్లు : జయ జానకి నాయక

ఫోటోతో జ్ఞాపకాలు పదిలం

గుడివాడ (రాజేంద్రనగర్): ప్రతి వ్యక్తిలో మధురానుభూతులను చిరస్థాయిగా గుర్తుండేలా ఫోటోలను చిత్రించే మంచి నేస్తం ఫోటోగ్రాఫర్ అని ఎన్‌టిఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు పిన్నమనేని సాంబశివరావు అన్నారు. స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్స్ డే సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్ ఎం. బాబురావును శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ప్రతి సంఘటన గుర్తుండిపోవడానికి ఫొటోగ్రాఫర్ సాయం చేస్తారన్నారు. స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి నర్రా రత్నశేఖర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ బొగ్గరపు తిరుపతయ్య, మేనేజర్ సత్యనారాయణ, స్టేడియం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వి.వి. ఫోటో ఫ్యాక్టరీ కార్యాలయంలో...

గుడివాడ టౌన్: ఏలూరు రోడ్డులోని వి.వి. ఫోటో ఫ్యాక్టరీ కార్యాలయంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్. బ్యాక్ లైట్ గ్రహీత రమేష్‌ను ఘనంగా సత్కరించారు. ఫోటోగ్రాఫర్లు శ్యాం, మురళి, శ్రీను, బాబు, రబ్బాని, రవి, విజయ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో...

ప్రపంచ ఫోటోగ్రాఫర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం గుడ్లవల్లేరులో ఐలాండ్ రామమందిరం పార్క్‌లో గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. స్థానిక సీనియర్ ఫోటోగ్రాఫర్ స్టార్ స్టూడియో అధినేత పుల్లేటి పాపారావు స్పాన్సర్ చేయగా సంవత్సరం వయస్సుగల పది మామిడి మొక్కలను వై. ఆకారం వంతెన దిగువన ఉన్న ఐలాండ్‌లో లయన్స్ జిల్లా ఉప గవర్నర్ -2 వై.పిసి. ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని నాటారు. ఫోటోగ్రఫీ దినోత్సవం రోజున గత కొన్ని సంవత్సరాలుగా మండలంలో పలుచోట్ల స్టార్ స్టూడియో నిర్వాహకుల స్పాన్సర్‌షిప్‌లో మామిడి మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించడం, తద్వారా వాతావరణ కాలుష్య నివారణలో తమవంతు బాధ్యతగా నిర్వహించడం అభినందనీయమని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లయన్స్ మెంటార్ కొసరాజు వెంకటాద్రిచౌదరి, గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముప్పిడిశెట్టి ఉమాశంకర్, జోన్ చైర్మన్ పోలవరపు వెంకట్రావు, గుడ్లవల్లేరు సర్పంచ్ వల్లభనేని వెంకట సుబ్బారావు చౌదరి, పీఏసీఎస్ అధ్యక్షులు పొట్లూరి రవికుమార్, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ చాపరాల రాజేశ్వరరావు, లయన్స్ జిల్లా నాయకులు మూల్పూరి సుధాకర్, వల్లభనేని కృష్ణ ప్రసాద్, వల్లభనేని రంగయ్యచౌదరి, ముప్పిరిశెట్టి ఉమాశంకర్, పార్క్ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎంఆర్‌పి, అడుసుమిల్లి రత్నప్రసాద్, గుడ్లవల్లేరు పంచాయతీ కార్యదర్శి జి.టి.వి. రమణ, సీనియర్ పుల్లేటి పాపారావు తదితరులు పాల్గొన్నారు.


ఫోటోగ్రాఫర్ బాబురావును సన్మానిస్తున్న స్టేడియం కమిటీ సభ్యులు


మొక్కలు నాటుతున్న లయన్స్ జిల్లా వైస్ గవర్నర్ వై.పి.సి. ప్రసాద్


నారాయణలో బ్లూ బ్లూమ్‌డేలో పాల్గొన్న చిన్నారులు

నారాయణలో బ్లూబూమ్ డే

గుడివాడ (రాజేంద్రనగర్): విద్యార్థుల్లో పలు అంశాలపట్ల జిజ్ఞాసను పెంచుతూ వారిలో విద్యపట్ల మరింత ఆసక్తిని పెంచడానికి వివిధ రంగుల దినోత్సవాలు నిర్వహిస్తామని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్. అరుణ తెలిపారు. స్థానిక నారాయణ పాఠశాలలో శనివారం బ్లూ బ్లూమ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులక నీలం రంగు ప్రాధాన్యాన్ని తెలియజేశామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల డీన్ సురేష్ అభినందించారు.

వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజ


వేంకటేశ్వటేశ్వరుని ఉత్సవ విగ్రహం గ్రామోత్సవం

గుడ్లవల్లేరు: డోకిపర్రులో వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుప్రభాత సేవలతో మొదలుకొని అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం, ముగియనుండడంతో భక్తులు స్వామివారిని శనివారం అధిక సంఖ్యలో దర్శించుకుని పూజాది కార్యక్రమాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్వామవారిని దర్శించుకున్న భక్తులకు మహాన్నదానం నిర్వహించారు.

గుడ్లవల్లేరులో మెగా వైద్య శిబిరం నేడు

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక లయన్స్ సేవా భవన్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారని క్లబ్ అధ్యక్షులు ముప్పిడిశెట్టి ఉమాశంకర్ తెలిపారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు వల్లూరుపల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, డాక్టర్ చెరుకూరి విష్ణువర్ధన్‌ల బృందం వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్టు ఆయన చెప్పారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో సుభాష్‌చంద్రబోస్

నందివాడ: ఉపాధ్యాయులు విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా విభిన్న పద్ధతిలో విద్యాబోధన చేయాలని ఎంఈవో గొరిపర్తి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ చైర్మన్‌లతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోను విద్య ఉంటుందని తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలన్నారు. సెప్టెంబర్ 1 నుంచి 15 వరకు విద్య వారోత్సవాల కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. నందివాడ కాంప్లెక్స్ చైర్మన్ డేవిడ్‌రాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఆహారజ్యోతి'పై అవగాహన

నందివాడ: ఆహారజ్యోతి కార్యక్రమం ద్వారా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందుతుందని ఏసీడీపీవో అంకమాంబ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆహారజ్యోతి కార్యక్రమంపై రెండవ రోజు అవగాహన కార్యక్రమంలో ఏసీడీపీవో, ఎంపీడీవో పాల్గొన్నారు. ప్రభుత్వం బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం సక్రమంగా అందించేందుకు ఆహారజ్యోతి కార్యక్రమం ప్రవేశపెట్టిందన్నారు. పౌష్టికాహారం ఎలా తీసుకోవాలనే అంశంపై ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు గ్రామాల్లో తిరిగి అవగాహన కల్పిస్తారన్నారు. ఆకుకూరలు, పప్పు ధాన్యాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవడం వలన పౌష్టికాహారం ఎక్కువగా అందుతుందన్నారు. పౌష్టికాహారంపై అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సువర్ణరాజు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

నందివాడ: రైతులు సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని ఆచార్య ఎన్.జి. రంగా విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ కృష్ణమ్మ, షేక్‌స్పియర్ సూచించారు. మండలంలోని జనార్ధనపురం, పుట్టగుంట, అరిపిరాల గ్రామాల్లో ఖరీఫ్ సాగు పంటలను శనివారం పరిశీలించారు. సాగు పద్ధతిలో రైతులు అవలంబిస్తున్న విధి విధానాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎక్కువగా కాంప్లెక్స్ ఎరువులు వాడుతున్నారన్నారు. దీని వలన నేలలో భాస్వరం పోతుందన్నారు.

రైతులు కాంప్లెక్స్ ఎరువుల వాడకం తగ్గించాలన్నారు. యూరియాలో వేపనూనె కలిపి మూడు దఫాలుగా 25 కేజీల చొప్పున నాటి వారం తరువాత పిచికారి చేయాలన్నారు. పదిరోజులకొకసారి ఇలా చేస్తూ ఉండాలన్నారు. దుబ్బు పట్టే సమయంలో పొట్ట దశలో పికిచారి చేస్తే అధిక దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్యామల, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

11వ అదనపు జిల్లా జడ్జి గంటా వల్లభనాయుడు

గుడివాడ (రాజేంద్రనగర్): లోక్ అదాలత్‌ల వల్ల కక్షిదారుల సమయం, డబ్బు ఆదా అవుతుందని అందువల్ల జాతీయ లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలని 11వ అదనపు జిల్లా జడ్జి గంటా వల్లభనాయుడు అన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో బ్యాంక్ అధికారులు, న్యాయవాదులు, ప్రభుత్వ శాఖ అధికారులు న్యాయమూర్తులతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సెప్టెంబర్ 9వ తేదీన గుడివాడ కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ అదాలత్‌లో సివిల్, క్రిమినల్ కేసులు, బ్యాంక్, ఇన్సూరెన్స్ కేసులు తదితరాలను పరిష్కరించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు సిహెచ్ మాధవరావు, సిహెచ్. శ్రీనివాసబాబు, ఏజీపీలు సిహెచ్. రాజశేఖర్, రెడ్డి బంగారయ్య, న్యాయవాదులు కమలామృతం, కె.పి. గీత, రఫి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు

గుడివాడ టౌన్: పట్టణ ఆర్యవైశ్య సంఘం, కన్యకా పరమేశ్వరి దేవస్థానం, వాసవీ క్లబ్ వనితా విదర్భపురి సంయుక్త ఆధ్వర్యంలో రాజ్యలక్ష్మి అమ్మవారికి శుక్రవారం రాత్రి 108 పళ్ళెంలతో 250 సువాసినిలు వైభవంగా కుంకుమపూజ నిర్వహించారు. అష్టలక్ష్మి అమ్మవారి అలంకరణ పోటీలలో పాల్గొన్న వారికి పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులు జవ్వాజి గంగరాజు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వాసవి వనితా విదర్భపురి సభ్యులు కొత్తా జ్యోతికుమారి, సామి ఝాన్సీరాణి, శాంతి, పరిసి వాణిశ్రీ, చేగు భవిత, రాజేశ్వరి, పైడి గణేస్, సామి రామ్మోహన్‌రావు, తిరువీది శ్రీరాములు, బొగ్గరపు తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

What are the total marks scored...

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What value should come in place of the question mark (?) in the following questions?

1. $\frac{\sqrt{4356} \times \sqrt{?}}{\sqrt{6084}} = 11$
(1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 81

2. $4\frac{1}{2} + \left(1 \div 2\frac{8}{9}\right) - 3\frac{1}{13} = ?$
(1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$
(5) None of these

3. $\left[(441)^{\frac{1}{2}} \times 207 \times (343)^{\frac{1}{3}}\right] \div \left[(14)^2 \times (529)^{\frac{1}{2}}\right] = ?$
(1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50

4. –676.76 + 1237 + 897.34 – ? = 1294.25
(1) 168.2 (2) 164.2 (3) 154.2 (4) 164.8
(5) None of these

5. $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2} + \frac{85\times240\times750}{51\times8\times100} + \frac{800\times289}{17\times25} = ?$
(1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170

Direction (6-10): Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student→ Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Marketing (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Priti	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Priti in all the six subjects together?
(1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these

7. What is the average marks scored in Reasoning by all the students?
(1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these

8. Marks scored by Kumkum in Computer is **approximately** what percentage of marks scored by Alka in English?
(1) 42% (2) 41% (3) 40% (4) 39%
(5) None of these

9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Priti in Reasoning and Alka in Math?
(1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these

10. What is the aggregate **approx** percentage of Poonam considering all the six subjects?
(1) 47% (2) 54% (3) 57% (4) 50%
(5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
(1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33

12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
(1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5

13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
(1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25

14. 19 35 89 217 ? 899
(1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467

15. 19 29 47 77 125 ?
(1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 225

16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
(1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these

17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
(1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
(4) 66 cm/s (5) 44 cm/s

18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
(1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :

1. (3) $\frac{\sqrt{4356} \times \sqrt{?}}{\sqrt{6084}} = 11$
$\Rightarrow \frac{66 \times \sqrt{?}}{78} = 11$
$\Rightarrow \sqrt{?} = \frac{78 \times 11}{66} = 13$
$\therefore\ ? = 169$

2. (1) $4\frac{1}{2} + \left(1 \div 2\frac{8}{9}\right) - 3\frac{1}{13} = ?$
$= \frac{9}{2} + \left(1 \times \frac{9}{26}\right) - \frac{40}{13}$
$= \frac{9}{2} + \frac{9}{26} - \frac{40}{13}$
$= \frac{117+9-80}{26}$
$= \frac{46}{26} = \frac{23}{13}$

3. (2) $\left[(441)^{\frac{1}{2}} \times 207 \times (343)^{\frac{1}{3}}\right] \div \left[(14)^2 \times (529)^{\frac{1}{2}}\right]$
$= (21 \times 207 \times 7) \div (196 \times 23)$
$= \frac{21\times207\times7}{196\times23} = 6.75$

4. (5) –676.76 + 1237 + 897.34 – ? = 1294.25
$\Rightarrow$ 1457.58 – ? = 1294.25
$\Rightarrow$? = 1457.58 – 1294.25
= 163.33

5. (4) $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2} + \frac{85\times240\times750}{51\times8\times100} + \frac{800\times289}{17\times25}$
$= \frac{(110+64+16)^2}{100} + 375 + 544$
$= \frac{36100}{100} + 919$
= 919 + 361 = 1280

(6-10) :

6. (3) Required total
$= 150 \times \frac{70}{100} + 120 \times \frac{50}{100} + 50 \times \frac{56}{100} + 50 \times \frac{58}{100} + 100 \times \frac{57}{100} + 200 \times \frac{54.5}{100}$
= 105 + 60 + 28 + 29 + 57 + 109
= 388

7. (4) Required average
$= \frac{50}{5\times100} \times (52 + 56 + 70 + 64 + 48)$
$= \frac{1}{10} \times 290$
= 29

8. (2) Required percentage (%)
$= \left[\frac{50 \times \frac{54}{100}}{120 \times \frac{55}{100}} \times 100\right]\%$
$= \left(\frac{27}{66} \times 100\right)\%$
= 40.90% ≈ 41%

9. (5) Required difference
$= \left(50 \times \frac{52}{100} + 200 \times \frac{57}{100}\right) - \left(50 \times \frac{56}{100} + 150 \times \frac{48}{100}\right)$
= (26 + 114) – (28 + 72)
= 140 – 100 = 40

10. (4) Total marks obtained by Poonam
$= 150 \times \frac{56}{100} + 120 \times \frac{40}{100} + 50 \times \frac{48}{100} + 50 \times \frac{46}{100} + 100 \times \frac{53}{100} + 200 \times \frac{52.5}{100}$
= 84 + 48 + 24 + 23 + 53 + 105
= 337
$\therefore$ Required % $= \left(\frac{337}{670} \times 100\right)\%$
= 50.29 %
≈ 50%

(11-15) :


11. (2) The number series is as follows
3 × 2 + 5 = 11
11 × 3 – 6 = **27**
27 × 4 + 7 = 115
115 × 5 – 8 = 567
567 × 6 + 9 = 3411

12. (4) The number series is as follows:
326.34375 ÷ 1.5 + 1.5 = 219.0625
219.0625 ÷ 2.5 + 2.5 = 90.125
90.125 ÷ 3.5 + 3.5 = 29.25
29.25 ÷ 4.5 + 4.5 = 11
11 ÷ 5.5 + 5.5 = **7.5**

13. (4) The number series is as follows
5 × 4 + 3 = 23
7 × 3 + 3 = 24
9 × 2 + 3 = **21**
11 × 1 + 3 = 14

14. (5) The number series is as follows :
$19 + 2 \times 2^3 = 35$
$35 + 2 \times 3^3 = 89$
$89 + 2 \times 4^3 = 217$
$217 + 2 \times 5^3 =$ **467**
$467 + 2 \times 6^3 = 899$


15. (3) The number series is as follows:



16. (1) Let the no. of filler pipe = x
$\therefore$ No. of empty pipe = $8 - x$
ATQ. $\frac{8-x}{6} - \frac{x}{8} = \frac{1}{6}$
$\Rightarrow \frac{4(8-x)-3x}{24} = \frac{1}{6}$
$\Rightarrow 32 - 4x - 3x = 4$
$\Rightarrow 7x = 28$
$\Rightarrow x = 4$

17. (4) Let the speed of smaller wheel = x cm/s
In 10 sec, it will cover $10x$ cm.
$\therefore$ Distance covered by the smaller wheel in one revolution
$= 2 \times \frac{22}{7} \times 3.5 = 22$ cm
$\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec
$= \frac{10x}{22} = \frac{5x}{11}$ .... (i)
Distance covered by bigger wheel in 10 sec = $(1980 - 10x)$ cm
$\therefore$ No. of revolutions made by bigger wheel in 10 sec $= \frac{1980-10x}{44}$ ....(ii)
ATQ.
$\frac{5x}{11} = \frac{1980-10x}{44}$
$\Rightarrow 20x + 10x = 1980$
$\Rightarrow 30x = 1980$
$\Rightarrow x = \frac{1980}{30} = 66$ cm/sec.

18. (3)



Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 27
హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ ఖాళీలు: 20
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్‌డి/ హెచ్‌ఆర్‌ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ ఖాళీలు: 5
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ ఖాళీలు: 2
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తిచేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)
ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్/ రోల్ నెం వచ్చిన తరవాతనే ఓఎన్‌జిసికి అప్లయ్ చేసుకోవాలి
యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
యుజిసి నెట్ 2017 : నవంబరు 5
యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in
ఓఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి
ఓఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
ఓఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో
వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్‌ఎఫ్‌ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్‌ఎఫ్‌ఎల్)- **మేనేజ్‌మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 36**
విభాగాలవారీ ఖాళీలు: హెచ్‌ఆర్ 12, మార్కెటింగ్ 24
వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు
అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబిఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబిఏ/ పీజీడిబిఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న
పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు
దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్/ దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6
వెబ్‌సైట్: www.nationalfertilizers.com

అడ్మిషన్స్

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు)- కింద **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంట లెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ ఛైల్డ్ రైట్స్ లా/ కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్) **అర్హత:** డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in

సినిమాలు

కైకలూరు
వెంకటరమణ : ఆనందోబ్రహ్మ
విజయలక్ష్మి : జయ జానకీ నాయక
మాగంటి : నేనే రాజు నేనే మంత్రి

ముదినేపల్లి
పూర్ణిమ : జయ జానకీ నాయక

పెద్దింటి అమ్మవారి హుండీ లెక్కింపు 23న

కైకలూరు: ఈనెల 23వ తేదీన కొల్లేటికోట శ్రీ పెద్దింటి అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకల హుండీలను లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఆకుల కొండలరావు తెలిపారు. దేవాదాయధర్మదాయ శాఖ, గ్రామస్తులు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపడుతామని ఆసక్తి కలిగిన భక్తులు పాల్గొనాలని కోరారు.

పూర్వపు విద్యార్థుల చేయూత మహోన్నతం

కైకలూరు: ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కొరకు పూర్వపు విద్యార్థులు అందిస్తున్న చేయూత మహోన్నతమైనదని మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు అన్నారు. శనివారం కైకలూరు జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాలకు పూర్వపు విద్యార్థులు అడవి వెంకటకృష్ణ, పెనుమూడి నాగవెంకట సత్యనారాయణ రూ. 35 వేలు విలువ గల ఆర్వో ఫిల్టర్ వితరణగా అందజేశారు. అలాగే కైకలూరు సర్పంచ్ నర్సిపల్లి అప్పారావు సొంత నిధులు రూ. 20 వేలుతో నిర్మించిన సైకిల్ షెడ్డును మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నతనంలో చదువుకున్న పాఠశాల అభివృద్ధి కొరకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ సామర్ల శివకృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురజాడ ఉదయశంకర్, ఎంఈవో డి.రామారావు, బీజేపీ నాయకులు లావేటి వీరశివాజీ, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం సైఫుల్లాఖాన్, తదితరులు పాల్గొన్నారు.



ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో ఆర్వో ఫిల్టర్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, ఏఎంసీ ఛైర్మన్ శివకృష్ణ

రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల అందజేత

ముదినేపల్లి : మండలంలోని గురజ, చినపాలపర్రు గ్రామాల్లో శనివారం రెవెన్యూ శాఖ మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆయా గ్రామాల సర్పంచ్‌లు కామినేని వెంకటేశ్వరరావు, రౌతు మాధవి అధ్యక్షతన తహసీల్దార్ ఎం.సూర్యారావు ఈ ఇంటికి మీ భూమి సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు రైతులకు పట్టాదార్ పాస్‌పుస్తకాలను అందజేశారు. అన్ని ఆధారాలతో అర్జీలు పెట్టుకుంటే త్వరితగతిన పాస్ పుస్తకాలను అందజేస్తామని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కారుమంచి అమ్మాజి, గురజ వీఆర్వో గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందజేస్తున్న ఎంపీపీ తహసీల్దార్

పంట కాల్వ పూడికతీత

కలిదిండి : మండలంలోని గురవాయిపాలెం - పెదలంక పంటకాల్వ పూడికతీత పనులను కలిదిండి డీసీ ఛైర్మన్ సారిక వెంకటేశ్వరరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటకాల్వలో రబ్బరు తూడు, గుర్రపుడెక్క, చెత్తాచెదారంతో పూడుకుపోవడంతో శివారు లంక గ్రామాలకు సాగు, తాగునీరు రావడం లేదన్నారు. గురవాయిపాలెం నుంచి పెదలంక వరకు 15 కిలోమీటర్ల మేర పంటకాల్వలో పూడిక తీస్తామన్నారు. ఆయా గ్రామాల రైతులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కరరావుపేట, పెదలంక గ్రామాల నీటి సంఘాల అధ్యక్షులు రామరాజు, భోగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

కాల్వలకు నీరు విడుదల చేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ కుమారి, తదితరులు

ముదినేపల్లి : ముదినేపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం సాయంత్రం ఎంపీపీ పోసిన కుమారి అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో తాగునీరు, సాగునీరు సమస్యలపై పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు అధికారులను ప్రశ్నించారు. మండలంలోని శివారు గ్రామాల ఆయకట్టుకు సాగునీరు అందడంలేదని, సార్వా వరిపైరు, వెదజల్లిన వరిపైరు నీరందక పాడైపోతుందని చిగురుకోట ఎంపీటీసీ సభ్యుడు సూర్యచంద్రరావు తెలిపారు. ప్రధాన కాల్వల నుంచి బ్రాంచ్ కాలువలకు పుష్కలంగా నీటిని విడుదల చేయాలని, వంతుల వారీ విధానంలో శివారు భూములకు అన్యాయం జరుగుతుందన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలుపై ప్రజాప్రతినిధులు పరిశీలించాల్సిన అవసరం ఉందని ఎంఈవో బి.శ్రీనివాస్ కోరారు. ఈసమావేశంలో అధికారులతో సమస్యలు చర్చించారు. జడ్పీ సభ్యురాలు నాగకళ్యాణి, ఎంపీడీవో మణికుమార్, తహసీల్దార్ సూర్యారావు కూడా పాల్గొని తమ శాఖల తరపున జరుగుతున్న కార్యక్రమాలను వివరించారు.



డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

కలిదిండి : మండలంలో ఫొటోగ్రఫీ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కలిదిండిలో ఫొటోగ్రాఫర్లు ఫొటోగ్రఫీ సృష్టికర్త డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మండల ఫొటోగ్రాఫర్ల అధ్యక్షుడు శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ రవికుమార్, ఎస్ శ్రీనివాసరావు, గౌతమ్, దుర్గారావు, నాగరాజు పాల్గొన్నారు.

డిజిటల్ లావాదేవీలపై అవగాహన

కైకలూరు: వ్యాపారస్తులు డిజిటల్ లావాదేవీల పట్ల అవగాహన కలిగి ఉండాలని స్టోర్‌కింగ్ జీఎం రాజేంద్ర ప్రసాద్ అన్నారు. శనివారం కైకలూరు మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గంలోని కిరాణా దుకాణదారుల యజమానులకు స్మార్ట్ విలేజ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసదస్సులో ఆయన మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీలను అలవాటు చేసుకుని ఆర్థికంగా వ్యాపారులు ఎదగాలన్నారు. ఈకార్యక్రమంలో స్మార్ట్ విలేజ్ మండల డైరెక్టర్లు పోలవరపు పుణీత్, రాగాలపల్లి ఫణీంద్రకుమార్, అఖిల్, సాదుసాయి, పాల్గొన్నారు.

మణుగులూరులో రెవెన్యూ సదస్సు

మండవల్లి: మండవల్లి మండలం మణుగులూరు, కొవ్వాడలంక గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. రైతుల రెవెన్యూ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం రూపొందించిన బహుత్తర కార్యక్రమని తహసీల్దార్ మధుసూధనరావు తెలిపారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ చేబోయిన ఆంజనేయులు, కార్యదర్శులు డి.వి.ప్రసాద్, ఫారెస్ట్ గార్డు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌లకు సన్మానం

ముదినేపల్లి : కైకలూరు, కలిదిండి వ్యవసాయ మార్కెట్ కమిటీల ఛైర్మన్లుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలి సారి ముదినేపల్లి మండల పరిషత్ సమావేశాలకు వచ్చిన సామర్ల శివకృష్ణ, వల్లభనేని శ్రీనివాసచౌదరి(నాని)లను శనివారం మండల పరిషత్ పాలకవర్గం ఘనంగా సత్కరించింది. ఎంపీపీ పోసిన కుమారి, జడ్పీటీసీ సభ్యురాలు భూపతి నాగకళ్యాణి, ఎంపీడీవో మణికుమార్, వైస్ ఎంపీపీ చింతపల్లి మురళీమోహన్‌రావు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు వారిరువురిని సత్కరించారు. మాజీ ఎంపీపీ వీరమల్లు నరసింహారావు కూడా ఏఎంసీ ఛైర్మన్‌లను ప్రత్యేకంగా సత్కరించారు.



కైకలూరు, కలిదిండి వ్యవసాయ మార్కెట్ కమిటీల ఛైర్మన్‌లను సన్మానిస్తున్న ఎంపీపీ కుమారి, మాజీ ఎంపీపీ నరసింహారావు



ఇంటి పన్నులు వేసేందుకు గృహ సముదాయాలకు కొలతలు వేస్తున్న గుడివాడ డీఎల్‌పీవో విక్టర్

విధిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

మండవల్లి: గ్రామాల్లో భవన, గృహ సముదాయాలకు ఇంటి పన్నులు ఖరారు చేసేందుకు వేసే కొలతల్లో ప్రభుత్వ నిబంధనలు విధిగా పాటించాలని గుడివాడ డీఎల్‌పీవో విక్టర్ ఆదేశించారు. మండవల్లి స్టేషన్ రోడ్డులో నమోదు చేస్తున్న కొలతల కార్యక్రమాన్ని శనివారం పరిశీలించారు. ఈకార్యక్రమంలో మండవల్లి ఈవో వెంకటేశ్వరరావు, వీవోపీఆర్డీ నగేష్ తదితరులు పాల్గొన్నారు.



అందుబాటులో సాంకేతిక పరిజ్ఞానం

● సీనియర్ ఫొటోగ్రాఫర్లకు సన్మానం

మధుర స్మృతులను పది కాలాల పాటు భద్రపరుచుకోవడానికి చిత్రాలే ప్రధాన ఆధారమని, ఒకప్పుడు కొంత వరకు అందుబాటులో ఉన్న ఫొటోగ్రఫీ ఇటీవల ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో అందరికీ అందుబాటులో ఉందని కైకలూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వి.రవికుమార్ అన్నారు. శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని కైకలూరు ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఫొటోగ్రాఫర్స్ సంఘ గౌరవ అధ్యక్షుడు అడవికృష్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫొటోగ్రాఫర్స్ పి.ఎస్.బోసు, జాషువాను సన్మానించారు. ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్యామ్‌బాబు, సుమంత్, టి.ఎన్.ఆచారి, సాగరబాబు, నటరాజ్, గంగరాజు, మనోహర్, రాంబాబు పాల్గొన్నారు. **- కైకలూరు**



పిల్లలకు యూనిఫాం అందజేస్తున్న దాతలు

అంగన్‌వాడీ పిల్లలకు మెరుగైన సదుపాయాలు కల్పించాలి

కైకలూరు: అంగన్‌వాడీ పిల్లలకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు దాతలు ముందుకురావాలని ఎంపీటీసీ సభ్యురాలు అడుసుమిల్లి రమాదేవి అన్నారు. శనివారం కైకలూరు మండలం రాచపట్నం, చింతలచెరువు గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు కైకలూరుకు చెందిన వ్యాపారవేత్తలు ఎస్.నారాయణరెడ్డి, గుర్రం శ్రీనివాసరావు, గుర్రం శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో వంటసామాగ్రి, కుర్చీలు విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడావుల రామలక్ష్మి, సీడీపీవో సీహెచ్ హేమలత, మాజీ సర్పంచ్ బోడావుల మంగారావు, అడుసుమిల్లి సంజీవరావు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

చేపల చెరువుల వేలం వాయిదా

పెదపారుపూడి : మండలంలోని దోసపాడు పంచాయతీ పరిధిలో ఉన్న చేపల చెరువులకు వేలంపాట శనివారం నిర్వహించినట్టు ఈవోపీఆర్డీ బొజ్జగాని శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసపాడు, తమలంపాడుల్లోని చేపల చెరువులకు వేలంపాట నిర్వహించగా పాటదారులెవరూ రాకపోవడంతో వేలంపాటను వాయిదా వేసినట్లు తెలిపారు. మరలా తిరిగి వేలంపాటను ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామన్నారు. మూడు సంవత్సరాలకు చెరువులను లీజుకు ఇవ్వడం జరుగుతుందని, పాటదారులు పాటకు హాజరై చెరువులను పాడుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మాయా సత్యనారాయణ, కార్యదర్శి పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

సిబ్బంది కొరతతో ఇబ్బందులు పడుతున్న రోగులు


శిథిలావస్థలో వైద్యశాల


ఫ్లోరింగ్ పగిలిపోయి అధ్వానంగా వైద్యశాల


బారులు తీరిన రోగులు

మొవ్వ (కూచిపూడి): రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేడు పూర్తిగా శిథిలావస్థకు చేరింది. దీనికితోడు సిబ్బంది కొరత. 24 గంటల ప్రసూతి కేంద్రంగా ఉన్న వైద్యశాలలో మహిళా డాక్టర్ డిప్యూటేషన్‌పై వెళ్లటంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైద్యశాల గోడలు పగులిచ్చి, శ్లాబు పెచ్చులూడి పోయి ఫ్లోరింగ్ పూర్తిగా పగిలిపోయి కొద్దిపాటి వర్షానికే వైద్యశాల ఆవరణ వర్షపు నీటితో నిండిపోతోంది. దీంతో రోగాల మాట అటుంచి కొత్తరోగాలు వస్తాయేమోనని రైతులు భయపడుతున్నారు.

వైద్యశాలలో రోజుకు 150 మంది రోగులు వైద్యసేవలు పొందుతున్నారు. ఉన్న ఒక్క మహిళా డాక్టర్ డిప్యూటేషన్‌పై బంటుమిల్లి వెళ్లటం, ఇద్దరు స్టాఫ్ నర్సులు, ఫార్మాశిస్టు ఖాళీ ఉండటం, పలువురు హెల్త్ అసిస్టెంట్లు డిప్యూటేషన్‌పై వెళ్లడంతో జ్వరాలు తీవ్రంగా ఉన్న ఈ రోజుల్లో ప్రతీరోజు రక్తపరీక్షలు నిర్వహించి తదనుగుణంగా వైద్య సేవలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. ల్యాబ్ టెక్నిషియన్ పూర్తిస్థాయిలో లేకపోవటంతో కేవలం మంగళ, గురు, శనివారాల్లోనే రక్తపరీక్షలు చేస్తుంటారు.

శిథిలావస్థకు చేరిన భవనం దుస్థితిపై, రోగులు పడుతున్న ఇబ్బందులపై ఈ ప్రాంత ప్రజలు అనేక పర్యాయాలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా, శిథిలమైన భవనాన్ని తొలగించి ఆరు పడకల వైద్యశాలగా ఆధునికీకరించనున్నట్లు అధికారులు సంవత్సరకాలంగా చెబుతూ వచ్చారని తెలిపారు. నూతన భవనం మాట అటుంచి రోగుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కనీసం మరమ్మతులు చేయించి సిబ్బందిని నియమించాల్సిందిగా ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

పమిడిముక్కల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 150 మంది వరకు వివిధ యూనిట్లను పెట్టుకొనేందుకు దరఖాస్తులు అందజేశారని ఎంపీడీవో తుంగల స్వర్ణలత తెలిపారు. గొర్రెలు, గేదెల పెంపకం, పచ్చళ్ల అమ్మకం, ఆటోలు కోసం ధరఖాస్తులు వచ్చాయన్నారు. కపిలేశ్వరపురం, మేడూరు బ్యాంకుల పరిధిలోని లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు జరిగాయని తెలిపారు.

పాములలంక రహదారులపై మట్టి తొలగింపు

మండలంలోని పాములలంకలో శనివారం పారిశుధ్య చర్యలు ముమ్మరం చేశారు. గ్రామంలో జ్వరాలు రావడంతో గ్రామపంచాయతీ అన్ని రహదారులను శుభ్రం చేస్తోంది. సిమెంటు రోడ్లపై మట్టిని జేసీబీతో తీసి ట్రాక్టర్ల ద్వారా డొంకల్లోకి తోలుతున్నారు. వర్షం వస్తే సిమెంటు రోడ్లు బురదగా తయారై అపరిశుభ్రతగా ఉండటంతో మట్టిని తొలగిస్తున్నట్టు కార్యదర్శి అశోక్ తెలిపారు. అలాగే అన్ని గృహాలలో దోమల నివారణ మందుని స్ప్రే చేయించామని తెలిపారు. **- పాములలంక(తోట్లవల్లూరు)**



నిరంతరం శ్రమిస్తే ఫొటోగ్రఫీలో రాణింపు

ఘనంగా అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం


సీనియర్ ఫొటో గ్రాఫర్ సముద్రయ్యను సత్కరించిన మండల అసోసియేషన్


పామరులో లూయిస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఫొటో, వీడియోగ్రాఫర్లు

వీరంకిలాకు (పమిడిముక్కల): ఫొటోగ్రఫీలో రాణించేందుకు నిరంతరం శ్రమపడాలని, మారిన సాంకేతిక పరిజ్ఞానాన్ని యువ ఫొటోగ్రాఫర్లు అలవర్చుకోవాలని సీనియర్ ఫొటోగ్రాఫర్ చండిక సముద్రయ్య తెలిపారు. ప్రపంచ ఫొటో గ్రాఫర్స్‌డే సందర్భంగా వీరంకిలాకులో మండల ఫొటోగ్రాఫర్లు బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫొటోగ్రాఫర్ చండిక సముద్రయ్యను ఇవటూరి సురేష్, వెంకట రామకృష్ణ, బొల్లా రవిలు శాలువాకప్పి, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత చండిక సముద్రయ్య గతంలో ఫొటోగ్రాఫర్ల స్థితిగతులు, పడిన ఇబ్బందులను వివరించారు. ఫొటోగ్రఫీలో రాణించేందుకు పాటించాల్సిన పద్ధతుల గురించి వివరించారు. కార్యక్రమంలో మండలంలోని పలువురు ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

● **పామర్రు :** అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం స్థానిక పుట్లమ్మ సత్రంలో పామర్రు మండలం ఫొటో, వీడియోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కెమెరా ఆవిష్కర్త లూయిస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సంఘ నాయకులు మాట్లాడుతూ ఫొటో మంచి జ్ఞాపకమన్నారు. ఫొటో, వీడియోగ్రాఫర్లు క్రమశిక్షణతో మెలిగి, ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం ఇళ్లస్థలాలు, రుణాలు ఇచ్చి తమను ఆదుకోవాలని కోరారు. సంఘ గౌరవాధ్యక్షుడు నూతలపాటి రామమోహనరావు, నాయకులు బందెల జయరాజ్, నూతలపాటి త్రివిక్రమరావు, నాగరాజు, రాజ్‌కుమార్, చంద్రశేఖర్, రంగారావు పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలి

పెదపారుపూడి : గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని ఈవోపీఆర్డీ బొజ్జగాని శ్రీనివాసరావు కార్యదర్శులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలకు రోడ్లపై వర్షపు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైనేజీల్లో వర్షపునీరు పారేలా మురుగును ఎప్పటికప్పుడు తొలగించుకోవాలన్నారు. మంచినీటి ట్యాంక్‌ను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకొని స్వచ్ఛమైన తాగు నీటిని గ్రామస్థులకు అందించాలన్నారు. గ్రామాల్లో దోమలు వృద్ధి చెందకుండా దోమల మందును పిచికారి చేయించాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు నరసింహారావు, పిచ్చియ్య, పూర్ణచంద్రరావు, రాధిక, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం నేడు

పాములలంక(తోట్లవల్లూరు) : పాములలంకలో జ్వరాల బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆదివారం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు సర్పంచ్ పాముల శ్రీనివాసరావు చెప్పారు. జ్వరాలు అదుపులోకి రాకుండా మరింతగా పెరుగుతుండటంతో ఎన్టీఆర్ ట్రస్ట్ వైద్యులను తీసుకు వస్తున్నామని, జ్వరాలు సోకిన బాధితులందరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.

టైఫాయిడ్ వ్యాక్సినేషన్ క్యాంపు

తోట్లవల్లూరు : తోట్లవల్లూరు లయన్స్ క్లబ్‌లో శనివారం టైఫాయిడ్ వ్యాక్సినేషన్ క్యాంపు నిర్వహించారు. లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ ప్రైవేటు ఆస్పత్రుల్లో రూ 500లకు చేస్తారని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా లభ్యం కాదని, అందుచేత డైరెక్టుగా కంపెనీ ధర రూ 100లకు వ్యాక్సినేషన్‌ను చేస్తున్నామని అన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పిట్టు వెంకటేశ్వరరావు, ఆళ్ళ వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

బెల్టుషాపు రహిత గ్రామాలపై అవగాహన ర్యాలీ


ర్యాలీలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు

మొవ్వ (కూచిపూడి): మొవ్వ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 'బెల్టుషాపు రహిత గ్రామాలు' అంశంపై శనివారం కోసూరులో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై లక్ష్మీ మాట్లాడుతూ బెల్టుషాపు రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని, మద్యం, సారావల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగిఉండాలని తెలిపారు. గ్రామసర్పంచ్ చిందా నాగేశ్వర రాజు, జడ్పీ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలి

తోట్లవల్లూరు : పాఠశాలలను పరిశుభ్రమైన వాతావరణంలో ఉంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంఈవో వెంకటేశ్వరరావు అన్నారు. తోట్లవల్లూరులో మండల పరిషత్ ఉర్దూ పాఠశాలలో శనివారం స్వచ్ఛకృష్ణ-సుందర పాఠశాల కార్యక్రమం నిర్వహించారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. పిల్లవాడిని పాఠశాలకు పంపితే సరిపోదని, ఇంటికి వచ్చాక శ్రద్ధ తీసుకుంటేనే ఫలితం ఉంటుందని ఎంఈవో అన్నారు. హెచ్‌ఎం. ఎం.ముతహర్ ఆలీ, ఎస్ఎంసీ ఛైర్మన్ హుస్సేన్‌బేగ్, సభ్యుడు వి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


మాట్లాడు తున్న ఎంఈవో వెంకటేశ్వర రావు

పామర్రులో సినిమాలు

శివరామ: జయ జానకిరామ
గగన్‌మహల్: పటేల్ ఎన్ఐఆర్ నేనే మంత్రి

గ్యాస్ సమాచారం

శ్రీ ప్రియ ఇండేన్, పామర్రు
ఏరోజుకారోజు, ఫోన్:254333
సెల్ నెం. 98488 24365

పామర్రు రైతుబజారు ధరలు

టమాట 40.00, వంగ 26.00, బెండ 16.00, పచ్చిమిర్చి 21.00, కాకర 12.00, బీర 14.00, కాలిఫ్లవర్ 10/12.00, క్యాబేజి 20.00, క్యారెట్ 45.00, దొండ 22.00, బంగాళాదుంప 14.00, ఉల్లిపాయలు 20.00, గోరుచిక్కుళ్ళు 20.00, దోస 14.00, సొర 10/8.00, పొట్ల 12/10.00, అరటి 8/7.00, చిక్కుళ్ల హైబ్రిడ్ 22.00, చామదుంప 27.00, మునగ 6/5, కంద 25.00, బీట్‌రూట్ 25.00, కీర దోస 20.00, బీన్స్ 48.00, కాప్సికం 48.00, నిమ్మకాయలు (12)12/10.00, కొత్తి మీర 10/5, పొదీన 8/4, ముల్లంగి 6.00, చిలకడదుంప 17.00.

పాస్టర్లకు పెన్షన్ ఇవ్వాలి

పామర్రు : వృద్ధులైన పాస్టర్లకు పెన్షన్ ఇవ్వాలని పాస్టర్స్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సాల్మన్ కొల్లాబత్తుల ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక చాట్లవానిపురం విజన్ లైఫ్ సెంటర్లో జి. కృపాసాగర్ అధ్యక్షతన సంఘం సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. పాస్టర్లు భగవంతుని సేవతోపాటు సమాజ సేవలో పాల్గొని అనాథలకు, అభాగ్యులకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ జార్జి వర్గీస్, సెక్రటరీ కె. ఎబినేజర్, జాయింట్ సెక్రటరీ టి. పీటర్ సాల్మన్, ట్రెజరర్ టి. షాలేంరాజు, సభ్యులు కె. సురేష్, జె. భూషణం, ఎ. ఆదాంబాబు, పి. ప్రకాశరావు పాల్గొన్నారు.

చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్దటం ప్రభుత్వ లక్ష్యం

పంచాయతీరాజ్ జాయింట్ కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం

కూచిపూడి : చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్దటం ప్రభుత్వ లక్ష్యమని పంచాయతీరాజ్ జాయింట్ కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. మొవ్వలో శనివారం ఏర్పాటు చేసిన ఘన, వ్యర్థాల యాజమాన్యం నిర్వహణపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతీ గ్రామపంచాయతీలో ఘన, వ్యర్థ నిర్వహణ కేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. జనాభా ప్రాతిపదికన నాలుగు స్థాయిలో నిర్మించే ఈ కేంద్రాలకు నాలుగు లక్షల నుంచి 10 లక్షల వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు సమకూర్చనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 13 వేల గ్రామాల్లో ఈ కేంద్రాలు నెలకొల్పేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 400 యూనిట్లు వివిధ దశల్లో ఉన్నట్లు తెలిపారు. ఈ కేంద్రాల నిర్వహణ వల్ల గ్రామాలు పరిశుభ్రంగా ఉండటంతోపాటు పంచాయతీలకు ఆదాయం సమకూరుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీ హేమంతకుమారి, ఎమ్డీవో వి.ఆనందరావు, ఏపీవో రామ్మోహనరావు, రీసోర్స్ పర్సన్ మార్కండేశ్వరరావు, టెక్నికల్ కో-ఆర్డినేటర్ కృష్ణవేణి, ఇన్‌చార్జ్ ఈవోఆర్డీ రామ్మోహనరావు, పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ గృహాలు మంజూరు

తోట్లవల్లూరు : మండలంలో 2017-18 సంవత్సరానికి సంబంధించి 157 గృహాలు మంజూరయ్యాయని మండల హౌసింగ్ ఏఈ శివప్రసాద్ శనివారం చెప్పారు. లబ్ధిదారు జాబితా అన్ని గ్రామాలకు పంపిస్తున్నామని అన్నారు. లబ్ధిదారులు తమను సంప్రదించి గృహాల నిర్మాణం చేపట్టాలని అన్నారు. మండలానికి ఇంతకుముందు ఎన్టీఆర్ 214 గృహాలు మంజూరుకాగా 183 గృహాల నిర్మాణం మొదలయిందని చెప్పారు. అలాగే పీఎంఎవై పథకం కింద 243 గృహాలు మంజూరు కాగా 38 మంది మాత్రమే నిర్మాణ పనులు చేపట్టారని అన్నారు. లబ్ధిదారులందరు గృహాల నిర్మాణం చేపట్టాలని కోరారు. బిల్లులు రానివారు ఉంటే తమను సంప్రదించాలన్నారు.

శ్రీరంగపురంలో గ్రామసభ

శ్రీరంగపురంలో శనివారం జరిగిన మీఇంటికి-మీభూమి కార్యక్రమంలో 13 అర్జీలు రైతులు అధికారులకు అందజేశారు. వీటిలో సర్వే కోసం-1, కొత్త ఆధార్‌కార్డు కోసం-1, అడంగల్‌లో పేరు మార్పుకోసం 11 అర్జీలు వచ్చినట్టు ఆర్ఐ పద్మప్రియ తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో సిహెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. - **శ్రీరంగపురం (పమిడిముక్కల)**



అవుట్‌లెట్ చాంబర్ల నిర్మాణంలో లెవెల్స్ పాటించాలి

సీఈ వెంకటేశ్వరరావు

పామర్రు : భూగర్భ డ్రయినేజి అవుట్‌లెట్ చాంబర్ల నిర్మాణంలో లెవెల్స్ సక్రమంగా పాటించాలని పంచాయతీ రాజ్ సీఈ ఆర్. వెంకటేశ్వరరావు సూచించారు. నిమ్మకూరులో రూ. 2.5 కోట్ల వ్యయంతో జరుగుతున్న భూగర్భ డ్రయినేజి పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులు జరుగుతున్న ఎస్సీ కాలనీను సందర్శించారు. భూగర్భ పైపులు ఏర్పాటు చేసిన విస్తీర్ణాన్నంతటిని సమగ్రంగా పరిశీలించారు. పంచాయతీరాజ్ జిల్లా, స్థానిక అధికార్లతో పనులపై చర్చించారు. పైపుల ఏర్పాటు లెవెల్స్ సక్రమంగా ఉండాలని, పైపుల ఏర్పాటులో నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. ఇన్‌స్పెక్షన్ చాంబర్స్, అవుట్ లెట్ చాంబర్ల ఏర్పాటు ప్రదేశాలను పరిశీలించారు. కొత్త నిమ్మకూరు, పాత నిమ్మకూరులలో రహదార్ల పక్కన డ్రయినేజి ఏర్పాటు పనుల మార్కింగ్‌లను తనిఖీ చేసి, అధికారులకు, నిర్మాణ సంస్థ ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. అవుట్‌లెట్‌ల ఏర్పాటులో జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. నివాసగృహాల వద్దకు వెళ్లి అక్కడనుంచి ఏర్పాటుచేయబోయే పైపులను పరిశీలించారు. పనుల జరుగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. కొత్తనిమ్మకూరు, పాత నిమ్మకూరు, ఎస్సీ కాలనీలను మూడు జోన్లుగా విభజించి పనులు నిర్వహిస్తున్నట్లు పీఆర్ ఇన్‌చార్జి ఎస్ఈ పి. అశోక్‌కుమార్, డీఈ గొట్టాపు రఘురామ్‌లు వివరించారు. 10.3 కిలోమీటర్ల పొడవునా డ్రయినేజి ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎస్ఎన్ పీవీసీ పైపులు సబ్‌లైన్లకు 160 మిల్లీమీటర్లు, మెయిన్‌లైన్లకు 200 మిల్లీమీటర్లు, గృహాలలోంచి డ్రయిన్‌లో నీరు కలిపేందుకు 110 మిల్లీమీటర్లు డయా పైపులను వాడుతున్నామన్నారు. పాత నిమ్మకూరులో 2, కొత్త నిమ్మకూరులో 5, ఎస్సీ కాలనీలో 1 అవుట్‌లెట్‌లను ఏర్పాటు చేస్తున్నామని, తొలుత పనులు ఎస్సీ కాలనీలో ప్రారంభించామన్నారు.

కార్యక్రమంలో ఏఈఈ బి. రామా రావు, సర్పంచ్ జంపాని వెంకటేశ్వరరావు, తెలుగు దేశం మండలాధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, ఉపసర్పంచ్ నందమూరి శివరామకృష్ణ, భీమవరపు వెంకటాద్రి, రాజేష్, కార్యదర్శి మురళీకృష్ణ, నందమూరి జయకృష్ణప్రసాద్, అనగాని మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



నిమ్మకూరులో భూగర్భ డ్రయినేజి పనులు పరిశీలిస్తున్న సీఈ వెంకటేశ్వరరావు

రైతుల వద్దకే రెవెన్యూ సేవలు

● తహసీల్దార్ పద్మాకుమారి

పామర్రు : రైతు సమస్యల పరిష్కారానికి రెవెన్యూ శాఖ రైతుల వద్దకే వస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎం. పద్మాకుమారి అన్నారు. రైతు సేవలో రెవెన్యూ శాఖలో భాగంగా మీ ఇంటికి మీ భూమి 3వ విడత కార్యక్రమం ఉరుటూరులో శనివారం జరిగింది. సభలో ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు రెండు విడతలు జరిగిన ఈ కార్యక్రమంలో భూములకు సంబంధించి అనేక సమస్యలు పరిష్కారం అయ్యాయన్నారు. తొలి విడతల్లో వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించడంతో రైతులకు ఈ కార్యక్రమం ఉపయోగపడిందన్నారు. రెవెన్యూ శాఖ రైతుల వద్దకే వచ్చిందని, సమస్యల పరిష్కారానికి సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుల భూములకు సంబంధించి అడంగళ్లలో తేడాలుంటే సరైన ఆధారాలు చూపి సరి చేయించుకోవాలన్నారు. కొందరు రైతులనుంచి అభ్యంతరాలు స్వీకరించారు. పాస్‌బుక్ కమ్ టైటిల్ డీడ్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బి. ధనలక్ష్మి, ఆర్ఐ ఆనంద్‌కుమార్, వీఆర్వోలు ఎల్. మీనా, కానుకొల్లు రామారావు, ఎస్. శ్రీనివాసరావు, సిహెచ్. పద్మావతి, ఎం. బేబిసరోజిని, కె. సురేష్, కె.సాయిబాబు, రాంబాబు, ఎస్. శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



పాస్‌బుక్ అందజేస్తున్న తహసీల్దార్ పద్మాకుమారి

సాలిడ్ వేస్ట్ షెడ్ నిర్మాణం పూర్తి చేయాలి

● జిల్లా కో ఆర్డినేటర్ రామనాథం



నిర్మాణాన్ని పరిశీలిస్తున్న జిల్లా కో ఆర్డినేటర్ రామనాథం

పామర్రు : సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్ నిర్మాణం సత్వరమే పూర్తి చేయాలని మేనేజ్‌మెంట్ జిల్లా కో ఆర్డినేటర్ జె. రామనాథం అన్నారు. నిమ్మకూరులో రూ. 3.70 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్ నిర్మాణాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణం సత్వరమే పూర్తిచేసి, పంచాయితీకి అందుబాటులోకి తేవాలన్నారు. గ్రామంలో తడి, పొడి చెత్త వేరుచేసి, చెత్తనుంచి వర్మి కంపోస్టు ద్వారా పంచాయతీకు ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్నారు. పంచాయతీరాజ్ కమిషనర్ రామాంజనేయులు ఆదేశానుసారం గ్రామాన్ని సందర్శించానన్నారు. నిర్మాణంపై ఆయనకు నివేదిక ఇస్తానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జంపాని వెంకటేశ్వరరావు, టీడీపీ మండలాధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, ఉపసర్పంచ్ నందమూరి శివరామకృష్ణ, భీమవరపు వెంకటాద్రి, రాజేష్, కార్యదర్శి మురళీకృష్ణ, నందమూరి జయకృష్ణప్రసాద్, అనగాని మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

What are the total marks scored...

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What value should come in place of the question mark (?) in the following questions?

1. $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
(1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 81

2. $4\frac{1}{2}+\left(1\div 2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
(1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$
(5) None of these

3. $\left[(441)^{\frac{1}{2}}\times 207\times(343)^{\frac{1}{3}}\right]\div\left[(14)^2\times(529)^{\frac{1}{2}}\right]=?$
(1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50

4. –676.76 + 1237 + 897.34 – ? = 1294.25
(1) 168.2 (2) 164.2 (3) 154.2 (4) 164.8
(5) None of these

5. $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6+36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}=?$
(1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170

Direction (6-10): Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student→ Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Marketing (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Priti	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Priti in all the six subjects together?
(1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these

7. What is the average marks scored in Reasoning by all the students?
(1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these

8. Marks scored by Kumkum in Computer is **approximately** what percentage of marks scored by Alka in English?
(1) 42% (2) 41% (3) 40% (4) 39%
(5) None of these

9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Priti in Reasoning and Alka in Math?
(1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these

10. What is the aggregate **approx** percentage of Poonam considering all the six subjects?
(1) 47% (2) 54% (3) 57% (4) 50%
(5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
(1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33

12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
(1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5

13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
(1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25

14. 19 35 89 217 ? 899
(1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467

15. 19 29 47 77 125 ?
(1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 225

16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
(1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these

17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
(1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
(4) 66 cm/s (5) 44 cm/s

18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
(1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :

1. (3) $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
$\Rightarrow \frac{66\times\sqrt{?}}{78}=11$
$\Rightarrow \sqrt{?}=\frac{78\times11}{66}=13$
$\therefore\ ?=169$

2. (1) $4\frac{1}{2}+\left(1\div 2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
$=\frac{9}{2}+\left(1\times\frac{9}{26}\right)-\frac{40}{13}$
$=\frac{9}{2}+\frac{9}{26}-\frac{40}{13}$
$=\frac{117+9-80}{26}$
$=\frac{46}{26}=\frac{23}{13}$

3. (2) $\left[(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right]\div\left[(14)^2\times(529)^{\frac{1}{2}}\right]$
$=(21\times207\times7)\div(196\times23)$
$=\frac{21\times207\times7}{196\times23}=6.75$

4. (5) –676.76 + 1237 + 897.34 – ? = 1294.25
⇒ 1457.58 – ? = 1294.25
⇒ ? = 1457.58 – 1294.25
= 163.33

5. (4) $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6+36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$
$=\frac{(110+64+16)^2}{100}+375+544$
$=\frac{36100}{100}+919$
$=919+361=1280$

(6-10) :

6. (3) Required total
$=150\times\frac{70}{100}+120\times\frac{50}{100}+50\times\frac{56}{100}+50\times\frac{58}{100}+100\times\frac{57}{100}+200\times\frac{54.5}{100}$
= 105 + 60 + 28 + 29 + 57 + 109
= 388

7. (4) Required average
$=\frac{50}{5\times100}\times(52+56+70+64+48)$
$=\frac{1}{10}\times290$
= 29

8. (2) Required percentage (%)
$=\left[\frac{50\times\frac{54}{100}}{120\times\frac{55}{100}}\times100\right]\%$
$=\left(\frac{27}{66}\times100\right)\%$
= 40.90% ≈ 41%

9. (5) Required difference
$=\left(50\times\frac{52}{100}+200\times\frac{57}{100}\right)-\left(50\times\frac{56}{100}+150\times\frac{48}{100}\right)$
= (26 + 114) – (28 + 72)
= 140 – 100 = 40

10. (4) Total marks obtained by Poonam
$=150\times\frac{56}{100}+120\times\frac{40}{100}+50\times\frac{48}{100}+50\times\frac{46}{100}+100\times\frac{53}{100}+200\times\frac{52.5}{100}$
= 84 + 48 + 24 + 23 + 53 + 105
= 337
∴ Required % $=\left(\frac{337}{670}\times100\right)\%$
= 50.29 %
≈ 50%

(11-15) :

11. (2) The number series is as follows
3 × 2 + 5 = 11
11 × 3 – 6 = **27**
27 × 4 + 7 = 115
115 × 5 – 8 = 567
567 × 6 + 9 = 3411

12. (4) The number series is as follows:
326.34375 ÷ 1.5 + 1.5 = 219.0625
219.0625 ÷ 2.5 + 2.5 = 90.125
90.125 ÷ 3.5 + 3.5 = 29.25
29.25 ÷ 4.5 + 4.5 = 11
11 ÷ 5.5 + 5.5 = **7.5**

13. (4) The number series is as follows
5 × 4 + 3 = 23
7 × 3 + 3 = 24
9 × 2 + 3 = **21**
11 × 1 + 3 = 14


14. (5) The number series is as follows :
$19+2\times2^3=35$
$35+2\times3^3=89$
$89+2\times4^3=217$
$217+2\times5^3=$ **467**
$467+2\times6^3=899$

15. (3) The number series is as follows:
19 29 47 77 125 **200**
+10 +18 +30 +48 +75
+8 +12 +18 +27
×1.5 ×1.5 ×1.5

16. (1) Let the no. of filler pipe = x
∴ No. of empty pipe = $8-x$
ATQ, $\frac{8-x}{6}-\frac{x}{8}=\frac{1}{6}$
$\Rightarrow \frac{4(8-x)-3x}{24}=\frac{1}{6}$
$\Rightarrow 32-4x-3x=4$
$\Rightarrow 7x=28$
$\Rightarrow x=4$

17. (4) Let the speed of smaller wheel = x cm/s
In 10 sec, it will cover $10x$ cm.
∴ Distance covered by the smaller wheel in one revolution
$=2\times\frac{22}{7}\times3.5=22$ cm
∴ No. of revolutions made by smaller wheel in 10 sec
$=\frac{10x}{22}=\frac{5x}{11}$ .... (i)
Distance covered by bigger wheel in 10 sec = $(1980-10x)$ cm
∴ No. of revolutions made by bigger wheel in 10 sec = $\frac{1980-10x}{44}$ ....(ii)
ATQ,
$\frac{5x}{11}=\frac{1980-10x}{44}$
$\Rightarrow 20x+10x=1980$
$\Rightarrow 30x=1980$
$\Rightarrow x=\frac{1980}{30}=66$ cm/sec.

18. (3)



Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 27
హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ ఖాళీలు: 20
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్‌డి/ హెచ్‌ఆర్‌ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ ఖాళీలు: 5
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ ఖాళీలు: 2
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)
ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్/ రోల్ నెం వచ్చిన తరవాతనే ఓఎన్‌జిసికి అప్లయ్ చేసుకోవాలి
యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
యుజిసి నెట్ 2017 : నవంబరు 5
యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in
ఓఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి
ఓఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
ఓఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో
వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్‌ఎఫ్‌ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్‌ఎఫ్‌ఎల్)- **మేనేజ్‌మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 36**
విభాగాలవారీ ఖాళీలు: హెచ్‌ఆర్ 12, మార్కెటింగ్ 24
వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు
అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబిఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబిఏ/ పీజీడిబిఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న
పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు
దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్/ దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6
వెబ్‌సైట్: www.nationalfertilizers.com

అడ్మిషన్స్

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు)- కింది **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా/ కన్జ్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్) **అర్హత:** డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in

లక్ష్మీనగర్ కాలనీలో వైద్య శిబిరం

గుడివాడ రూరల్: గుడివాడ రూరల్ మండలం మల్లాయిపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న లక్ష్మీనగర్ కాలనీలో శనివారం వైద్య సిబ్బంది వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మల్లాయిపాలెం పంచాయతీ పరిధిలో వైరల్ ఫీవర్ ఉన్న దృష్ట్యా మల్లాయిపాలెం పరిధిలో లక్ష్మీనగర్ కాలనీలో నిర్వహించారు. ఈ క్యాంప్‌లో 45 మంది రోగులు చూపించుకోగా కొంతమందికి వైరల్ ఫీవర్ ఉన్నట్టు గుర్తించారు. డాక్టర్ వరప్రసాదరావు మాట్లాడుతూ ఈ క్యాంపును వైరల్ ఫీవర్ తగ్గే వరకు కొనసాగిస్తామన్నారు. మండలంలో అక్కడక్కడా వైద్య శిబిరాలు నిర్వహించి వైరల్ ఫీవర్‌లు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకుంటామని, నివారణకు అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. ఎంపీడీవో కె . జ్యోతి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు మల్లాయిపాలెంను సందర్శించారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీడీవో కె. జ్యోతి

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

గుడివాడ రూరల్: ఆరోగ్యవంతమైన సమాజం కావాలంటే పప్పుదినుసులు, చిరుధాన్యాలు, ప్రకృతి ప్రసాదించిన ఫలాలు ఎక్కువగా తీసుకోవాలని ఎంపీడీవో కె. జ్యోతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆరోగ్యజ్యోతి చిరుధాన్యాలపై రెండవ రోజు శిక్షణా కార్యక్రమానికి శనివారం ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సీడీపీవో ఎం. సముద్రవేణి మాట్లాడుతూ గుడివాడ మండలంలో 100 మంది కార్యకర్తలను ఎంపిక చేశామని, వారు ప్రతి గ్రామ వార్డులోకి వెళ్ళి చిరు ధాన్యాలను ఏఏ రూపాలలో తీసుకోవాలి తదితర విషయాలపై వివరించి ఆరోగ్య సూత్రాలు తెలియజేస్తారన్నారు.. ఎంవీలో గంటా చిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రుగ్మతలను తగ్గించుకోవడానికి తాజా కూరగాయలు, తాజా ఫలాలు చక్కటి చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కంపెనీ సెక్రెటరీ కోర్సుకు మంచి డిమాండ్



సదస్సులో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్

గుడివాడ (రాజేంద్రనగర్): కంపెనీ సెక్రెటరీ కోర్సుకు మంచి డిమాండ్ ఉందని ఏఎన్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శంకర్ అన్నారు. స్థానిక ఏఎన్‌ఆర్ కళాశాల యూజీ సెమినార్ హాల్‌లో కంపెనీ సెక్రెటరీ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో కంపెనీ సెక్రెటరీ కోర్సుపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కంపెనీ తప్పనిసరిగా సెక్రెటరీని నియమించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కోర్సు నిపుణుడు ఆర్. మణికిరణ్ మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా ఉద్యోగస్తులు, విద్యార్థులు ఎవరైనా ఈ కోర్సు నేర్చుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

ఎల్ఆర్ మేళాను విజయవంతం చేయండి

గుడివాడ టౌన్: రోడ్డు భద్రత దృష్ట్యా ఆటో లైసెన్స్ లేని ఆటోడ్రైవర్ల కోసం ఈ నెల 21వ తేదీ రాజేంద్రనగర్‌లోని ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో ఎల్ఆర్ మేళా నిర్వహిస్తున్నట్టు రవాణా శాఖ అధికారి సురేష్ శనివారం తెలిపారు. లైసెన్స్ లేకుండా ఆటోలు నడుపుతున్న డ్రైవర్లు పట్టుబడితే ఆటో సీజ్‌చేసి జరిమానాతోపాటు మూడు రోజులు జైలు శిక్ష విధిస్తామన్నారు. ఈ క్రమంలో నిరుద్యోగ సమస్య వల్ల ఆటోలు నడిపి జీవిస్తున్న డ్రైవర్లకు రవాణా శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఎల్.ఆర్. మేళ నిర్వహిస్తున్నామన్నారు. ఆటో డ్రైవర్‌లకు నాన్ ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. 8వ తరగతి పాసై ఉండాలని, చదువు సర్టిఫికెట్ లేకపోతే రూ. 10 స్టాంప్‌మీద సెల్ఫ్ డిక్లరేషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని, ఆధార్‌కార్డు, మూడు పాస్‌పోర్టు ఫోటోలు, ఫారం నెం-ఎ లో వైద్యులు ధ్రువీకరించిన ఫిజికల్ సర్టిఫికెట్ తీసుకు రావాలన్నారు. అదే విధంగా ఒక ఏడాది ఆటో నడిపిన అనుభవం ఉన్న వారికి లైసెన్స్‌తోపాటు ఎల్ఎల్ఆర్ ఇస్తామన్నారు.

స్థలాల పంపిణీకి మెరక మెలిక

● పోలుకొండలో పేదల కోసం 2007లో స్థలం కొనుగోలు ● మెరక సమస్యతో నిలిచిన పంపిణీ ● చుట్టూ చేపల చెరువులతో నీట మునిగిన స్థలం

నందివాడ: మండలంలోని పోలుకొండ గ్రామంలో ఇళ్ళ స్థలాల పంపిణీ ఎప్పుడు జరుగుతుందా అని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. దశాబ్దం క్రితం స్థలాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం భూమిని సేకరించినా మెరక చేయలేదు. స్థలాలు పంపిణీ చేయకపోవడంతో భూమిలేని నిరుపేదలు అద్దె ఇళల్లో, కాలువగట్టు కరకట్టలపై నివాసం ఉండవలసిన దుస్థితి నెలకొంది.

పోలుకొండ గ్రామంలో నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు పంపిణీ చేసేందుకుగాను ప్రభుత్వం ఎకరానికి రూ. 5 లక్షలు వెచ్చించి ఐదు ఎకరాలను 2007లో కొనుగోలు చేసింది. భూమిని మెరక చేసే బాధ్యతను గృహ నిర్మాణ శాఖ అధికారులకు అప్పచెప్పారు. అప్పటినుంచి ఇప్పటి వరకు స్థలాలను మెరక చేసిన పాపాన పోలేదు. స్థలాలను ఆనుకొని ఉన్న పొలాలను గుడ్డిగా రెవెన్యూ అధికారులు చేపల చెరువులు తవ్వేందుకు అనుమతులు ఇచ్చేశారు. స్థలాల చుట్టూ చేపల చెరువులు తవ్వేయడంతో స్థలాలు కేటాయించిన భూమి చేపల చెరువు ఊటకు తటాకంలా మారింది. వర్షాలకు స్థలాల్లో భారీగా నీరు చేరడంతో పెద్ద చెరువునే తలపిస్తోంది. మెరక చేసే బాధ్యతలను తీసుకున్న గృహనిర్మాణ శాఖ అధికారులు స్థలాల



చెరువులా మారిన ఇళ్ళ స్థలాల భూమి

వైపు కన్నెత్తి చూడడం లేదు. ఊరు చుట్టూ పొలాలు పూర్తిగా చెరువులుగా మారడంతో గ్రామంలో ఇళ్ళ స్థలాలు కరువయ్యాయి. ముఖ్యంగా ఎస్సీ కాలనీలో పరిస్థితి దయనీయంగా ఉంది. ఒక్కొక్క గృహంలో నలుగైదురు కాపురాలు ఉండవలసిన పరిస్థితి తలెత్తింది. చంద్రయ్య డ్రైన్‌కరకట్టపైన నివాసం ఉందామనుకుంటే చాలా మంది ఇప్పటికే కరకట్టలపై నివాసం ఉంటున్నారు. నేతలు మారినా, ప్రభుత్వాలు మారినా ఇళ్ళ స్థలాల సమస్య మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడ మాదిరిగానే ఉంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతస్థాయి అధికారులు స్పందించి స్థలాలను మెరక చేయించి నిరుపేదలకు పంపిణీ చేయాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు.

ఈ ఏడాది మెరక చేస్తాం

శ్రీనివాస్‌నాయక్, తహసీల్దార్

స్థలాల మెరక పనులు జాతీయ, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేయాల్సి ఉంది. గృహనిర్మాణ, డ్వామా అధికారులు మెరక పనులను చేయించాలి. మెరక పనులు ఈ ఏడాది చేయిస్తాం.

ఒకే ఇంట్లో నాలుగైదు కుటుంబాలు



ఎస్సీ కాలనీలో ఒక్కొక్క ఇంట్లో నాలుగైదు కుటుంబాలు వారు ఉంటున్నారు. ఇరుకు ఇరుకుగా ఉండాల్సి వస్తోంది. కొందామన్నా స్థలాలు లేవు. ప్రభుత్వం సేకరించిన స్థలాలు మెరక చేయకపోవడం వల్ల పంపిణీ చేయలేదు. స్థలాలను మెరకచేసి నిరుపేదలకు పంపిణీ చేయాలి.

వల్లె డేవిడ్, ఎస్సీ కాలనీవాసి

కరకట్టలే గతి



నాలుగు దశాబ్దాలుగా చంద్రయ్య డ్రెయిన్ కరకట్టపై నివాసం ఉంటున్నాం. గ్రామంలో పేదలకు ఇళ్ళ స్థలాలు పంపిణీ దాఖలాలు లేవు. పదేళ్ళ క్రితం ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు భూమిని కొన్నా మెరక చేయలేదు. అధికారులు ఇళ్ళ స్థలాల పంపిణీ వ్యవహారంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు.

శ్రీనివాస్, గ్రామస్థుడు

ఉచిత నేత్ర పరీక్షలు

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. లయన్స్ సేవా భవన్‌లో 42 మందికి గుడివాడ లయన్స్ నేత్రాలయ వైద్యులు పరీక్షలు నిర్వహించారు. వారిలో ఐవోఎల్ ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి గుడివాడ లయన్స్ నేత్రాలయానికి పంపించారు.

గుడ్లవల్లేరు గ్రామ ప్రముఖులు కొసరాజు శేషగిరిరావు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు శనివారం నిరుపేద వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముప్పిడిశెట్టి ఉమాశంకర్, చాపరాల గాంధీ ప్రసాద్, గంటా చంద్రశేఖరరావు, జంగం మోహన్‌రావు, కొసరాజు వెంకటాద్రిచౌదరి, వల్లభనేని వెంకట సుబ్బారావు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్సీ నెంబర్‌ల వేలం ద్వారా రూ. 26 లక్షల ఆదాయం



గుడివాడ : వాహనాల ఫ్యాన్సీ నెంబర్‌లపై మోజుతో, ఉత్సాహంతో, పోటీతోనైతేమి ఫ్యాన్సీ నెంబర్‌ల వేలంపాట ద్వారా గుడివాడ రవాణా శాఖకు నాలుగు రోజుల్లో రూ. 26,01,958 ఆదాయం లభించింది. వాహనాల ఫ్యాన్సీ నెంబర్‌ల కోసం రాజకీయ నాయకులు, వ్యాపారులు, ధనవంతులు పోటీపడ్డారు. ఈ నెల 16వ తేదీ నుంచి 19 వరకు ఆన్‌లైన్‌లో 74 స్పెషల్ రిజర్వేషన్ నెంబర్‌లకు పోటీ పడగా శనివారం ఆర్టీవో కార్యాలయంలో ఈ నెంబర్లకు వేలంపాట నిర్వహించారు. పెద్ద మొత్తంలో ప్రభుత్వానికి ఆదాయం లభించిందని ప్రాంతీయ రవాణా శాఖ అధికారి ఆర్ సురేష్ తెలిపారు. ఎపి16డిఎస్ 0001, 0003, 0005, 0007, 0222, 0234, 0789, 0666, 0909, 1188, 1234, 1818, 2277, 1111, 2222, 2345, 2727, 3699, 4444, 4545, 3456, 4455, 5499, 5555, 6666, 7227, 7777, 8888, 9009, 9099 ఫ్యాన్సీ నెంబర్లకు వేలంపాట జరిగింది. కాగా జులై 2016 బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు వేలంపాట ద్వారా గుడివాడ ఆర్టీవో కార్యాలయానికి రూ.60,16,951లు ఆదాయం లభించిందని ఆర్టీవో సురేష్ తెలిపారు.

కూరగాయల ధరలు

టమోట	40					కంద	24
వంకాయ	24					బీట్‌రూట్	22
బీర	12					కీరదోస	18
బెండ	18	క్యారెట్	44	దోస	12	బీన్స్	58
దొండ	22	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	22	కాప్సికం	48
కాకర	10	ఉల్లిపాయలు	21	చేమదుంప	25		
మిర్చి	20	గోరుచిక్కుడు	20	క్యాబేజి	20		

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
● విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
● అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
● సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
● పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

కమల	: జయ జానకీ నాయక
నటరాజ్ ఏసీ	: లై
సాయికృప	: నేనే రాజు నేనే మంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 30,150 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,738 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.40,500 (కేజీ)

మంత్రి అచ్చెన్నకు ఎన్ఎంయూ నేతల కృతజ్ఞతలు



మంత్రి అచ్చెన్నాయుడితో జగ్గయ్యపేట ఎన్ఎంయూ నేతలు

జగ్గయ్యపేట: సమైక్యాంధ్ర ఉద్యమ కాలాన్ని స్పెషల్ క్యాజువల్ లీవ్‌గా ప్రకటిస్తూ ప్రభుత్వం జీవో ఇచ్చినందుకు కృతజ్ఞతలుగా స్థానిక ఎన్ఎంయూ నేతే చిలక నాగేశ్వరరావు, ఘంటా భాస్కరరావుల నేతృత్వంలో కార్మిక నేతలు మంత్రి అచ్చెన్నాయుడును కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయులకు అభ్యాసన శిక్షణ

జగ్గయ్యపేట: ప్రాథమిక విద్య బోధించు ఉపాధ్యాయులకు తరగతులు, సబ్జెక్టుల వారీగా అభ్యసనా కార్యక్రమాలు 21, 22 తేదీల్లో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఆయా స్కూల్ కాంప్లెక్సుల్లో జరుగుతాయని ఎంఈవో రవీంద్ర తెలిపారు. ఉపాధ్యాయులు వారికి కేటాయించిన రోజుల్లో తప్పనిసరిగా అభ్యాసన కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు.

● **జగ్గయ్యపేటరూరల్:** ప్రాథమికస్థాయి ఉపాధ్యాయులకు సబ్జెక్టుల వారీగా అభ్యాసన రెండురోజులు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంఈవో రవీంద్ర తెలిపారు.. 21, 22 తేదీల్లో నిర్వహించే కార్యక్రమానికి ఆయా పాఠశాలల కాంప్లెక్స్ ఉపాధ్యాయులు హాజరుకావాలని సూచించారు.

ఉదయభాను, చిన్నాల ప్రచారం

జగ్గయ్యపేట: కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఇంటూరి చిన్నాలు పాల్గొన్నారు. పలు ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి వైసీపీ అభ్యర్థి శిల్పాను గెలిపించాలని కోరారు. భీమవరం సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, అప్పిరెడ్డి, పీవీ భాస్కర్, సాంబలు పాల్గొన్నారు.

రెవెన్యూ గ్రామ సభలు

జగ్గయ్యపేటరూరల్: మండలంలోని బులసుపాడు, త్రిపురవరం గ్రామాల్లో డిప్యూటీ తహసీల్దార్ కొండలరావు ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు. వివిధ సమస్యలపై రైతులనుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో జడ్‌పీటీసీ పంచాయతీ కార్యదర్శి రవి, వీఆర్వోలు సూర్యప్రకాశరావు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకం వివాదానికి తెర దించాలి

జగయ్యపేట మండలంలోని తక్కెళ్లపాడు వద్ద పాలేరు నదిపై 25 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఎత్తిపోతల పథ కాన్ని పరిశీలించి రెండు రాష్ట్రాల మధ్య వస్తున్న వివాదానికి తెర దించాల్సిందిగా తెలంగాణ రాష్ట్రమంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు అన్నవరం



గ్రామానికి చెందిన దుర్గంపూడి రాంబాబుకు విజ్ఞప్తి చేశారు. ఆయన దానిపై సానుకూలంగా స్పందించినట్లు రాంబాబు తెలిపారు. **- జగ్గయ్యపేటరూరల్**

ఘన సన్మానం

ఉత్తమ సీడీపీవోగా స్వాతంత్ర్య దినోత్సవం రోజు జ్ఞాపికను అందుకున్న సీడీపీవో గ్లోరిని శనివారం చిల్లకల్లులోని కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్స్ తదితరులు పాల్గొన్నారు. **- జగ్గయ్యపేటరూరల్**



రైల్వే శాఖ నిర్లక్ష్యం-పూర్తికాని అండర్‌పాస్ పనులు

■ విద్యానగర్, ధనంబోడు కాలనీ వాసులకు నరకం ■ బురదకయ్యలుగా మట్టి రోడ్లు



రైల్వే ట్రాక్ మార్జిన్‌లో ప్రమాదకరంగా వెళ్తున్న ఆటో



అసంపూర్తిగా రైల్వే అండర్‌పాస్



గుంతల మయంగా దనంబోడు రోడ్డు

జగ్గయ్యపేట:
రైల్వే శాఖ నిర్లక్ష్యం పట్టణ శివారు ధనంబోడు హౌసింగ్ కాలనీ, విద్యానగర్ వాసులకు నరకం చూపిస్తోంది. రైల్వే కట్ట అవతల ఉన్న ధనంబోడు హౌసింగ్ కాలనీ వాసులు సౌలభ్యం కోసం, పహారా లేని రైల్వే గేటు వద్ద ప్రమాదాల నివారణకు రైల్వేశాఖ అండర్‌పాస్‌ను ఏర్పాటు చేసింది. అండర్‌పాస్‌ను ఏర్పాటు చేసిన అధికారులు దానికి అప్రోచ్ రోడ్లు నిర్మించకపోవటంతో ఆ ప్రాంత వాసులకు రాకపోకలు బంద్ అయ్యాయి. అప్పటి మునిసిపల్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యలు స్థానిక రైల్వే అధికారులకు పలుసార్లు ఫిర్యాదు చేశారు. తాతయ్య చేసిన ఫిర్యాదుతో కదిలిన రైల్వే ఉన్నతాధికారులు అప్రోచ్‌ల నిర్మాణానికి ముందుకు వచ్చారు. అప్రోచ్‌ల నిర్మాణం మూడు నెలలుగా నత్తనడకన సాగటంతో ధనంబోడు, విద్యానగర్ వాసులు రాకపోకలు దుర్భరంగా మారాయి. ఎస్జీఎస్ కళాశాల పక్కనుంచి రైల్వేస్టేషన్‌కు వేసిన సిమెంట్ రోడ్డులో, జగ్గయ్యపేట-ముక్త్యాల మెయిన్‌బైపాస్ అప్రోచ్‌ల మీదగా వాహనాల రాకపోకలు సాగిస్తున్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు అసలు అంతంత మాత్రం మట్టి రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. కట్ట అవతల నుంచి ధనంబోడు కాలనీ వెళ్లే రోడ్డుతో పాటు, రైల్వే ట్రాక్ పక్క నుంచి ఉన్న రోడ్లు పూర్తిగా గుంతల మయం అయ్యాయి. ఈ రోడ్డులో మండవ ఇంజనీరింగ్ కళాశాల ఉండటంతో కళాశాల బస్సులు నిత్యం తిరుగుతూ ఉంటాయి. కాలనీ వాసులు జగ్గయ్యపేట పట్టణంలోకి రావాలంటే ఆటోలే శరణ్యం. ఆటోలు ఆ రోడ్డులో బురదలో కూరుకు పోతున్నాయి. పట్ట పగలే ప్రయాణం నరకం చూపిస్తుంటే రాత్రి వేళ చీకట్లో పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. ప్రమాదాల నివారణకు రైల్వే శు ఏర్పాటు చేసిన అప్రోచ్ నేడు ప్రమాదాలకు కారణమవుతోంది. పురపాలకసంఘం సైతం ఈ రోడ్డుకు ప్రత్యామ్నాయం చూపలేని పరిస్థితి. ఈ రోడ్డేకాదు అండర్‌పాస్ వద్దకు వెళ్లే ప్రధానమైన రోడ్డు బురదకయ్యగా మారి, కాలుపెడితే తిరిగి తీసుకోలేని దుస్థితిలో ఉంది. రైల్వేశాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి యుద్ధ ప్రాతిపదికన అప్రోచ్‌ల నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



రూపురేఖలు కోల్పోయిన విద్యానగర్ రోడ్డు

మహిళా విద్యాభివృద్ధియే వాగ్దేవి కళాశాలల లక్ష్యం

సెక్రటరీ/కరస్పాండెంట్ బుస్సా సరిత



మాట్లాడుతున్న వాగ్దేవి కళాశాల ప్రిన్సిపాల్ బుస్సా సురేష్



జగ్గయ్యపేట: మహిళల విద్యాభివృద్ధి కోసమే వాగ్దేవి మహిళా కళాశాలను స్థాపించినట్టు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ బుస్సా సరిత అన్నారు. స్థానిక శ్రీశేషాచల వెంకటేశ్వరస్వామి, వీరవల్లి కోటేశ్వరరావు, వెంకట రత్నమ్మ కల్యాణ మండపంలో శనివారం వాగ్దేవి జూనియర్, డి గ్రీ కళాశాలల ప్రెషర్స్‌డే వేడుకల్లో ఆమె మాట్లాడారు. ఏ రంగంలోను మహిళలు తీసిపోరని నిరూపిద్దామని ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి సరిత అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ బుస్సా సురేష్ మాట్లాడుతూ చక్కటి నైతిక విలువలు, క్రమశిక్షణతో, ఓ బాధ్యతతో కళాశాలను పూర్తి సేవాభావంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ర్యాగింగ్ వంటివి తమ కళాశాలకు తెలియవని అన్నారు. ఈ సందర్భంగా జూనియర్ ఇంటర్, ప్రథమ డిగ్రీ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ సీనియర్ ఇంటర్, ద్వితీయ, తృతీయ సంవత్సరం, డిగ్రీ విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. మిమిక్రి, హాస్య గుళికలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు పాల్గొని ప్రసంగించారు.



విద్యార్థినుల ఆనంద నృత్యాలు



గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం
● జయసంతోషిమాత (ఇండేన్)	13.8.17వరకు	08654 - 222359 223492	9848824365
● అన్నపూర్ణ (హెచ్‌పీ)	14.8.17 వరకు	225500, 225400	9666023456
● శ్రీరామసత్య (ఇండేన్)	15.8.17 వరకు	08654 - 225666	9848824365

ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్‌కు ఘన నివాళి



లూయిస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు



పెనుగంచిప్రోలులో సీనియర్ ఫొటోగ్రాఫర్లను సన్మానిస్తున్న దృశ్యం

జగ్గయ్యపేట: ప్రపంచ ఫొటోగ్రాఫర్స్ దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఫొటోగ్రాఫర్లు ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఫొటోగ్రఫీద్వారా ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమందికి ఉపాధిని, జీవితాన్ని ప్రసాదించిన మహాత్ముడు లూయిస్ అని కొనియాడారు. కార్యక్రమంలో అల్లి సత్యనారాయణ, కోట రాజ, వాసు, శ్రీనివాస్, శేషు, రంగా, రమేష్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

● ప్రపంచ ఫొటోగ్రాపర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని చిల్లకల్లులో ఫొటోగ్రాపర్ సయ్యద్ నాగుల్ మీరాను బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, బ్రహ్మం, శ్రీనివాసరావు, రాంబాబు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు. **- జగ్గయ్యపేటరూరల్**

● **పెనుగంచిప్రోలు**: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పెనుగంచిప్రోలులో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఫొటోగ్రాపర్స్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. గ్రామంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మునేటి ఒడ్డున గల స్నేహగార్డెన్స్ నందు ఫొటోగ్రాపర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై అవినాష్ మాట్లాడుతూ ఫొటోగ్రఫీకి ఎంతో ప్రాధాన్యత ఉందని, గత స్మృతులను తెలియజేసేది ఫొటోగ్రఫీ మాత్రమేనని గుర్తు చేశారు. మరో అతిథి ఫొటోట్రేడ్ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షుడు మాదల రమేష్ మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి యూనియన్ తగిన కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెనుగంచిప్రోలులో సీనియర్ ఫొటోగ్రాపర్లు నలజాల సత్యనారాయణ (మునగచర్ల మాజీ సర్పంచ్), అంగిరేకుల సీతారామయ్య (అనిగండ్లపాడు)లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక యూనియన్ నాయకులు యానాల సురేష్, నారిశెట్టి శ్రీనివాసరావు, నియోజకవర్గంలోని పలు గ్రామాల ఫొటోగ్రాపర్లు పాల్గొన్నారు.



చదువుపైనే దృష్టి సారించాలి



డిప్లమో విద్యార్థులకు స్వాగతం పలుకుతూ నృత్యాలు చేస్తున్న సీనియర్లు





కళాశాల సెక్రటరీ శ్రీధర్‌ను సత్కరిస్తున్న హెచ్‌వోడీలు

జగ్గయ్యపేట: తల్లిదండ్రులు ఆశయాలకు అనుగుణంగా చదువుకుని జీవితంలో ఉన్నతస్థాయిలకు ఎదగాలని పారిశ్రామిక వేత్త, మండవ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ మండవ శ్రీధర్ అన్నారు. కళాశాలలో శనివారం డిప్లమో విద్యార్థుల ఫ్రెషర్స్‌డేలో పాల్గొని ప్రసంగించారు. విద్యార్థి దశలో చదువుపై కాకుండా ఇతర వ్యాపకాలపై దృష్టి పెడితే జీవితంలో అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఈ సందర్భంగా డిప్లమో సీనియర్ విద్యార్థులు జూనియర్లకు స్వాగతం పలుకుతు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాల సెక్రటరీ శ్రీధర్‌ను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగాల హెచ్‌వోడీలు నరసింహారావు, రమేష్, సుభాకర్, ఉదయ్, అక్బర్, నరేంద్రలు పాల్గొన్నారు.

రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 39, వంగ 24, వంగ (గుండ్రం)24, బెండ 19, పచ్చిమిర్చి 19, బజ్జిమిర్చి 22, కాకర 15, బీర 12, క్యాబేజి --, క్యారెట్ 47, దొండ 17, బంగాళాదుంప 14, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుళ్లు, 19, దోస 11, సొర 6/5, పొట్ల 20, అరటి (పెద్దది/చిన్నది)7/6, చిక్కుళ్లు 25, చామదుంప 25, మునగ 5/4, ఆకుకూరలు 2.50, కంద 24, బీట్‌రూట్ 22, కీర దోస 18 ఫ్రెంచ్ బీన్స్ 56, కాప్సికం 47, బఠాణి కాయలు--, ఆకాకర 120, కూర గుమ్మడి 16, బూడిద గుమ్మడి 16, చిలకడదుంప 26, విడి గోంగూర 40, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి) 14/12, బొప్పాయి 22, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది) 10/5, పొదీన (పెద్దది/చిన్నది) 7/3, స్వీట్‌కార్న్ 24, ముల్లంగిదుంప 8, పచ్చిమామిడి (పెద్దది/చిన్నది) -- కోడిగుడ్డు -1 రూ.3.85

వైభవంగా ఏడు వారాల వ్రతాలు

పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలు గ్రామంలోఉన్న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో ఏడు శనివారాల వ్రతాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం రెండోవారం వ్రతాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు పరాంకుశం సీతామాచార్యుల ఆధ్వర్యంలో ఈ వ్రతాలను నిర్వహిస్తున్నారు.

ఎల్ఎల్ఆర్ మేళా

జగ్గయ్యపేటరూరల్: జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని అర్హత కలిగిన ఆటో డ్రైవర్లకు ట్రాన్స్‌పోర్టు లైసెన్సులు ఇచ్చేందుకు 24వ తేదీన జగ్గయ్యపేటలోని ఆర్టీవో కార్యాలయంలో ఎల్ఎల్ఆర్ మేళాల నిర్వహిస్తున్నట్లు బ్రేక్ ఇన్‌స్పెక్టర్ ఎంవీఎన్ రాజు తెలిపారు. అర్హులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

టాటా ట్రస్టు హెల్త్‌కార్డుల పంపిణీ



మండలంలోని శనగపాడు గ్రామంలో టాటా ట్రస్టు హెల్త్ కార్డులను జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు వెల్ది శ్రీనివాస్ శనివారం పంపిణీ చేశారు. సర్పంచ్ రావూరి ఏసురత్నం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నేతలు బలుగూరి లక్ష్మయ్య, చెరుకూరి శివరాం, ఎంపీటీసీ అంగడాల సాంబశివరావు, టాటా ట్రస్టు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. 1100 కార్డులకు గాను 500 కార్డులు పంపిణీ చేశారు. - పెనుగంచిప్రోలు

తేనెటీగల సంరక్షణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు



తేనెటీగల నమూనాలను ప్రదర్శిస్తున్న శాస్త్రవేత్తలు, విద్యార్థులు

జగ్గయ్యపేటరూరల్: చీడ పీడల నివారణకు వాడే క్రిమి సంహారక మందులు వల్ల తేనెటీగల సంతతి తగ్గిపోతుందని, వాటి సంరక్షణ కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని గరికపాడు కేవీకే ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఎం.రాజశ్రీ సూచించారు. ప్రపంచ తేనెటీగల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కేవీకేలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శాస్త్రవేత్తలు జ్యోతి, వెంకట సుబ్బయ్య, విజయ్‌ప్రకాష్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షపునీరు తొలగింపు



పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్ కటికల అనిల్‌కుమార్

జగ్గయ్యపేట: పట్టణంలో ఆర్సీఎం యూపీ స్కూల్‌వద్ద రోడ్డుపై నిలిచిన వర్షపు నీరును శనివారం పురపాలకసంఘ సిబ్బంది తొలగింపు పనులు చేపట్టారు. స్కూల్ వద్ద నిలిచిన నీటిని కచ్చా డ్రైన్ తవ్వి సాయిబాబా గుడివద్ద ఉన్న డ్రైన్‌లోకి మరల్చారు. కౌన్సిలర్ కటికల అనిల్‌కుమార్ స్వయంగా పనులను దగ్గరుండి పరిశీలించారు.

What are the total marks scored...

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What value should come in place of the question mark (?) in the following questions?

1. $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
(1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 81

2. $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
(1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$
(5) None of these

3. $\left[(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right]\div\left[(14)^2\times(529)^{\frac{1}{2}}\right]=?$
(1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50

4. –676.76 + 1237 + 897.34 – ? = 1294.25
(1) 168.2 (2) 164.2 (3) 154.2 (4) 164.8
(5) None of these

5. $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}=?$
(1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170

Direction (6-10): Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student→ Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Marketing (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Priti	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Priti in all the six subjects together?
(1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these

7. What is the average marks scored in Reasoning by all the students?
(1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these

8. Marks scored by Kumkum in Computer is **approximately** what percentage of marks scored by Alka in English?
(1) 42% (2) 41% (3) 40% (4) 39%
(5) None of these

9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Priti in Reasoning and Alka in Math?
(1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these

10. What is the aggregate **approx** percentage of Poonam considering all the six subjects?
(1) 47% (2) 54% (3) 57% (4) 50%
(5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
(1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33

12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
(1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5

13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
(1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25

14. 19 35 89 217 ? 899
(1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467

15. 19 29 47 77 125 ?
(1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 225

16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
(1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these

17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
(1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
(4) 66 cm/s (5) 44 cm/s

18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
(1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :

1. (3) $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
$\Rightarrow \frac{66\times\sqrt{?}}{78}=11$
$\Rightarrow \sqrt{?}=\frac{78\times11}{66}=13$
$\therefore\ ?=169$

2. (1) $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
$=\frac{9}{2}+\left(1\times\frac{9}{26}\right)-\frac{40}{13}$
$=\frac{9}{2}+\frac{9}{26}-\frac{40}{13}$
$=\frac{117+9-80}{26}$
$=\frac{46}{26}=\frac{23}{13}$

3. (2) $\left[(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right]\div\left[(14)^2\times(529)^{\frac{1}{2}}\right]$
$=(21\times207\times7)\div(196\times23)$
$=\frac{21\times207\times7}{196\times23}=6.75$

4. (5) –676.76 + 1237 + 897.34 – ? = 1294.25
⇒ 1457.58 – ? = 1294.25
⇒ ? = 1457.58 – 1294.25
= 163.33

5. (4) $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$
$=\frac{(110+64+16)^2}{100}+375+544$
$=\frac{36100}{100}+919$
$=919+361=1280$

(6-10) :

6. (3) Required total
$=150\times\frac{70}{100}+120\times\frac{50}{100}+50\times\frac{56}{100}+50\times\frac{58}{100}+100\times\frac{57}{100}+200\times\frac{54.5}{100}$
= 105 + 60 + 28 + 29 + 57 + 109
= 388

7. (4) Required average
$=\frac{50}{5\times100}\times(52+56+70+64+48)$
$=\frac{1}{10}\times290$
= 29

8. (2) Required percentage (%)
$=\left[\frac{50\times\frac{54}{100}}{120\times\frac{55}{100}}\times100\right]\%$
$=\left(\frac{27}{66}\times100\right)\%$
= 40.90% ≈ 41%

9. (5) Required difference
$=\left(50\times\frac{52}{100}+200\times\frac{57}{100}\right)-\left(50\times\frac{56}{100}+150\times\frac{48}{100}\right)$
= (26 + 114) – (28 + 72)
= 140 – 100 = 40

10. (4) Total marks obtained by Poonam
$=150\times\frac{56}{100}+120\times\frac{40}{100}+50\times\frac{48}{100}+50\times\frac{46}{100}+100\times\frac{53}{100}+200\times\frac{52.5}{100}$
= 84 + 48 + 24 + 23 + 53 + 105
= 337
$\therefore$ Required % $=\left(\frac{337}{670}\times100\right)\%$
= 50.29 %
≈ 50%

(11-15) :


11. (2) The number series is as follows
3 × 2 + 5 = 11
11 × 3 – 6 = **27**
27 × 4 + 7 = 115
115 × 5 – 8 = 567
567 × 6 + 9 = 3411

12. (4) The number series is as follows:
326.34375 ÷ 1.5 ÷ 1.5 = 219.0625
219.0625 ÷ 2.5 ÷ 2.5 = 90.125
90.125 ÷ 3.5 ÷ 3.5 = 29.25
29.25 ÷ 4.5 ÷ 4.5 = 11
11 ÷ 5.5 ÷ 5.5 = **7.5**

13. (4) The number series is as follows:
5 × 4 + 3 = 23
7 × 3 + 3 = 24
9 × 2 + 3 = **21**
11 × 1 + 3 = 14

14. (5) The number series is as follows :
19 + 2 × 2^3 = 35
35 + 2 × 3^3 = 89
89 + 2 × 4^3 = 217
217 + 2 × 5^3 = **467**
467 + 2 × 6^3 = 899


15. (3) The number series is as follows:



16. (1) Let the no. of filler pipe = x
$\therefore$ No. of empty pipe = 8 – x
ATQ, $\frac{8-x}{6}-\frac{x}{8}=\frac{1}{6}$
$\Rightarrow \frac{4(8-x)-3x}{24}=\frac{1}{6}$
⇒ 32 – 4x – 3x = 4
⇒ 7x = 28
⇒ x = 4

17. (4) Let the speed of smaller wheel = x cm/s
In 10 sec, it will cover 10x cm.
$\therefore$ Distance covered by the smaller wheel in one revolution
$=2\times\frac{22}{7}\times3.5=22$ cm
$\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec
$=\frac{10x}{22}=\frac{5x}{11}$ .... (i)
Distance covered by bigger wheel in 10 sec = (1980 – 10x) cm
$\therefore$ No. of revolutions made by bigger wheel in 10 sec $=\frac{1980-10x}{44}$ ....(ii)
ATQ,
$\frac{5x}{11}=\frac{1980-10x}{44}$
⇒ 20x + 10 x = 1980
⇒ 30x = 1980
$\Rightarrow x=\frac{1980}{30}=66$ cm/sec.

18. (3)



Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 27
హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ ఖాళీలు: 20
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్ఆర్‌డి/ హెచ్ఆర్ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ ఖాళీలు: 5
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ ఖాళీలు: 2
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)
ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్/ రోల్ నెం వచ్చిన తరవాతనే ఓఎన్‌జిసికి అప్లయ్ చేసుకోవాలి
యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
యుజిసి నెట్ 2017 : నవంబరు 5
యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in
ఓఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి
ఓఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
ఓఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో
వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్ఎఫ్ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్ఎఫ్ఎల్)- **మేనేజ్ మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 36**
విభాగాలవారీ ఖాళీలు: హెచ్ఆర్ 12, మార్కెటింగ్ 24
వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు
అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబిఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబిఏ/ పీజీడిబిఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న
పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు
దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్/ దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6
వెబ్‌సైట్: www.nationalfertilizers.com

ఎన్ఎల్ఎస్ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్ఎల్ఎస్ఐయు)- కింద **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంట లెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ ఛైల్డ్ రైట్స్ లా/ కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్) **అర్హత:** డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in

మునిసిపాలిటీలో పారిశుధ్య పనులు ప్రైవేటు చేతికి వెళ్లనున్నాయి. 279 జీవోతో రాష్ట్ర వ్యాప్తంగా కొత్త విధానానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సంవత్సరకాలంగా దీనిపై అధ్యయనం చేసిన ప్రభుత్వం పారిశుధ్య బాధ్యతలను మునిసిపాలిటీ నుంచి ప్రయివేటు సంస్థలకు అప్పగించేందుకు రంగం సిద్ధం చేసింది. అయితే నూతన విధానంపై పట్టణంలో మిశ్రమ స్పందన వస్తోంది..



పారిశుధ్యం.. ప్రైవేటు పరం

సంవత్సరం పాటు అధ్యయనం

సెప్టెంబర్ 1 నుంచి ప్రారంభానికి యోచన

అధికారులకు పర్యవేక్షణ బాధ్యతలు

నందిగామ : మునిసిపల్ పాలకవర్గాల కనుసన్నల్లో జరిగిన పారిశుధ్య పనులు ఇకపై ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లనున్నాయి. పాలకవర్గం, అధికారులు కేవలం పర్యవేక్షణ మాత్రమే చేయాల్సి ఉంటుంది. కొత్తవిధానం ద్వారా ప్రతి మూడు వందల గృహాలకు ఇద్దరు కార్మికులు, ఒక రిక్షా అందుబాటులో ఉంచుతారు. పట్టణాన్ని 42 యూనిట్‌లుగా విభజించి యూనిట్‌కు ఇద్దరు కార్మికులు, రిక్షా పెట్టి తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించనున్నారు. సేకరించిన చెత్తను ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించనున్నారు. ఇందుకోసం తొలుత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఒకే కాంట్రాక్టర్‌కు అప్పగించాలని భావించింది. దీని వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండడంతో మునిసిపాలిటీల వారీగా టెండర్లు పిలిచింది. ఈమేరకు నందిగామ పట్టణంలో పారిశుధ్య పనుల నిర్వహణకు రూ.5.45 కోట్లతో టెండర్లు ఆహ్వానించింది. నందిగామ మునిసిపాలిటీకి ఒక్కరు మాత్రమే టెండర్ వేశారు. రెండు రోజుల్లో టెండర్లు ఖారారు చేసి సెప్టెంబర్ 1 నుంచి 279 జీవోను అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నది. ఈమేరకు కాంట్రాక్టర్లకు అవసరమైతే ప్రభుత్వమే రిక్షాలు, ట్రాక్టర్లు అందజేయాలని నిర్ణయించినట్టు సమాచారం.

● పట్టణ ప్రజల మిశ్రమ స్పందన

కొత్త విధానంపై ప్రజలు మిశ్రమస్పందన కనబరుస్తున్నారు. ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పారిశుధ్యపనులు పెట్టడం వల్ల జవాబుదారీతనం లోపిస్తుందని, పాలకవర్గం చేతుల్లో ఉంటే నిలదీసి పనులు చేయించుకోగలుగుతామని అభిప్రాయ పడుతున్నారు. మరికొందరైతే ఇప్పటివరకూ నందిగామ మునిసిపాలిటీలో పారిశుధ్యం పట్ల కౌన్సిలర్లు పెద్దగా శ్రద్ధ చూపలేదని, సొంత పనులకు కార్మికులను వినియోగంచుకుంటూ పట్టణంలో పారిశుధ్యం గాలికొదిలేశారని ఆరోపిస్తున్నారు. ప్రైవేటు వ్యక్తులకు పనికి తగ్గ ప్రతిఫలం ఇస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని అంటున్నారు. ఏదేమైనా పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం సహించబోమని పట్టణ ప్రజలు చెబుతున్నారు.

● పెదవి విరుస్తోన్న పాలకవర్గం

ఇప్పటివరకూ తమ అజమాయిషీలో ఉన్న పారిశుధ్య కార్మికులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం పట్ల మునిసిపల్ పాలకవర్గం ఒకింత అసహనం వ్యక్తం చేస్తున్నది. ప్రైవేటు విధానం సత్ఫలితాలు ఇస్తే ఫర్యాలేదు గానీ సరిగా పనిచేయకపోతే ప్రజలకు ఏం సమాధానం చెప్పాలని వాపోతున్నారు. ఇప్పటికే వీధి దీపాల బాధ్యత ప్రైవేటుకు అప్పగించిన ప్రభుత్వం పారిశుధ్యాన్ని కూడా అప్పగించిందని, నీటి సరఫరాను కూడా ఏదో ఒకరోజు ప్రైవేటుకు అప్పగించే అవకాశం ఉందని విమరిస్తున్నారు. ఇలా అన్నింటినీ ప్రైవేటుకు అప్పగిస్తే ఇక పాలకవర్గానికి పనేం ఉంటుందని వారు వాపోతున్నారు. పురసేవ పేరుతో ఏర్పాటు చేసిన యాప్ వల్ల ప్రజలు నేరుగా కమిషనరేట్ కు ఫిర్యాదులు పంపుతున్నారని, వారే నేరుగా సిబ్బందిని మానిటరింగ్ చేస్తూ పనులు చేయించడం సరికాదన్నారు. ఈ చర్యలు తమ పాలనను అవమానించినట్టే అవుతుందంటున్నారు.

● సంస్కరణలలో భాగమే

మారుతున్నకాలానికి అనుగుణంగా పాలనలో కూడా సంస్కరణలు రావాల్సి ఉందని, దానిలో భాగంగానే ప్రభుత్వం ఈతరహా చర్యలు చేపడుతున్నదని పలువురు సచ్ఛంద సంస్థల ప్రతినిధులు వాదిస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇదేతరహా పాలన సాగించి మరింత అభివృద్ధిని సాధిస్తున్నారని, ప్రజలు కూడా ఈ చర్యలకు సానుకూలంగా స్పందించి సహకరించాల్సి ఉందన్నారు. 279 జీవో విజయవంతం కావాలంటే కాంట్రాక్టర్‌తో పాటు ప్రజలు కూడా తమవంతు సహకారం అందించాలన్నారు.



కళాశాల ఆవరణలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

మొక్కల పరిరక్షణ అందరి బాధ్యత : ఎమ్మెల్యే సౌమ్య

నందిగామ : మొక్కలు నాటడం, వాటిని పరిరక్షించడం ప్రతిఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. శనివారం జీడీఎంఎం కళాశాల ఆధ్వర్యంలో డీవీఆర్ కాలనీలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జీడీఎంఎం కళాశాల యాజమాన్యం వనమహోత్సవం పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని అన్నారు. డీవీఆర్ కాలనీని దత్తత తీసుకొని అభివృద్ధి చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ వారిని స్ఫూర్తిగా తీసుకుని మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు, జీడీఎంఎం కళాశాల అధినేత జీవీ ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించండి



అభివృద్ధి పనులపై మాట్లాడుతున్న గ్రామీణాభివృద్ధి జాయింట్ కమిషనర్ వరప్రసాద్, ఎన్ఆర్ఐ కోమటి జయరాం

కంచికచర్లరూరల్ : దాతల సహాయ సహకారాలను అందిపుచ్చుకుని గ్రామాభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ తంగిరాల పద్మావతి కోరారు. పరిటాల పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన శనివారం గ్రామాభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామంలో రెండు శ్మశానాల అభివృద్ధి పనులకు రాతి క్వారీ యజమానుల అందించిన నిధులపై చర్చించారు. గ్రామీణాభివృద్ధి జాయింట్ కమిషనర్ వరప్రసాద్ మాట్లాడుతూ దాతలు అందించిన ఆర్థిక సహాయం ద్వారా రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వైపీరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మాగంటి చిన్న పుల్లారావు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చట్టాల పట్ల అవగాహన అవసరం



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి పి.లక్ష్మీకుమారి

కంచికచర్లరూరల్ : ప్రతిఒక్కరూ చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.లక్ష్మీకుమారి పేర్కొన్నారు. స్థానిక అక్షరపాఠశాలలో మండల న్యాయసేవాధికార కమిటీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ప్రాథమిక హక్కుల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. కార్యక్రమంలో నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి మల్లికార్జునరావు, న్యాయవాదులు గింజుపల్లి రమేష్, రంగారావు, పాఠశాల కరస్పాండెంట్ కాసరగడ్డ రామారావు, ప్రిన్సిపాల్ ప్రతాప్‌సింగ్, ఇన్‌చార్జి ఎస్ఐ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

కంచెలలో హోమియో వైద్య శిబిరం

నందిగామరూరల్: మండలంలోని కంచెలలో శనివారం కల్కిసేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, సీజనల్ జ్వరాలు రాకుండా నందిగామ బాలాజీ హోమియో క్లినిక్ వైద్యుడు మేకల వెంకట రమణారావు శిబిరంలో 625మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ కొమ్ముకూరి మరియమ్మ మాట్లాడుతూ అంటువ్యాధులు, విషజ్వరాలు రాకుండా ప్రజలు ఆరోగ్య నియమాలు పాటించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కస్తాల లక్ష్మీ, కంచెల సొసైటి అధ్యక్షుడు ముక్కపాటి నాగయ్య, స్థానిక నేతలు రామిరెడ్డి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలన

వీరులపాడు: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పలు పథకాలకు అర్జీలు పెట్టిన 205 మంది అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించారు. ఎండీవో రామకృష్ణ, ఎంపీపీ పాటిబండ్ల జయపాల్, సర్పంచ్ పడిగల నాగేంద్రం, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 294 మంది అర్జీలు దాఖలు చేయగా 205మంది అభ్యర్థుల పత్రాలను పరిశీలించారు.

చెన్నారావుపాలెంలో..

'మీ ఇంటికి మీభూమి' కార్యక్రమంలో రైతులు భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ రాజకుమారి సూచించారు. చెన్నారావుపాలెంలో 'మీ ఇంటికి మీభూమి' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ తారాబి, ఉపసర్పంచ్ పత్తిపాటి ధనలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

కంచికచర్లరూరల్..

మండలపరిషత్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కాపు కార్పొరేషన్ రుణాలకు సంబంధించి జరిగిన ఇంటర్వ్యూలకు శనివారం 110మంది హాజరయ్యారు. దరఖాస్తులు, ధ్రువీకరణ పత్రాలను ఎండీవో వైపీరెడ్డి, కమిటీ సభ్యులు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గొట్టుముక్కలలో..

మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో భాగంగా గొట్టుముక్కల గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో 15 అర్జీలు అందినట్లు తహసీల్దార్ విజయ్‌కుమార్ శనివారం తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకాలు, వన్‌బీ, అడంగల్‌లు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.





చట్టన్నవరంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ; ఇసుక నిల్వ కేసులో నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న సీఐ సత్యకిషోర్,

'బెల్టు' నిర్వహిస్తే కఠినచర్యలే..

వీరులపాడు: గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ రామశివ హెచ్చరించారు. శనివారం మండలంలోని చట్టన్నవరం, చౌటపల్లి గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లో ఎవరైనా బెల్టుషాపులు నిర్వహిస్తే వారి సమాచారాన్ని నేరుగా అందివ్వాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామాల్లో మద్యం, గొలుసు దుకాణాలను పూర్తిగా నిర్మూలిద్దాం, సహకరించండి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

● ఇసుక నిల్వలపై..

ఇసుకను అక్రమంగా నిల్వచేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని నందిగామ రూరల్ సీఐ వై.సత్యకిషోర్ హెచ్చరించారు. ఈనెల 17న మండలంలోని వెల్లంకి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను పోలీసులు స్వాధీనం చేసుకుని, కేసులు నమోదు చేసిన సంగతి విదితమే. నిందితుడైన యర్రంరెడ్డి వెంకటేశ్వరరావును శనివారం అరెస్టు చేశారు. ఇసుక డంపింగ్ చేసినా, పొరుగు రాష్ట్రాలకు తరలించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.



కళాశాల ఆవరణలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

మొక్కల పరిరక్షణ అందరి బాధ్యత : ఎమ్మెల్యే సౌమ్య

నందిగామ : మొక్కలు నాటడం, వాటిని పరిరక్షించడం ప్రతిఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. శనివారం జీడీఎంఎం కళాశాల ఆధ్వర్యంలో డీవీఆర్ కాలనీలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జీడీఎంఎం కళాశాల యాజమాన్యం వనమహోత్సవం పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని అన్నారు. డీవీఆర్ కాలనీని దత్తత తీసుకొని అభివృద్ధి చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ వారిని స్ఫూర్తిగా తీసుకుని మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు, జీడీఎంఎం కళాశాల అధినేత జీవీ ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించండి



అభివృద్ధి పనులపై మాట్లాడుతున్న గ్రామీణాభివృద్ధి జాయింట్ కమిషనర్ వరప్రసాద్, ఎన్ఆర్ఐ కోమటి జయరాం

కంచికచర్లరూరల్ : దాతల సహాయ సహకారాలను అందిపుచ్చుకుని గ్రామాభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ తంగిరాల పద్మావతి కోరారు. పరిటాల పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన శనివారం గ్రామాభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామంలో రెండు శ్మశానాల అభివృద్ధి పనులకు రాతి క్వారీ యజమానుల అందించిన నిధులపై చర్చించారు. గ్రామీణాభివృద్ధి జాయింట్ కమిషనర్ వరప్రసాద్ మాట్లాడుతూ దాతలు అందించిన ఆర్థిక సహాయం ద్వారా రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వైపీరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మాగంటి చిన్న పుల్లారావు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చట్టాల పట్ల అవగాహన అవసరం



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి పి.లక్ష్మీకుమారి

కంచికచర్లరూరల్ : ప్రతిఒక్కరూ చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.లక్ష్మీకుమారి పేర్కొన్నారు. స్థానిక అక్షరపాఠశాలలో మండల న్యాయసేవాధికార కమిటీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ప్రాథమిక హక్కుల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. కార్యక్రమంలో నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి మల్లికార్జునరావు, న్యాయవాదులు గింజుపల్లి రమేష్, రంగారావు, పాఠశాల కరస్పాండెంట్ కాసరగడ్డ రామారావు, ప్రిన్సిపాల్ ప్రతాప్‌సింగ్, ఇన్‌చార్జి ఎస్ఐ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

కంచెలలో హోమియో వైద్య శిబిరం

నందిగామరూరల్: మండలంలోని కంచెలలో శనివారం కల్కిసేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, సీజనల్ జ్వరాలు రాకుండా నందిగామ బాలాజీ హోమియో క్లినిక్ వైద్యుడు మేకల వెంకట రమణారావు శిబిరంలో 625మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ కొమ్ముకూరి మరియమ్మ మాట్లాడుతూ అంటువ్యాధులు, విషజ్వరాలు రాకుండా ప్రజలు ఆరోగ్య నియమాలు పాటించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కస్తాల లక్ష్మీ, కంచెల సొసైటి అధ్యక్షుడు ముక్కపాటి నాగయ్య, స్థానిక నేతలు రామిరెడ్డి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

మునిసిపాలిటీలో పారిశుధ్య పనులు ప్రైవేటు చేతికి వెళ్లనున్నాయి. 279 జీవోతో రాష్ట్ర వ్యాప్తంగా కొత్త విధానానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సంవత్సరకాలంగా దీనిపై అధ్యయనం చేసిన ప్రభుత్వం పారిశుధ్య బాధ్యతలను మునిసిపాలిటీ నుంచి ప్రయివేటు సంస్థలకు అప్పగించేందుకు రంగం సిద్ధం చేసింది. అయితే నూతన విధానంపై పట్టణంలో మిశ్రమ స్పందన వస్తోంది..



పారిశుధ్యం.. ప్రైవేటు పరం

సంవత్సరం పాటు అధ్యయనం

సెప్టెంబర్ 1 నుంచి ప్రారంభానికి యోచన

అధికారులకు పర్యవేక్షణ బాధ్యతలు

నందిగామ : మునిసిపల్ పాలకవర్గాల కనుసన్నల్లో జరిగిన పారిశుధ్య పనులు ఇకపై ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లనున్నాయి. పాలకవర్గం, అధికారులు కేవలం పర్యవేక్షణ మాత్రమే చేయాల్సి ఉంటుంది. కొత్తవిధానం ద్వారా ప్రతి మూడు వందల గృహాలకు ఇద్దరు కార్మికులు, ఒక రిక్షా అందుబాటులో ఉంచుతారు. పట్టణాన్ని 42 యూనిట్‌లుగా విభజించి యూనిట్‌కు ఇద్దరు కార్మికులు, రిక్షా పెట్టి తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించనున్నారు. సేకరించిన చెత్తను ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించనున్నారు. ఇందుకోసం తొలుత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఒకే కాంట్రాక్టర్‌కు అప్పగించాలని భావించింది. దీని వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండడంతో మునిసిపాలిటీల వారీగా టెండర్లు పిలిచింది. ఈమేరకు నందిగామ పట్టణంలో పారిశుధ్య పనుల నిర్వహణకు రూ.5.45 కోట్లతో టెండర్లు ఆహ్వానించింది. నందిగామ మునిసిపాలిటీకి ఒక్కరు మాత్రమే టెండర్ వేశారు. రెండు రోజుల్లో టెండర్లు ఖారారు చేసి సెప్టెంబర్ 1 నుంచి 279 జీవోను అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నది. ఈమేరకు కాంట్రాక్టర్లకు అవసరమైతే ప్రభుత్వమే రిక్షాలు, ట్రాక్టర్లు అందజేయాలని నిర్ణయించినట్టు సమాచారం.

● పట్టణ ప్రజల మిశ్రమ స్పందన

కొత్త విధానంపై ప్రజలు మిశ్రమస్పందన కనబరుస్తున్నారు. ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పారిశుధ్య పనులు పెట్టడం వల్ల జవాబుదారీతనం లోపిస్తుందని, పాలకవర్గం చేతుల్లో ఉంటే నిలదీసి పనులు చేయించుకోగలుగుతామని అభిప్రాయ పడుతున్నారు. మరికొందరైతే ఇప్పటివరకూ నందిగామ మునిసిపాలిటీలో పారిశుధ్యం పట్ల కౌన్సిలర్లు పెద్దగా శ్రద్ధ చూపలేదని, సొంత పనులకు కార్మికులను వినియోగించుకుంటూ పట్టణంలో పారిశుధ్యం గాలికొదిలేశారని ఆరోపిస్తున్నారు. ప్రైవేటు వ్యక్తులకు పనికి తగ్గ ప్రతిఫలం ఇస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని అంటున్నారు. ఏదేమైనా పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం సహించబోమని పట్టణ ప్రజలు చెబుతున్నారు.

● పెదవి విరుస్తోన్న పాలకవర్గం

ఇప్పటివరకూ తమ అజమాయిషీలో ఉన్న పారిశుధ్య కార్మికులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం పట్ల మునిసిపల్ పాలకవర్గం ఒకింత అసహనం వ్యక్తం చేస్తున్నది. ప్రైవేటు విధానం సత్ఫలితాలు ఇస్తే ఫర్యాలేదు గానీ సరిగా పనిచేయకపోతే ప్రజలకు ఏం సమాధానం చెప్పాలని వాపోతున్నారు. ఇప్పటికే వీధి దీపాల బాధ్యత ప్రైవేటుకు అప్పగించిన ప్రభుత్వం పారిశుధ్యాన్ని కూడా అప్పగించిందని, నీటి సరఫరాను కూడా ఏదో ఒకరోజు ప్రైవేటుకు అప్పగించే అవకాశం ఉందని విమరిస్తున్నారు. ఇలా అన్నింటినీ ప్రైవేటుకు అప్పగిస్తే ఇక పాలకవర్గానికి పనేం ఉంటుందని వారు వాపోతున్నారు. పురసేవ పేరుతో ఏర్పాటు చేసిన యాప్ వల్ల ప్రజలు నేరుగా కమిషనరేట్ కు ఫిర్యాదులు పంపుతున్నారని, వారే నేరుగా సిబ్బందిని మానిటరింగ్ చేస్తూ పనులు చేయించడం సరికాదన్నారు. ఈ చర్యలు తమ పాలనను అవమానించినట్టే అవుతుందంటున్నారు.

● సంస్కరణలలో భాగమే

మారుతున్నకాలానికి అనుగుణంగా పాలనలో కూడా సంస్కరణలు రావాల్సి ఉందని, దానిలో భాగంగానే ప్రభుత్వం ఈతరహా చర్యలు చేపడుతున్నదని పలువురు సచ్చంద సంస్థల ప్రతినిధులు వాదిస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇదేతరహా పాలన సాగించి మరింత అభివృద్ధిని సాధిస్తున్నారని, ప్రజలు కూడా ఈ చర్యలకు సానుకూలంగా స్పందించి సహకరించాల్సి ఉందన్నారు. 279 జీవో విజయవంతం కావాలంటే కాంట్రాక్టర్‌తో పాటు ప్రజలు కూడా తమవంతు సహకారం అందించాలన్నారు.

దరఖాస్తుల పరిశీలన

వీరులపాడు: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పలు పథకాలకు అర్జీలు పెట్టిన 205 మంది అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించారు. ఎండీవో రామకృష్ణ, ఎంపీపీ పాటిబండ్ల జయపాల్, సర్పంచ్ పడిగల నాగేంద్రం, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 294 మంది అర్జీలు దాఖలు చేయగా 205మంది అభ్యర్థుల పత్రాలను పరిశీలించారు.

చెన్నారావుపాలెంలో..

'మీ ఇంటికి మీభూమి' కార్యక్రమంలో రైతులు భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ రాజకుమారి సూచించారు. చెన్నారావుపాలెంలో 'మీ ఇంటికి మీభూమి' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ తారాబి, ఉపసర్పంచ్ పత్తిపాటి ధనలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

కంచికచర్లరూరల్..

మండలపరిషత్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కాపు కార్పొరేషన్ రుణాలకు సంబంధించి జరిగిన ఇంటర్వ్యూలకు శనివారం 110మంది హాజరయ్యారు. దరఖాస్తులు, ధ్రువీకరణ పత్రాలను ఎండీవో వైపీరెడ్డి, కమిటీ సభ్యులు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గొట్టుముక్కలలో..

మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో భాగంగా గొట్టుముక్కల గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో 15 అర్జీలు అందినట్లు తహసీల్దార్ విజయ్‌కుమార్ శనివారం తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకాలు, వన్‌బీ, అడంగల్‌లు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.





చట్టన్నవరంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ; ఇసుక నిల్వ కేసులో నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న సీఐ సత్యకిషోర్,

'బెల్టు' నిర్వహిస్తే కఠినచర్యలే..

వీరులపాడు: గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ రామశివ హెచ్చరించారు. శనివారం మండలంలోని చట్టన్నవరం, చౌటపల్లి గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లో ఎవరైనా బెల్టుషాపులు నిర్వహిస్తే వారి సమాచారాన్ని నేరుగా అందివ్వాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామాల్లో మద్యం, గొలుసు దుకాణాలను పూర్తిగా నిర్మూలిద్దాం, సహకరించండి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

● ఇసుక నిల్వలపై..

ఇసుకను అక్రమంగా నిల్వచేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని నందిగామ రూరల్ సీఐ వై.సత్యకిషోర్ హెచ్చరించారు. ఈనెల 17న మండలంలోని వెల్లంకి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను పోలీసులు స్వాధీనం చేసుకుని, కేసులు నమోదు చేసిన సంగతి విదితమే. నిందితుడైన యర్రంరెడ్డి వెంకటేశ్వరరావును శనివారం అరెస్టు చేశారు. ఇసుక డంపింగ్ చేసినా, పొరుగు రాష్ట్రాలకు తరలించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

నందిగామలో సినిమాలు

లక్ష్మీప్రసన్న : నేనేరాజు.. నేనే మంత్రి
విజయ : లై
మయూరి : జయ జానకి

● కంచికచర్ల..

పీవీఆర్ సినీప్లెక్స్ **స్క్రీన్ 1 :** నేనేరాజు నేనే మంత్రి **స్క్రీన్ 2 :** జయజానకి
శ్రీనివాస ఏసీ : ఆనందోబ్రహ్మ

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం.
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	18 వరకు	273234	9666023456
ఇండేన్ గ్యాస్(నందిగామ)	18 వరకు	275238	9848824365

పట్టణాలకు దీటుగా పల్లెల అభివృద్ధి

నందిగామరూరల్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. శనివారం మండలంలోని కేతవీరుపాడు గ్రామంలో ఆమె పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి పంచాయతీరాజ్ మంత్రి నారా లోకేష్ పెద్దయెత్తున కృషి చేస్తున్నారన్నారు. పట్టణాలకు దీటుగా పల్లెల అభివృద్ధికి ఆయన కృషి చేస్తున్నారన్నారు. ఎస్సీ కాలనీలో ఆరు లక్షలతో నిర్మించిన పాఠశాల భవనం, 67 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, సర్పంచ్ నెలకుదిటి శిరీష, డీసీ చైర్మన్ నెలకుదిటి నాగేశ్వరరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొలగాని ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు

చందర్లపాడు: గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దయెత్తున నిధులు వెచ్చిస్తుందని శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. శనివారం ఆర్థిక సంఘం నిధులు ఆరు లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలను పట్టణాలకు దీటుగా అభివృద్ధి పరిచేందుకు పంచాయతీ రాజ్ శాఖా మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, మండల టీడీపీ అధ్యక్షుడు మేకల సుధాకర్‌బాబు, తెలుగుయువత నాయకుడు ఉన్నం నరసింహారావు, మన్నెం వేణు, సర్పంచ్ కోట కుమారి తదితరులు పాల్గొన్నారు.

శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య



చందర్లపాడులో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య

రెవెన్యూ అధికారులను గ్రామాల్లోకి పంపడం అభినందనీయం

నందిగామరూరల్: రైతాంగ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ అధికారులను గ్రామాల్లోకి పంపడం అభినందనీయమని ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు అన్నారు. శనివారం కొణతమాత్మకూరు గ్రామంలో రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుమామాళ్ల మాట్లాడుతూ, రైతుల భూ సమస్యలు, రెవెన్యూ రికార్డుల్లో తప్పులు సరిచేసేందుకు అధికార యంత్రాన్ని రైతు ముంగిటకు చేర్చుతున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తహసీల్దార్ రామకృష్ణ, సర్పంచ్ మేడా కోటేశ్వరరావు, ఆత్మా చైర్మన్ జవ్వాజి భాస్కరరావు, విజయ్‌కుమార్, నరసింహారావు, ఆర్ఐ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా 12 మంది రైతులు దరఖాస్తులు అందజేశారు.



కొణతమాత్మకూరులో రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం

జీఎస్టీపై అయోమయంలో వ్యాపారులు

నందిగామరూరల్ : జీఎస్టీ చట్టంపై వాణిజ్య శాఖ అధికారులు వ్యాపారులకు సరైన అవగాహన కల్పించకపోవడంతో అయోమయంలో వ్యాపారాలు సాగిస్తున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నందిగామ, జగ్గయ్యపేట నియోజకర్గాల్లో జీఎస్టీ పరిధిలో సుమారు 4 వేల మంది లైసెన్సుదారులు ఉన్నారు. సుమారు 50 రోజులు గడిచినా జీఎస్టీ చట్టం పట్ల సరైన అవగాహన వ్యాపారుల్లో లేకపోవడంతో తలలు పట్టుకుంటున్నారు. ఈ నెల 20వ తేదీలోపు జీఎస్టీఆర్ త్రీబీ రిటర్న్ చివరిరోజు కావడంతో జీఎస్టీ పోర్ట్ సరిగ్గా పనిచేయకపోవడంతో వ్యాపారులు ఇబ్బంది పడ్డారు. సర్వర్ సామర్థ్యాన్ని పెంచితే వ్యాపారులకు ఇబ్బంది ఉండదని పలువురు వ్యాపారులు వాణిజ్య శాఖ అధికారులను కోరుతున్నారు. దీనిపై సీటీవో హరిబాబును వివరణ కోరగా సాంకేతిక కారణాల వల్ల సర్వర్ పనిచేయడం లేదని, వ్యాపారి చివరిరోజుల్లో కాకుండా ముందస్తుగా రిటర్న్ దాఖలు చేసుకోవాలని, వ్యాపార పరంగా జీఎస్టీ చట్టంపై ఏ సందేహాలున్నా తనను సంప్రదించాలన్నారు. సర్వర్ సామర్థ్యం పెంచే విషయంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతానని చెప్పారు.

లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు 24న

నందిగామ: కాపు కార్పొరేషన్ లబ్ధిదారులకు ఈనెల 24న మునిసిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వెడ్డెల్లి సాంబశివరావు శనివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి దరఖాస్తు చేయని లబ్ధిదారులు కూడా హాజరు కావచ్చని ఆయన తెలిపారు.

రూరల్ మండలంలో 21 నుంచి

నందిగామరూరల్: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈ నెల 21వ తేదీ నుంచి 31వ తేదీ వరకు మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కాపు కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుమమాలిని శనివారం చెప్పారు. 21వ తేదీన మాగల్లు, పెద్దవరం, గోళ్లముడి, సోమవరం, 23న అడవిరావులపాడు, లింగాల పాడు, తక్కెళ్లపాడు, మునగచర్ల, 28న పల్లగిరి, రాఘవాపురం, రుద్రవరం, కమ్మవారిపాలెం, 30న అంబారుపేట, చందాపురం, ఐతవరం, కేతవీరునిపాడు, కంచల అభ్యర్థులకు ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీవో చెప్పారు.

చేనేత హస్తకళ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నందిగామ: స్థానిక రైతుపేట వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో శనివారం చేనేత హస్తకళ ఎగ్జిబిషన్‌ను స్థానిక ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎగ్జిబిషన్‌లో చేనేత వస్త్రాలను ఆమె తిలకించారు మండల దేశం పార్టీ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు, షేక్ గౌస్ పాల్గొన్నారు.



ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ఎమ్మెల్యే

రైతుబజార్ల ధరలు

	నందిగామ	కంచికచర్ల
టమాటో	40	40
వంగ	24	26
బెండ	16	16
పచ్చిమిర్చి	21	21
బజ్జీ మిర్చి	20	23
కాకర	10	11
బీర	14	14
కాలిఫ్లవర్	18	17
క్యాబేజి	20	20
క్యారెట్	45	45
దొండ	22	22
బంగాళ దుంప	14	14
ఉల్లిపాయలు	23	21
గోరు చిక్కుళ్లు	20	20
దోస	12	12
సొరకాయ	8	10
అరటికాయ	8	8
చామ దుంప	26	25
మునగకాయ	5	5
కంద	24	26
బీట్‌రూట్	22	22
కీరదోస	18	18
బీన్స్	58	58
కాప్సికం	48	44
చిలకడ దుంప	22	25

దళిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

కంచికచర్లరూరల్: ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందిన దళిత రైతు మందా భాస్కరరావు కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా పలువురు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందిన భాస్కరరావు మృతదేహానికి శనివారం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. జడ్పీటీసీ సభ్యుడు కోగంటి బాబు, ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, రమేష్, దేవానందం తదితర నాయకులు, భాస్కరరావు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.



భాస్కరరావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ఆలయాల్లో శని త్రయోదశి పూజలు

నందిగామ : శని త్రయోదశిని పురస్కరించుకొని పట్టణంలోని పలు ఆలయాలలో భక్తులు శనీశ్వరుడికి పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు పెద్దయెత్తున బారులు తీరి రామలింగేశ్వరస్వామి ఆలయంలోనూ, సాయి అయ్యప్ప ఆలయం వద్ద నవగ్రహాలకు పూజలు నిర్వహించారు. శనీశ్వరుడికి తైలాభిషేకం చేశారు. భక్తులు పెద్దయెత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. అర్చకులు నవ గ్రహాలకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిం చారు. పట్టణంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్దయెత్తున స్వామివార్లకు పూజలు నిర్వహించారు.

గణపతి ఉత్సవాలకు ఏర్పాట్లు

నందిగామ : నందిగామ వాసవీ మార్కెట్‌లో 35వ గణపతి ఉత్సవాలకు ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. వాసవీ మార్కెట్‌లో ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఉత్సవాల కోసం హైదరబాద్ నుంచి పదిహేను అడుగుల భారీ బొజ్జగణపయ్య విగ్రహాన్ని తీసుకువచ్చారు. శివపార్వతుల నడుమ గణేషుడు విగ్రహన్ని సర్వాంగ సుందరంగా తయారు చేశారు. స్వామి విగ్రహన్ని దర్శించుకొనేందుకు భక్తులు పెద్దయెత్తున వాసవీ మార్కెట్‌కు తరలివస్తున్నారు.



వాసవీ మార్కెట్‌లో భారీ గణనాథుడు



ఫొటోగ్రఫీ దినోత్సవంలో పాల్గొన్న ఫొటోగ్రాఫర్లు

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

నందిగామ : ఫోటోగ్రఫీ కేవలం ఉపాధి మాత్రమే కాదని అది ఒక కళ అని రాష్ట్ర ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు మాదల రమేష్ అన్నారు. శనివారం స్థానిక ఫోటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచం ఫోటో గ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాదల మాట్లాడుతూ, ప్రస్తుత తరుణంలో ఫోటోగ్రఫీకి మంచి ప్రాధాన్యత ఉందన్నారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం సహకారం అందించాలన్నారు. ఈసందర్భంగా ఫోటోగ్రఫీ రంగంలో సేవలందించిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫీ సంఘం నాయకులు రఘు, రాంప్రసాద్, కృష్ణ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

What are the total marks scored...

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What value should come in place of the question mark (?) in the following questions?

1. $\frac{\sqrt{4356} \times \sqrt{?}}{\sqrt{6084}} = 11$
   (1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 81
2. $4\frac{1}{2} + \left(1 \div 2\frac{8}{9}\right) - 3\frac{1}{13} = ?$
   (1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$
   (5) None of these
3. $\left\{(441)^{\frac{1}{2}} \times 207 \times (343)^{\frac{1}{3}}\right\} \div \left\{(14)^2 \times (529)^{\frac{1}{2}}\right\} = ?$
   (1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50
4. –676.76 + 1237 + 897.34 – ? = 1294.25
   (1) 168.2 (2) 164.2 (3) 154.2 (4) 164.8
   (5) None of these
5. $\frac{(22 \times 5 + 8^2 + 4^2)^2}{12 \times 25 \times 6 \div 36 \times 2} + \frac{85 \times 240 \times 750}{51 \times 8 \times 100} + \frac{800 \times 289}{17 \times 25}$
   = ?
   (1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170

Direction (6-10): Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student→ Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Marketing (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Priti	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Priti in all the six subjects together?
   (1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these
7. What is the average marks scored in Reasoning by all the students?
   (1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these
8. Marks scored by Kumkum in Computer is **approximately** what percentage of marks scored by Alka in English?
   (1) 42% (2) 41% (3) 40% (4) 39%
   (5) None of these
9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Priti in Reasoning and Alka in Math?
   (1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these
10. What is the aggregate **approx** percentage of Poonam considering all the six subjects?
   (1) 47% (2) 54% (3) 57% (4) 50%
   (5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
   (1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33
12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
   (1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5
13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
   (1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25
14. 19 35 89 217 ? 899
   (1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467
15. 19 29 47 77 125 ?
   (1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 225
16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
   (1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these
17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
   (1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
   (4) 66 cm/s (5) 44 cm/s
18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
   (1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
   (5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :


1. (3) $\frac{\sqrt{4356} \times \sqrt{?}}{\sqrt{6084}} = 11$
   $\Rightarrow \frac{66 \times \sqrt{?}}{78} = 11$
   $\Rightarrow \sqrt{?} = \frac{78 \times 11}{66} = 13$
   $\therefore$? = 169
2. (1) $4\frac{1}{2} + \left(1 \div 2\frac{8}{9}\right) - 3\frac{1}{13} = ?$
   $= \frac{9}{2} + \left(1 \times \frac{9}{26}\right) - \frac{40}{13}$
   $= \frac{9}{2} + \frac{9}{26} - \frac{40}{13}$
   $= \frac{117 + 9 - 80}{26}$
   $= \frac{46}{26} = \frac{23}{13}$
3. (2) $\left[(441)^{\frac{1}{2}} \times 207 \times (343)^{\frac{1}{3}}\right] \div \left[(14)^2 \times (529)^{\frac{1}{2}}\right]$
   = (21 × 207 × 7) ÷ (196 × 23)
   $= \frac{21 \times 207 \times 7}{196 \times 23} = 6.75$
4. (5) –676.76 + 1237 + 897.34 – ? = 1294.25
   ⇒ 1457.58 – ? = 1294.25
   ⇒ ? = 1457.58 – 1294.25
   = 163.33
5. (4) $\frac{(22 \times 5 + 8^2 + 4^2)^2}{12 \times 25 \times 6 \div 36 \times 2} + \frac{85 \times 240 \times 750}{51 \times 8 \times 100}$
   $+ \frac{800 \times 289}{17 \times 25}$
   $= \frac{(110 + 64 + 16)^2}{100} + 375 + 544$
   $= \frac{36100}{100} + 919$
   = 919 + 361 = 1280

(6-10) :


6. (3) Required total
   $= 150 \times \frac{70}{100} + 120 \times \frac{50}{100} + 50 \times \frac{56}{100}$
   $+ 50 \times \frac{58}{100} + 100 \times \frac{57}{100} + 200 \times \frac{54.5}{100}$
   = 105 + 60 + 28 + 29 + 57 + 109
   = 388
7. (4) Required average
   $= \frac{50}{5 \times 100} \times (52 + 56 + 70 + 64 + 48)$
   $= \frac{1}{10} \times 290$
   = 29
8. (2) Required percentage (%)
   $= \left[\frac{50 \times \frac{54}{100}}{120 \times \frac{55}{100}} \times 100\right]\%$
   $= \left(\frac{27}{66} \times 100\right)\%$
   = 40.90% ≈ 41%
9. (5) Required difference
   $= \left(50 \times \frac{52}{100} + 200 \times \frac{57}{100}\right) -$
   $\left(50 \times \frac{56}{100} + 150 \times \frac{48}{100}\right)$
   = (26 + 114) – (28 + 72)
   = 140 – 100 = 40
10. (4) Total marks obtained by Poonam
   $= 150 \times \frac{56}{100} + 120 \times \frac{40}{100} + 50 \times \frac{48}{100} + 50 \times \frac{46}{100} + 100 \times \frac{53}{100} + 200 \times \frac{52.5}{100}$
   = 84 + 48 + 24 + 23 + 53 + 105
   = 337
   $\therefore$ Required % $= \left(\frac{337}{670} \times 100\right)\%$
   = 50.29 %
   ≈ 50%

(11-15) :

11. (2) The number series is as follows
   3 × 2 + 5 = 11
   11 × 3 – 6 = **27**
   27 × 4 + 7 = 115
   115 × 5 – 8 = 567
   567 × 6 + 9 = 3411
12. (4) The number series is as follows:
   326.34375 ÷ 1.5 + 1.5 = 219.0625
   219.0625 ÷ 2.5 + 2.5 = 90.125
   90.125 ÷ 3.5 + 3.5 = 29.25
   29.25 ÷ 4.5 + 4.5 = 11
   11 ÷ 5.5 + 5.5 = **7.5**
13. (4) The number series is as follows:
   5 × 4 + 3 = 23
   7 × 3 + 3 = 24
   9 × 2 + 3 = **21**
   11 × 1 + 3 = 14
14. (5) The number series is as follows :
   $19 + 2 \times 2^3 = 35$
   $35 + 2 \times 3^3 = 89$
   $89 + 2 \times 4^3 = 217$
   $217 + 2 \times 5^3 =$ **467**
   $467 + 2 \times 6^3 = 899$
15. (3) The number series is as follows:



16. (1) Let the no. of filler pipe = x
   $\therefore$ No. of empty pipe = $8 - x$
   ATQ. $\frac{8 - x}{6} - \frac{x}{8} = \frac{1}{6}$
   $\Rightarrow \frac{4(8 - x) - 3x}{24} = \frac{1}{6}$
   $\Rightarrow 32 - 4x - 3x = 4$
   $\Rightarrow 7x = 28$
   $\Rightarrow x = 4$
17. (4) Let the speed of smaller wheel = x cm/s
   In 10 sec, it will cover $10x$ cm.
   $\therefore$ Distance covered by the smaller wheel in one revolution
   $= 2 \times \frac{22}{7} \times 3.5 = 22$ cm
   $\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec
   $= \frac{10x}{22} = \frac{5x}{11}$ .... (i)
   Distance covered by bigger wheel in 10 sec = $(1980 - 10x)$ cm
   $\therefore$ No. of revolutions made by bigger wheel in 10 sec $= \frac{1980 - 10x}{44}$ ....(ii)
   ATQ.
   $\frac{5x}{11} = \frac{1980 - 10x}{44}$
   $\Rightarrow 20x + 10x = 1980$
   $\Rightarrow 30x = 1980$
   $\Rightarrow x = \frac{1980}{30} = 66$ cm/sec.
18. (3)



Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 27
హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ ఖాళీలు: 20
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్ఆర్‌డి/ హెచ్ఆర్ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ ఖాళీలు: 5
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ ఖాళీలు: 2
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)
ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్/ రోల్ నెం వచ్చిన తరవాతనే ఓఎన్‌జిసికి అప్లయ్ చేసుకోవాలి
యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
యుజిసి నెట్ 2017 : నవంబరు 5
యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in
ఓఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి
ఓఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
ఓఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో
వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్‌ఎఫ్‌ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్‌ఎఫ్‌ఎల్)- **మేనేజ్‌మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 36**
విభాగాలవారీ ఖాళీలు: హెచ్ఆర్ 12, మార్కెటింగ్ 24
వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు
అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబిఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబిఏ/ పీజీడిబిఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న
పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు
దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్/ దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6
వెబ్‌సైట్: www.nationalfertilizers.com

అడ్మిషన్స్

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు)- కింది **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంట లెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా/ కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్) **అర్హత:** డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in

సినిమాలు

కమల : జయ జానకీ నాయక
నటరాజ్ ఏసీ : లై
సాయికృప : నేనే రాజు నేనే మంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 30,150 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,738 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.40,500 (కేజీ)

మంత్రి అచ్చెన్నకు ఎన్ఎంయూ నేతల కృతజ్ఞతలు



మంత్రి అచ్చెన్నాయుడితో జగ్గయ్యపేట ఎన్ఎంయూ నేతలు

జగ్గయ్యపేట: సమైక్యాంధ్ర ఉద్యమ కాలాన్ని స్పెషల్ క్యాజువల్ లీవ్‌గా ప్రకటిస్తూ ప్రభుత్వం జీవో ఇచ్చినందుకు కృతజ్ఞతలుగా స్థానిక ఎన్ఎంయూ నేతే చిలక నాగేశ్వరరావు, ఘంటా భాస్కరరావుల నేతృత్వంలో కార్మిక నేతలు మంత్రి అచ్చెన్నాయుడును కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయులకు అభ్యాసన శిక్షణ

జగ్గయ్యపేట: ప్రాథమిక విద్య బోధించు ఉపాధ్యాయులకు తరగతులు, సబ్జెక్టుల వారీగా అభ్యసనా కార్యక్రమాలు 21, 22 తేదీల్లో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఆయా స్కూల్ కాంప్లెక్సుల్లో జరుగుతాయని ఎంఈవో రవీంద్ర తెలిపారు. ఉపాధ్యాయులు వారికి కేటాయించిన రోజుల్లో తప్పనిసరిగా అభ్యాసన కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు.

● **జగ్గయ్యపేటరూరల్:** ప్రాథమికస్థాయి ఉపాధ్యాయులకు సబ్జెక్టుల వారీగా అభ్యాసన రెండురోజులు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంఈవో రవీంద్ర తెలిపారు.. 21, 22 తేదీల్లో నిర్వహించే కార్యక్రమానికి ఆయా పాఠశాలల కాంప్లెక్స్ ఉపాధ్యాయులు హాజరుకావాలని సూచించారు.

ఉదయభాను, చిన్నాల ప్రచారం

జగ్గయ్యపేట: కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఇంటూరి చిన్నాలు పాల్గొన్నారు. పలు ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి వైసీపీ అభ్యర్థి శిల్పాను గెలిపించాలని కోరారు. భీమవరం సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, అప్పిరెడ్డి, పీవీ భాస్కర్, సాంబలు పాల్గొన్నారు.

రెవెన్యూ గ్రామ సభలు

జగ్గయ్యపేటరూరల్: మండలంలోని బులసుపాడు, త్రిపురవరం గ్రామాల్లో డిప్యూటీ తహసీల్దార్ కొండలరావు ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు. వివిధ సమస్యలపై రైతులనుంచి ఆర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో జడ్‌పీటీసీ పంచాయతీ కార్యదర్శి రవి, వీఆర్వోలు సూర్యప్రకాశరావు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకం వివాదానికి తెర దించాలి

జగయ్యపేట మండలంలోని తక్కెళ్లపాడు వద్ద పాలేరు నదిపై 25 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఎత్తిపోతల పథ కాన్ని పరిశీలించి రెండు రాష్ట్రాల మధ్య వస్తున్న వివాదానికి తెర దించాల్సిందిగా తెలంగాణ రాష్ట్రమంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు అన్నవరం గ్రామానికి చెందిన దుర్గంపూడి రాంబాబుకు విజ్ఞప్తి చేశారు. ఆయన దానిపై సానుకూలంగా స్పందించినట్లు రాంబాబు తెలిపారు. **- జగ్గయ్యపేటరూరల్**



ఘన సన్మానం

ఉత్తమ సీడీపీవోగా స్వాతంత్ర్య దినోత్సవం రోజు జ్ఞాపికను అందుకున్న సీడీపీవో గ్లోరిని శనివారం చిల్లకల్లులోని కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్స్ తదితరులు పాల్గొన్నారు. **- జగ్గయ్యపేటరూరల్**



రైల్వే శాఖ నిర్లక్ష్యం-పూర్తికాని అండర్‌పాస్ పనులు

■ విద్యానగర్, ధనంబోడు కాలనీ వాసులకు నరకం ■ బురదకయ్యలుగా మట్టి రోడ్లు



రైల్వే ట్రాక్ మార్జిన్‌లో ప్రమాదకరంగా వెళ్తున్న ఆటో



అసంపూర్తిగా రైల్వే అండర్‌పాస్



గుంతల మయంగా దనంబోడు రోడ్డు

జగ్గయ్యపేట:
రైల్వే శాఖ నిర్లక్ష్యం పట్టణ శివారు ధనంబోడు హౌసింగ్ కాలనీ, విద్యానగర్ వాసులకు నరకం చూపిస్తోంది. రైల్వే కట్ట అవతల ఉన్న ధనంబోడు హౌసింగ్ కాలనీ వాసులు సౌలభ్యం కోసం, పహారా లేని రైల్వే గేటు వద్ద ప్రమాదాల నివారణకు రైల్వేశాఖ అండర్‌పాస్‌ను ఏర్పాటు చేసింది. అండర్‌పాస్‌ను ఏర్పాటు చేసిన అధికారులు దానికి అప్రోచ్ రోడ్లు నిర్మించకపోవటంతో ఆ ప్రాంత వాసులకు రాకపోకలు బంద్ అయ్యాయి. అప్పటి మునిసిపల్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యలు స్థానిక రైల్వే అధికారులకు పలుసార్లు ఫిర్యాదు చేశారు. తాతయ్య చేసిన ఫిర్యాదుతో కదిలిన రైల్వే ఉన్నతాధికారులు అప్రోచ్‌ల నిర్మాణానికి ముందుకు వచ్చారు. అప్రోచ్‌ల నిర్మాణం మూడు నెలలుగా నత్తనడకన సాగటంతో ధనంబోడు, విద్యానగర్ వాసులు రాకపోకలు దుర్భరంగా మారాయి. ఎస్జీఎస్ కళాశాల పక్కనుంచి రైల్వేస్టేషన్‌కు వేసిన సిమెంట్ రోడ్డులో, జగ్గయ్యపేట-ముక్త్యాల మెయిన్‌బైపాస్ అప్రోచ్‌ల మీదగా వాహనాల రాకపోకలు సాగిస్తున్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు అసలు అంతంత మాత్రం మట్టి రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. కట్ట అవతల నుంచి ధనంబోడు కాలనీ వెళ్లే రోడ్డుతో పాటు, రైల్వే ట్రాక్ పక్క నుంచి ఉన్న రోడ్లు పూర్తిగా గుంతల మయం అయ్యాయి. ఈ రోడ్డులో మండవ ఇంజనీరింగ్ కళాశాల ఉండటంతో కళాశాల బస్సులు నిత్యం తిరుగుతూ ఉంటాయి. కాలనీ వాసులు జగ్గయ్యపేట పట్టణంలోకి రావాలంటే ఆటోలే శరణ్యం. ఆటోలు ఆ రోడ్డులో బురదలో కూరుకు పోతున్నాయి. పట్ట పగలే ప్రయాణం నరకం చూపిస్తుంటే రాత్రి వేళ చీకట్లో పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. ప్రమాదాల నివారణకు రైల్వే శాఖ ఏర్పాటు చేసిన అప్రోచ్ నేడు ప్రమాదాలకు కారణమవుతోంది. పురపాలకసంఘం సైతం ఈ రోడ్డుకు ప్రత్యామ్నాయం చూపలేని పరిస్థితి. ఈ రోడ్డేకాదు అండర్‌పాస్ వద్దకు వెళ్లే ప్రధానమైన రోడ్డు బురదకయ్యగా మారి, కాలుపెడితే తిరిగి తీసుకోలేని దుస్థితిలో ఉంది. రైల్వేశాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి యుద్ధ ప్రాతిపదికన అప్రోచ్‌ల నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



రూపురేఖలు కోల్పోయిన విద్యానగర్ రోడ్డు

మహిళా విద్యాభివృద్ధియే వాగ్దేవి కళాశాలల లక్ష్యం

సెక్రటరీ/కరస్పాండెంట్ బుస్సా సరిత



మాట్లాడుతున్న వాగ్దేవి కళాశాల ప్రిన్సిపాల్ బుస్సా సురేష్



జగ్గయ్యపేట: మహిళల విద్యాభివృద్ధి కోసమే వాగ్దేవి మహిళా కళాశాలను స్థాపించినట్టు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ బుస్సా సరిత అన్నారు. స్థానిక శ్రీశేషాచల వెంకటేశ్వరస్వామి, వీరవల్లి కోటేశ్వరరావు, వెంకట రత్నమ్మ కల్యాణ మండపంలో శనివారం వాగ్దేవి జూనియర్, డి గ్రీ కళాశాలల ఫ్రెషర్స్‌డే వేడుకల్లో ఆమె మాట్లాడారు. ఏ రంగంలోను మహిళలు తీసిపోరని నిరూపిద్దామని ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి సరిత అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ బుస్సా సురేష్ మాట్లాడుతూ చక్కటి నైతిక విలువలు, క్రమశిక్షణతో, ఓ బాధ్యతతో కళాశాలను పూర్తి సేవాభావంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ర్యాగింగ్ వంటివి తమ కళాశాలకు తెలియవని అన్నారు. ఈ సందర్భంగా జూనియర్ ఇంటర్, ప్రథమ డిగ్రీ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ సీనియర్ ఇంటర్, ద్వితీయ, తృతీయ సంవత్సరం, డిగ్రీ విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. మిమిక్రి, హాస్య గుళికలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు పాల్గొని ప్రసంగించారు.



విద్యార్థినుల ఆనంద నృత్యాలు



గ్యాస్ సమాచారం

లక్ష్మిగ్యాస్ ఏజన్సీ: 19వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

వైష్ణవి గ్యాస్ ఏజన్సీ: 19వ తేదీవరకు గ్యాస్ బుక్‌చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

సినిమాలు

ద్వారకా - నేనేరాజు-నేనేమంత్రి

తిరుమల - ఆనందోబ్రహ్మ

సత్యనారాయణ - జైజానకినాయక

మినీసత్యనారాయణ - ఫిదా

వర్షం సాకు.. పాఠశాలకు సెలవు

- ఐదేళ్లుగా రంగంపేట ప్రాథమిక పాఠశాల పరిస్థితి ఇదే
- విద్య నేర్పరు, 'భోజనం' పెట్టరు

బలివే శివారు రంగంపేట ప్రాథమిక పాఠశాలకు వర్షం వస్తే సెలవే. ఐదేళ్లుగా పాఠశాల పరిస్థితి ఇదే. కొద్దిపాటి వర్షం పడితే సిబ్బందికి, ఉపాధ్యాయులకు పండగే.



వర్షం వస్తుందని మూసేసిన రంగంపేట పాఠశాల

ముసునూరు : పాఠశాల వరండా శిథిలావస్థకు చేరుకోవడంతో వర్షం పడుతుం దనే సాకుతో ఉపాధ్యాయులు పాఠశాలకు రావడం లేదు. పాఠాలు నేర్పకపోగా పిల్లలకు మధ్యాహ్నం భోజనం కూడా పెట్టని పరిస్థితి నెలకొంది. సాధారణంగా వర్షం కురిసినా పాఠశాల గదుల్లో నీటి చుక్క పడదు. వర్షం సాకుతో పాఠశాలలో పని చేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు మూసివేసి వెళ్లి పోతున్న సందర్భాలు అనేకం.

ఈ విషయాన్ని గ్రామస్థులు ఆంధ్రజ్యోతి దృష్టికి తీసుకువచ్చారు. ఇష్టారాజ్యంగా పాఠశాలలకు సెలవులు ఇచ్చి మూసివేయడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పాఠశాలను సందర్శించిన సమయంలో మూసిఉండటం గమనార్హం. ఈ పాఠశాలలో 27 మంది విద్యార్థులు చదువుతున్నారు. వర్షంపడితే మధ్యాహ్నం భోజనం కూడా పెట్టడం లేదని తెలిపారు. ఎంఈవోను వివరణ కోరగా పాఠశాల భవనం శిథిలమవ్వడం వల్లనే సెలవులు ఇస్తున్నామని వివరణ ఇచ్చారు.



పుట్రేలలో కూలిన ఇల్లు, బాధితులు

వర్షాలకు కూలిన ఇల్లు

విస్సన్నపేట : గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పుట్రేల గ్రామంలోని బీసీ కాలనీలో ఒక ఇల్లు కూలింది. కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో ప్రాణాలతో బయటపడ్డారు. కురుస్తున్న వర్షాల వల్ల ఇల్లు నాని కూలిపోయినట్లు జరిగిందని పుచ్చా వెంకటేశ్వరరావు తెలిపారు. రెవెన్యూ అధికారులకు తెలియజేశామన్నారు. పేద కుటుంబమైన తమను రెవెన్యూ అధికారులు ఆదుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.



పాస్‌పుస్తకాలను అందజేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ తదితరులు

మీ ఇంటికి మీ భూమిలో అర్జీల వెల్లువ

ముసునూరు : రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, ఎంపీపీ మల్లిపెద్ది విజయమధుసూదనరావు, జడ్పీటీసీ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వరరావు అన్నారు. కాట్రేనిపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ సొంగా వెంకటేశ్వరరావు అధ్యక్షతన మీ ఇంటికి మీ భూమి గ్రామసభ జరిగింది. పట్టాదార్ పాస్ పుస్తకాలకు 34 అర్జీలు, అడంగల్ సవరణకు 48 అర్జీలు, ఆధార్ అనుసంధానానికి నాలుగు అర్జీలు, సర్వేకి రెండు అర్జీలు, ఇతర సమస్యలపై మరో రెండు అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ కె.బి.సీతారామ్ తెలిపారు. సొసైటీ అధ్యక్షులు సూర్యదేవర నర సింహారావు, ఈవోపీఆర్డీ శంకర్‌రావు, టీడీపీ నాయకులు దేవినేని ఢలరామ్, బుజ్జి, శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.



డిజిటల్ విద్యావిధానాన్ని వివరిస్తున్న ఎంఈవో వెంకటరత్నం

డిజిటల్ విద్యా విధానం ప్రయోజనకరం

విస్సన్నపేట : డిజిటల్ విద్యా విధానం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని ఎంఈవో వెంకటరత్నం అన్నారు. విస్సన్నపేట మెయిన్ స్కూల్లో డిజిటల్ విద్యావిధానాన్ని శనివారం వెంకటరత్నం ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.మహిళామణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిజిటల్ విద్యా విధానం ప్రాముఖ్యతను వెంకటరత్నం వివరించారు. నరసాపురం పాఠశాలలో డిజిటల్ విద్యావిధానాన్ని ప్రారంభిస్తామన్నారు. ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మంకొల్లులో మీఇంటికి మీభూమి

చాట్రాయి : మంకొల్లులో శనివారం మీఇంటికి మీభూమి గ్రామసభ జరిగింది. తహసీల్దార్ షాకీర్‌ఉన్నీసాబేగం మాట్లాడుతూ రైతులు అవగాహనతో భూముల రికార్డుల్లో తప్పులు సవరించుకోవాలని కోరారు. పలువురు రైతులు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పేరం బసవయ్య, జన్మభూమి కమిటీ సభ్యుడు చెలికాని కృష్ణారావు, వీఆర్వో పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాల పరిశీలన

చాట్రాయి : చనుబండలో మరుగుదొడ్ల నిర్మాణాలను శనివారం ఉపాధి హామీ పథకం ఈసీ జానకిరామయ్య పరిశీలించారు. వివిధ దశల్లో వున్న 56 మరుగుదొడ్లను పరిశీలించి లబ్ధిదారులకు సూచనలు చేశారు. ప్రజారోగ్యమే లక్ష్యంగా ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించాలనే లక్ష్యంతో ప్రభుత్వం యూనిట్ కు రూ.15వేలు మంజూరు చేస్తోందని, సద్వినియోగం చేసుకుని గ్రామాన్ని వోడీఎఫ్‌గా ప్రకటించటానికి సహకరించాలని కోరారు. ఆయన వెంట మండల టీడీపీ ప్రచార కార్యదర్శి నక్కా రాము ఉన్నారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు 22న

చాట్రాయి : 2017-18 సంవత్సరం ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి ఈనెల 22, 23 తేదీల్లో చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎమ్డీవో నాగేశ్వరరావు తెలిపారు. ఎస్సీ దరఖాస్తుదారులకు 22న ఉదయం 10.30 గంటలకు, కాపు దరఖాస్తు దారులకు మధ్యాహ్నం 2.30 గంటలకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. 23వ తేదీ ఉదయం 10.30 గంటలకు బీసీ దరఖాస్తుదారులకు, మధ్యాహ్నం 2.30 గంటలకు ఎస్టీ, ముస్లిం, మైనార్టీ దరఖాస్తుదారు లకు ఇంటర్వ్యూలు జరుగుతాయని, అభ్యర్థులు అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలని ఎమ్డీవో కోరారు.



రేగళ్ల నవ్యశ్రీ



కె.ఈశ్వర్

ముగ్గురికి ట్రిపుల్ ఐటీలో సీటు

చాట్రాయి : చివరి కౌన్సెలింగ్‌లో చాట్రాయి గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థినిలు ట్రిపుల్ ఐటీకి ఎంపిక అయ్యారు. చాట్రాయి జడ్పీహైస్కూల్ ఎస్సీ విద్యార్థి దొడ్డే మనీషా ఒంగోలు ట్రిపుల్ ఐటీకి, వికాస్ స్కూల్ విద్యార్థిని రేగళ్ల నవ్యశ్రీ నూజివీడు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులను గ్రామ ప్రముఖులు, ఉపాధ్యాయులు అభినందించారు.

వేల్పుచర్లలో..

ముసునూరు : వేల్పుచర్ల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి కె.ఈశ్వరఉమామహేశ్వరరావు నూజివీడు ట్రిపుల్ ఐటీలో సీటు సాధించాడు. మూడో విడత కౌన్సెలింగ్‌లో సీటు సాధించిన ఈశ్వర ఉమామహేశ్వరరావును ప్రధానోపాధ్యాయులు నాగేంద్రరావు అభినందించారు.



విస్సన్నపేట, మర్లపాలెంలలో అవగామన ర్యాలీలు

సారా కాచినా, విక్రయించినా కఠిన చర్యలు

విస్సన్నపేట : నాటుసారా కాసినా, అమ్మినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ వి.టి.వి.వి సత్యనారాయణ అన్నారు. నాటు సారా కేసుల్లో చిక్కితే రేషన్ కార్డులను రద్దు చేయడంతో పాటు ఇంటికి విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని హెచ్చరించారు. విస్సన్నపేట, చాట్రాయి, రెడ్డిగూడెం మూడు మండలాల పరిధిలో బెల్టుషాపులు నిర్వహించరాదని హెచ్చరిస్తూ శనివారం ఎక్సైజ్ అధికారులు ర్యాలీ నిర్వహించారు.

బెల్టుషాపుల నిర్మూలనపై అవగాహన ర్యాలీలు

చాట్రాయి : మండలంలోని మర్లపాలెం, చిత్తపూరు గ్రామాల్లో ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో శనివారం బెల్టుషాపుల నిర్మూలనపై అవ గాహన ర్యాలీలు నిర్వహిం చారు. విస్సన్నపేట ఎక్సైజ్ ఎస్సై సుభానీ మాట్లాడుతూ ప్రభుత్వం కోట్ల రూపాయాల ఆదాయాన్ని వదలుకుని బెల్టుషాపుల రహిత ఆంధ్రప్రదేశ్‌కు కృషి చేస్తోందన్నారు.

ఇ-పోస్ విధానంలోనే ఎరువులు విక్రయించాలి

నూజివీడు రూరల్ : ఎరువుల దుకాణం డీలర్లు తప్పనిసరిగా ఎరువుల అమ్మకాలను ఇ-పోస్ ద్వారా మాత్రమే విక్రయాలు జరపాలని జేడీఏ కార్యాలయ ఏవో చందు అన్నారు. నూజివీడు వ్యవసాయశాఖ కార్యాల యం వద్ద ఎరువుల దుకాణం డీలర్లకు ఈ-పోస్ విధానంపై అవగాహన కల్పిం చేందుకు సమావేశాన్ని నిర్వహించారు. డీలర్లకు ఏడీఏ నిషాద్‌అహ్మద్, కె.చందు ఈపోస్ పనితీరు, వినియోగం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. నూజివీడు, ముసునూరు, ఆగిరిపల్లి, బాపుల పాడు మండలాల వ్యవసాయశాఖ ఏవోలు, ఏఈవోలు, ఎంపీఈవోలు, డీలర్లు పాల్గొన్నారు.

విస్సన్నపేటలో.. మండల వ్యవసాయశాఖ అధికారిణి ఏ.చాముండేశ్వరి అధ్యక్షతన శనివారం ఎరువుల డీలర్లకు అవగాహన సదస్సు జరిగింది. మచిలీపట్నం వ్యవసాయ శాఖ కార్యాలయం టెక్నికల్ అధికారి కె.చందు ముఖ్య అతిథిగా హాజరై ఇ-పోస్ విధానంలో ఎరువుల అమ్మకాలపై అవగాహన కల్పించారు. చాట్రాయి ఏవో సూరిబాబు, రెడ్డిగూడెం ఏవో సంధ్యారాణి, మూడు మండలాల ఏఈవోలు, డీలర్లు పాల్గొన్నారు.

తహసీల్దార్ సీతారామ్‌కు ఘనసన్మానం



ముసునూరు : ఉత్తమ సేవాపతకం అందుకున్న సందర్భంగా తహసీల్దార్ కె.బి.సీతారామ్‌ను శనివారం కాట్రేనిపాడు టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఎంపీపీ మల్లిపెద్ది విజయమధుసూదనరావు, మాజీ సర్పంచ్ బొమ్మకంటి శ్యామలరావు, గ్రామపార్టీ అధ్యక్షులు మొక్కపాటి బుజ్జి, టీడీపీ నాయకులు రాపర్ల బాలకృష్ణ, పర్వతనేని సాంబశివరావు, రాపర్ల ప్రతాప్‌తో పాటు వేల్పుచర్ల ఎంపీటీసీ సభ్యుడు శ్రీరామచంద్ర తదితరులు తహసీల్దార్ కె.బి. సీతారామ్‌ను దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. జడ్పీటీసీ సభ్యులు చిలుకూరి వెంకటేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షులు దేవినేనిఢలరామ్‌లు పాల్గొన్నారు.

రైతుబజార్ ధరలు

వంగ - రూ. 19	పచ్చిమిర్చి - రూ.21	కంద - రూ.28
బెండ - రూ.17	బంగాళదుంప - రూ.17	క్యారెట్ - రూ.28
బీర - రూ.13	చామదుంప - రూ.29	దొండ - రూ.17
కాకర - రూ.13	ఉల్లిపాయలు - రూ.24	ఆకుకూర కట్టలు - రూ.2
టమాట - రూ.40	దోస - రూ.15	చిక్కుడు - రూ.24
		బీట్‌రూట్ -25
		బీన్స్ - రూ.60

ఎన్‌సీసీ శిక్షణ శిబిరం ప్రారంభం

నూజివీడు టౌన్ : ఆంధ్రా గరల్స్ బెటా లియన్ ఎన్‌సీసీ వార్షిక శిక్షణ శిబి రాన్ని శనివారం ప్రారం భించారు. కమాండింగ్ ఆఫీసర్ కెప్టెన్ గుగమాలతి ప్రారం భించగా, కె.వి.మృత్యుంజయ, పరాగ్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.


నిబంధనలు అతిక్రమించి వెళ్తున్న ఆటో


రోడ్లపైనే వాహనాల పార్కింగ్

నిబంధనలు బేఖాతర్

- వన్‌వే పాటించరు!
- ఇష్టారాజ్యంగా పార్కింగ్
- సిబ్బంది కొరత
- ట్రాఫిక్ సమస్య జటిలం!

(నూజివీడు టౌన్)

నూజివీడు పట్టణంలో వన్‌వే నిబంధనలు ఉన్నా ట్రాఫిక్ నియంత్రణ లేదు. పార్కింగ్, వన్‌వేలను నిబంధనలు అతిక్రమించి వాహనాలు నిలపడం, రాకపోకలు సాగించడమే దీనికి కారణం. పూల మార్కెట్ సెంటర్ నుంచి చిన్నగాంధీ బొమ్మ సెంటర్ వైపు, పీజీ సెంటర్ నుంచి ద్వారకా ఎస్టేట్ వైపు వన్‌వే పోలీసులు అమలు పరుస్తున్నా ఎవరూ పాటించడం లేదు.

మరోవైపు ఆటోవాలాలు నిబంధనలు పట్టించుకోకపోవడంతో ట్రాఫిక్ సమస్య మరింత అధ్వానంగా మారుతోంది. ఆటోవాలాలు యుటర్న్ తీసుకునే రద్దీగాఉండే చిన్నగాంధీ బొమ్మ సెంటర్, జంక్షన్ బస్టాండు సెంటర్‌లలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. దీనికి తోడు పట్టణంలోని ఆంధ్రా బ్యాంకు, ఎస్‌బీఐ సెంటర్‌లలో పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో వినియోగదారు లు రోడ్డుపైనే తమ వాహనాలను ఇష్టారాజ్యంగా నిలిపి వేయడంతో సమస్య మరింత తీవ్రమ వుతోంది.

ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలి...

జమిందారీ కాలం నాటి రహదారులు, పెరిగిన వాహనాల రద్దీ నేపథ్యంలో నూజివీడు పట్టణానికి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాల్సిందిగా గత రెండు దశాబ్దాలుగా ప్రతిపాదనలు పంపుతు న్నా మని పోలీస్ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. అయితే, అది ఆచరణలో మాత్రం కానరావడం లేదు. నూజివీడు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది కొరత, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ లేకపోవడం తదితర కారణాలు నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కావడం లేదు.

దసరా వేడుకలు దగ్గరపడుతుండటంతో విజయవాడ మీదుగా వెళ్ళే వాహనాలను నూజివీడు వైపు మళ్ళించటం ప్రతి ఏటా జరిగేదే. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. నిబంధనలు ఖచ్చితంగా అమలు పర్చటంతో పాటు నూజివీడు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది కొరతను నివారించి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.


మరుగుదొడ్ల నిర్మాణాలపై అవగాహన కల్పిస్తున్న స్వచ్ఛభారత్ బృందం

నూరు శాతం మరుగుదొడ్ల నిర్మాణం జరగాలి

ముసునూరు : ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణాలకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని సంపూర్ణ పారిశుధ్యానికి సహకరించాలని కో-ఆర్డినేటర్ పురుషోత్తం అన్నారు. శనివారం చెక్కపల్లి, లోపూడి, చింతలవల్లి గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న మరుగు దొడ్లను జిల్లా స్వచ్ఛ ప్రేరక్ అనూష, ఎంపీడీవో కె.పార్థసారథి లతో కలిసి ఆయన పరిశీలించారు. మరుగుదొడ్ల నిర్మాణాలను ప్రతి ఒక్కరూ చేపట్టి స్వచ్ఛభారత్ లక్ష్యాన్ని నెరవేర్చడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలన్నారు. మండంలో మరుగుదొడ్ల నిర్మాణాలు నూరుశాతం పూర్తయ్యే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వ యంతో పనిచేయాలని కోరారు. వెలుగు వీవో పద్మ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్

ప్రభుత్వ పథకాలను ప్రజలకందించాలి

నూజివీడు టౌన్ : ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువచేసేందుకు అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో ముసునూరు మండలం గోపవరానికి చెందిన పులిచర్ల కృష్ణకుమారికి సీఎం సహాయనిధి చెక్కును శనివారం ఆయన అందజేశారు. అనారోగ్య కారణంగా బాధపడుతున్న కృష్ణకుమారి వైద్యఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యేను ఆశ్రయించగా సీఎం రిలీఫ్‌ఫండ్ నుండి రూ.40 వేలను మంజూరు చేయించడంతో సంబంధిత చెక్కును బాధితురాలికి అందించారు.


ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంలో ఫొటోగ్రాఫర్లు

విస్సన్నపేటలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

విస్సన్నపేట : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం విస్సన్నపేటలో ఘనంగా నిర్వహించారు. మండల ఫొటోగ్రఫీ సంఘం అధ్యక్షులు బోనం మహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా సిటి కేబుల్ అధినేత కె.చక్రవర్తి, కె.చెన్నారెడ్డి హాజరయ్యారు. ఫొటోగ్రాఫర్లు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని విని యోగిస్తూ ముందుకువెళ్ళాల్సిన అవసరాన్ని చక్రవర్తి వివరించారు. ప్రభుత్వం సబ్సిడీ రుణాలు మంజూరుచేసి ఆదుకోవాలని చక్రవర్తి, చెన్నారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఫొటోగ్రాఫర్లు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఫొట్రోగ్రఫీ సంఘం కార్యదర్శి ఎస్.కె చాన్‌బాషా, కోశాధికారి రాము, సహకార్యదర్శి గోవర్ధన్, ఉపాధ్యక్షులు లోకేశ్వరరెడ్డి, సంఘసభ్యులు, ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

డబ్బులిస్తేనే పనులు చేస్తారా?

విద్యుత్ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

నూజివీడు : పైసలిస్తేనే ట్రాన్స్‌కో అధికారులు పని చేస్తారనేలా నియోజకవర్గంలో ట్రాన్స్‌కో అధికారుల తీరు ఉందని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నూజివీడు ఆర్ అండ్ బి అతిథి గృహంలో నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యలపై ట్రాన్స్‌కో అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పలు ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చినా ట్రాన్స్‌కో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవ హరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరులో రూ.10 వేలు ఇస్తేనే రైతుకు ఎస్టిమేషన్లు చేతికి అందుతున్నాయని, విద్యుత్ కోతలు యదావిధిగా కొన సాగుతున్నాయని ఎస్ఈ దృష్టికి తీసుకువెళ్ళి 15 రోజులు గడుస్తున్నా స్పందించడం లేదన్నారు. దీన్ని చూస్తే లంచాలు అధికారిక వ్యవహారంగా మారాయని భావించాల్సి వస్తోంద అన్నారు. ముసునూరు మండలం చిల్లబోయినపల్లిలో రైతులు వ్యవసాయ కనెక్షన్‌లకు డీడీలు తీసి సం వత్సరాలు నేటికీ ఆచరణలోకి రాలేదని, అదే పక్కజిల్లాల్లో డీడీ కట్టిన రోజునే విద్యుత్ కనెక్షన్లు మంజూరవుతున్నాయన్నారు. ఎమ్మార్‌అప్పారావు కాలనీలో విద్యుదాఘాతంతో ముగ్గురు మృతి చెందగా రూ.2లక్షలు చొప్పున నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడుస్తున్నా ఇవ్వకపోవడాన్ని ట్రాన్స్‌కో అధికారులను ఎమ్మెల్యే నిలదీశారు. నూజివీడు డివిజన్‌పరిధిలోని ఏడీఈలు సత్యనారాయణ, వాసు, వెంకట్రావు, ఏఈలు వీరబాబు, రమేష్, మురళీకృష్ణ, పిచ్చేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అప్రమత్తతతో అగ్నిప్రమాదాల నివారణ

నూజివీడు టౌన్ : అప్రమత్తంగా ఉంటే అగ్ని ప్రమాదాలను చాలా వరకు నివారించ వచ్చని జిల్లా అగ్నిమాపకదళ అధికారి డి.నిరంజన్‌రెడ్డి అన్నారు. నూజివీడు ట్రిపుల్ ఐటీలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఫైర్‌సేఫ్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నూజివీడు ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ వి.వి.దాసు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. డి.నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ మానవ తప్పిదాలతో జరిగే అగ్నిప్రమాదాల్లోనే నష్టం అధికంగా ఉంటుందన్నారు. ప్రమాదాల నివారణకు డిజాస్టర్ మేనేజ్‌మెంట్ చట్టం-2005లో జాతీయ స్థాయిలో ఒక సంస్థను ఏర్పాటు చేశారన్నారు. హుద్‌హుద్ తుఫాన్ సందర్భంగా నష్టాలను తగ్గించగలి గామంటే డిజాస్టర్ మేనేజ్‌మెంట్ వల్లే సాధ్యమైందన్నారు. జిల్లా ప్రత్యేక వక్త టి.శ్రీనివాస్, పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను నిర్వహించారు.

ఏపీడీ కార్యాలయ అటెండర్ మృతి


బాబురావు (ఫైల్ ఫొటో)

నూజివీడు రూరల్ : నూజివీడు క్లస్టర్ ఏపీడీ కార్యాలయం అటెండర్ బాబురావు శ్వాసకోస వ్యాధితో శని వారం మృతి చెందాడు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు ప్రభుత్వం అందజేసింది. ఎంపీడీవో పి.అనురాధ, ఎన్ఆర్ ఈజీఎస్ ఏపీవో జె.రామారావు, ఏపీడీ, ఎన్ఆర్ ఈజీఎస్ కార్యాలయ సిబ్బంది, బాబురావు మృతదేహానికి ఘన నివాళుల ర్పించి కుటుం బానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఆగిరిపల్లిలో నాలుగు అర్జీలు



ఆగిరిపల్లి : ఆగిరిపల్లి పం చాయతీ కార్యాలయం లో శనివారం నిర్వహించిన మీ ఇంటికి మీ భూమి గ్రామ సభలో నాలుగు దరఖాస్తులు అందాయి. డిప్యూటీ తహ సీల్దార్ కె.లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో ముగ్గురు రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను అందజేశారు. ఆర్ఐ పి.విజయలక్ష్మి, సర్పంచ్ ఉలాసబుజ్జి, ఎంపీటీసీ సభ్యురాలు చౌటపల్లి సుధా రాణి, వీఆర్వో ప్రసాద్, ఈవో జోగిరాంబాబు పాల్గొన్నారు.

వంట ఏజెన్సీలను ఇబ్బందులు పెట్టడం దారుణం

చాట్రాయి : మధ్యాహ్నం భోజనం వంట ఏజెన్సీలను ప్రభుత్వం అప్పుల సుడిగుండంలో నెడుతూ ఇబ్బందులకు గురి చేయటం అన్యాయమని వంట ఏజన్సీల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు దుర్గంపుల్లారావు విమర్శించారు. చాట్రాయిలో శని వారం ఆయన విలేకరుతో మాట్లాడారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ పైకం పెంచాలని రాష్ట్ర వ్యాప్తంగా వంట ఏజెన్సీలు ఆందోళన చేయగా, ఎట్టకేలకు ఒక్కో విద్యార్థికి రూ.1.35 పైసలు పెంచి, మూడుగుడ్లు పెట్టాలని షరతు విధించారన్నారు. రూ.5తో గుడ్డు కొని పెట్టలేమని ప్రభుత్వానికి మొరపెట్టుకోగా రూ.2.35 పైసలు చొప్పున గుడ్లు సరఫరా చేస్తున్నారని, సరఫరా చేసిన గుడ్లకు వారానికి ఒక్కోవిద్యార్థికి రూ .7.05 పైసలు చొప్పున మినహాయించుకోవాల్సి ఉండగా, రూ .14.10 మినహాయించుకుంటున్నారని వాపోయారు. వంట ఏజెన్సీలను పార్టీ కార్యకర్తలకు స్వచ్ఛంద సంస్థలకు కట్టబెట్టే కుట్రతో ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

What are the total marks scored...

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What value should come in place of the question mark (?) in the following questions?

1. $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
(1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 81

2. $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
(1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$
(5) None of these

3. $\left\{(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right\}\div\left\{(14)^2\times(529)^{\frac{1}{2}}\right\}=?$
(1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50

4. –676.76 + 1237 + 897.34 – ? = 1294.25
(1) 168.2 (2) 164.2 (3) 154.2 (4) 164.8
(5) None of these

5. $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6+36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$ = ?
(1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170

Direction (6-10): Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student→ Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Marketing (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Priti	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Priti in all the six subjects together?
(1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these

7. What is the average marks scored in Reasoning by all the students?
(1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these

8. Marks scored by Kumkum in Computer is **approximately** what percentage of marks scored by Alka in English?
(1) 42% (2) 41% (3) 40% (4) 39%
(5) None of these

9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Priti in Reasoning and Alka in Math?
(1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these

10. What is the aggregate **approx** percentage of Poonam considering all the six subjects?
(1) 47% (2) 54% (3) 57% (4) 50%
(5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
(1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33

12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
(1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5

13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
(1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25

14. 19 35 89 217 ? 899
(1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467

15. 19 29 47 77 125 ?
(1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 225

16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
(1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these

17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
(1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
(4) 66 cm/s (5) 44 cm/s

18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
(1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :

1. (3) $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
$\Rightarrow \frac{66\times\sqrt{?}}{78}=11$
$\Rightarrow \sqrt{?}=\frac{78\times11}{66}=13$
$\therefore$? = 169

2. (1) $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
$=\frac{9}{2}+\left(1\times\frac{9}{26}\right)-\frac{40}{13}$
$=\frac{9}{2}+\frac{9}{26}-\frac{40}{13}$
$=\frac{117+9-80}{26}$
$=\frac{46}{26}=\frac{23}{13}$

3. (2) $\left[(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right]\div\left[(14)^2\times(529)^{\frac{1}{2}}\right]$
= (21 × 207 × 7) ÷ (196 × 23)
$=\frac{21\times207\times7}{196\times23}=6.75$

4. (5) – 676.76 + 1237 + 897.34 – ? = 1294.25
$\Rightarrow$ 1457.58 – ? = 1294.25
$\Rightarrow$? = 1457.58 – 1294.25
= 163.33

5. (4) $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6+36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$
$=\frac{(110+64+16)^2}{100}+375+544$
$=\frac{36100}{100}+919$
= 919 + 361 = 1280

(6-10) :

6. (3) Required total
$=150\times\frac{70}{100}+120\times\frac{50}{100}+50\times\frac{56}{100}+50\times\frac{58}{100}+100\times\frac{57}{100}+200\times\frac{54.5}{100}$
= 105 + 60 + 28 + 29 + 57 + 109
= 388

7. (4) Required average
$=\frac{50}{5\times100}\times(52+56+70+64+48)$
$=\frac{1}{10}\times290$
= 29

8. (2) Required percentage (%)
$=\left[\frac{50\times\frac{54}{100}}{120\times\frac{55}{100}}\times100\right]\%$
$=\left(\frac{27}{66}\times100\right)\%$
= 40.90% ≈ 41%

9. (5) Required difference
$=\left(50\times\frac{52}{100}+200\times\frac{57}{100}\right)-\left(50\times\frac{56}{100}+150\times\frac{48}{100}\right)$
= (26 + 114) – (28 + 72)
= 140 – 100 = 40

10. (4) Total marks obtained by Poonam
$=150\times\frac{56}{100}+120\times\frac{40}{100}+50\times\frac{48}{100}+50\times\frac{46}{100}+100\times\frac{53}{100}+200\times\frac{52.5}{100}$
= 84 + 48 + 24 + 23 + 53 + 105
= 337
$\therefore$ Required % $=\left(\frac{337}{670}\times100\right)\%$
= 50.29 %
≈ 50%

(11-15) :


11. (2) The number series is as follows
3 × 2 + 5 = 11
11 × 3 – 6 = **27**
27 × 4 + 7 = 115
115 × 5 – 8 = 567
567 × 6 + 9 = 3411

12. (4) The number series is as follows:
326.34375 ÷ 1.5 + 1.5 = 219.0625
219.0625 ÷ 2.5 + 2.5 = 90.125
90.125 ÷ 3.5 + 3.5 = 29.25
29.25 ÷ 4.5 + 4.5 = 11
11 ÷ 5.5 + 5.5 = **7.5**

13. (4) The number series is as follows:
5 × 4 + 3 = 23
7 × 3 + 3 = 24
9 × 2 + 3 = **21**
11 × 1 + 3 = 14

14. (5) The number series is as follows :
$19+2\times2^3=35$
$35+2\times3^3=89$
$89+2\times4^3=217$
$217+2\times5^3=$ **467**
$467+2\times6^3=899$


15. (3) The number series is as follows:



16. (1) Let the no. of filler pipe = x
$\therefore$ No. of empty pipe = $8-x$
ATQ, $\frac{8-x}{6}-\frac{x}{8}=\frac{1}{6}$
$\Rightarrow \frac{4(8-x)-3x}{24}=\frac{1}{6}$
$\Rightarrow 32-4x-3x=4$
$\Rightarrow 7x=28$
$\Rightarrow x=4$

17. (4) Let the speed of smaller wheel = x c.m/s
In 10 sec, it will cover $10x$ cm.
$\therefore$ Distance covered by the smaller wheel in one revolution
$=2\times\frac{22}{7}\times3.5=22$ cm
$\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec
$=\frac{10x}{22}=\frac{5x}{11}$ .... (i)
Distance covered by bigger wheel in 10 sec = $(1980-10x)$ cm
$\therefore$ No. of revolutions made by bigger wheel in 10 sec $=\frac{1980-10x}{44}$ ....(ii)
ATQ,
$\frac{5x}{11}=\frac{1980-10x}{44}$
$\Rightarrow 20x+10x=1980$
$\Rightarrow 30x=1980$
$\Rightarrow x=\frac{1980}{30}=66$ cm/sec.

18. (3)



Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 27
హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ **ఖాళీలు:** 20
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్ఆర్‌డి/ హెచ్ఆర్ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ **ఖాళీలు:** 2
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)
ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్/ రోల్ నెం వచ్చిన తరవాతనే ఓఎన్‌జిసికి అప్లయ్ చేసుకోవాలి
యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
యుజిసి నెట్ 2017 : నవంబరు 5
యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in
ఓఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి
ఓఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
ఓఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో
వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్ఎఫ్ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్ఎఫ్ఎల్)- **మేనేజ్‌మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 36**
విభాగాలవారీ ఖాళీలు: హెచ్ఆర్ 12, మార్కెటింగ్ 24
వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు
అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబిఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబిఏ/ పీజీడిబిఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న
పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు
దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్/ దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6
వెబ్‌సైట్: www.nationalfertilizers.com

అడ్మిషన్స్

ఎన్ఎల్ఎస్ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్ఎల్ఎస్ఐయు)- కింది **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంట లెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ ఛైల్డ్ రైట్స్ లా/ కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్) **అర్హత:** డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీ	ఏరోజుకారోజు	252208	9848824365
శ్రీసాయి వెంకరాఘవ ఏజెన్సీ	ఏరోజుకారోజు	251644	9966552447

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర-నేనేరాజు నేనే మంత్రి
న్యూప్యాలెస్ - ఫిదా
శ్రీకృష్ణా - ఆనందోబ్రహ్మ
వెంకట్రామా - జయ జానకి నాయక

నిబంధనలు పాటిస్తే పిత్రార్జిత భూములపై హక్కులు

తహసీల్దారు సురేష్‌కుమార్

ఎ.కొండూరు: పిత్రార్జిత భూములకు రైతులు పాస్ పుస్తకాలు పొందాలంటే నియమాలు ఉన్నాయని, 1బి, అడంగళ్‌లో ఉన్న పేరు ఆధారంగా కుటుంబ సభ్యులు అందరూ ఐక్యంగా ఉండి రెవెన్యూ వారికి లిఖితపూర్వకంగా హక్కుల విషయమై స్టేట్‌మెంట్లను సమర్పిస్తే పాస్ పుస్తకాలు మంజూరు చేస్తామని ఎ.కొండూరు తహసీల్దారు సురేష్‌కుమార్ తెలిపారు. మండలంలోని కృష్ణారావుపాలెం గ్రామంలో శనివారం నిర్వహించిన మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా కొన్ని గ్రామాలలో అగ్రిమెంట్లు, పిత్రార్జిత భూమి సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, అగ్రిమెంట్ మీద ఏమీ రాదని, అనువంశికంగా వచ్చే పిత్రార్జిత భూములకు అన్నదమ్ముల మధ్య ఐక్యతతో హక్కుపత్రాలు పొందే హక్కు కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రైతుల వద్ద నుంచి అర్జీలు తీసుకున్నారు. గ్రామంలో రైతుల నుంచి 95 అర్జీలు వచ్చినట్లు తహసీల్దారు తెలిపారు. రెవెన్యూ సభలకు రైతుల నుంచి మంచి స్పందన లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు ఖాదర్‌బాబా, వీఆర్వో జమలయ్య, ఆర్ఐ మోహనరావు పాల్గొన్నారు.


కృష్ణారావుపాలెంలో పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్న తహసీల్దారు సురేష్ కుమార్

రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

గంపలగూడెం: ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్‌ల రుణాలకు ఎంపిక చేసేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు 1,516 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా 1,340 మంది హాజరయ్యారు. వారందరికి సంబంధించిన సర్టిఫికెట్లను అధికారులు పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్డీవో కుర్రా ప్రభాకరరావు, ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ బాలసుబ్రహ్మణ్యం, వినగడప, గంపలగూడెం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్లు కోటేశ్వరరావు, ఫీల్డ్ ఆఫీసర్ దాసు, గంపలగూడెం కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ తాళ్ళూరి ఉషాజ్యోతి, చతుర్వేదుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.


అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

మొక్కలు నాటి సంరక్షించాలి

తిరువూరు: మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించటం బాధ్యతగా ప్రతి ఒక్కరు గుర్తించాలని మునిసిపల్ కమిషనర్ జి.రఘుకుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఫ్యాక్టరీ సెంటర్ నుంచి ఆర్సీయం చర్చి వరకు మధిరరోడ్డు ప్రధాన రహదారికి ఇరువైపుల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిసరాల పరిశుభ్రత పాటించడంతో పాటు మురుగునీరు పరసరాల్లో నిల్వ ఉండకుండా జాగ్రత్త వహించాలన్నారు. స్వచ్ఛ తిరువూరు స్థాపనలో పట్టణ ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



సమ్మె చేస్తున్న గ్రామీణ తపాల ఉద్యోగులు

వేతన కమిటీ సిఫార్సులు అమలు చేయాలి

తిరువూరు: గ్రామీణ తపాల ఉద్యోగులకు ఏడో వేతన కమిటీ, కమలేష్‌చంద్ర కమిటీ సిఫార్సులు వెంటనే అమలు చేయాలని గ్రామీణ తపాల ఉద్యోగులు డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధనకు డాక్‌సేవక్‌లు చేస్తున్న ఆందోళన శనివారం నాలుగో రోజుకు చేరుకుంది. మద్రాసు హైకోర్టు క్యాట్ ఉత్తర్వుల ప్రకారం గ్రామీణ తపాల ఉద్యోగులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. బి.లక్ష్మణరావు, రహీమ్, వాసు, నరసింహారావు, నాగుర్‌బీ, తదితరులు పాల్గొన్నారు.

అడంగల్‌లో జడ్పీ భూముల నమోదుపై చర్యలు

తిరువూరు: మీ ఇంటికి - మీ భూమి గ్రామసభల్లో జిల్లా పరిషత్‌కు సంబంధించిన భూముల్ని రెవెన్యూ అడంగల్‌లో జిల్లా పరిషత్ భూములుగా నమోదు చేయించాలని జడ్పీ సీఈవో ఆదేశాల మేరకు స్థానిక అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. శనివారం మండలంలోని వామకుంట్లలో జరిగిన గ్రామ సభలో ఎమ్డీవో వి.వి.ప్రసాదు, ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు జిల్లా పరిషత్ భూములకు సంబంధించిన సమాచారం తహసీల్దారు జి.బాలకృష్ణారెడ్డికి అందించారు. పట్టణంలోని నడింతిరువూరు పరిధిలో ఆర్ఎస్ నెం.147/19లో 48 సెంట్లు, ఆర్ఎస్‌నెం,152/2 లో 48సెంట్లు, 159/4లో 1.04 ఎకరాలు, 170/7లో 9సెంట్లు, 179/11లో 2.24 ఎకరాలు, మొత్తం 5.92 ఎకరాల జిల్లా పరిషత్ స్థలం ఉందని వివరాలు అందించారు. వావిలాల గ్రామ సభలో రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు అందించారు. ఈ గ్రామ సభలో ఎంపీటీసీ బండి పార్థసారథి పాల్గొన్నారు.



వావిలాల గ్రామ సభలో పాస్‌పుస్తకం అందిస్తున్న అధికారులు

విద్యార్థులు ఆధార్ వివరాలు అందించాలి

తిరువూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చదివే జూనియర్, సీనియర్ విద్యార్థులు ఉపకార వేతనం పొందేందుకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు ఈ నెల 20న కాలేజీ కార్యాలయంలో అందించాలని ప్రిన్సిపాల్ డా.టి.రంగరాజు తెలిపారు. స్కాలర్‌షిప్ పొందగోరు విద్యార్థులు తమ ఆధార్‌కార్డు, కులధ్రువీకరణ, ఆదాయ పత్రం, బ్యాంక్ ఎకౌంట్, ఈమెయిల్ ఐడి, రేషన్‌కార్డు తప్పని సరిగా అందించాలని లేని పక్షంలో ఉపకార వేతనాలు అందవని తెలిపారు.


నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న సీనియర్ ఫొటోగ్రాఫర్లు

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

తిరువూరు: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ పరిధిలోని ఫొటోస్టూడియోల నిర్వాహకులు ర్యాలీ నిర్వహించిన అనంతరం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్టూడియోల నిర్వహణలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. యూనియన్ అధ్యక్షుడుగా పి.మోహనరావు, కార్యదర్శిగా సామంతపూడి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడుగా కొండ, కోశాధికారిగా చిన్నికృష్ణలు ఎంపికయ్యారు. సీనియర్ ఫొటోగ్రాఫర్లు వాణి రంగారావు, వీనస్ గురుబ్రహ్మం, ఎస్.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

'ఇంటింటికి తెలుగుదేశం' జయప్రదం చేయండి

తిరువూరు: నియోజకవర్గంలో సెప్టెంబర్ 3 నుంచి 30వ తేది వరకు నిర్వహించనున్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు అన్నారు. శనివారం పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో ఈ కార్యక్రమంపై చర్చించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. దీపం పథకం, సీఎం సహాయనిధి, రైతు రుణమాఫీ, డ్వాక్రా సంఘాలకు మూలనిధి, తదితర పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ ప్రజాప్రతినిధులు, వివిధ కమిటీల సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తప్పని సరిగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు రాజేశ్వరరావు, తాళ్ళూరి రామారావు, శీతారామప్రసాదు, దొడ్డా లక్ష్మణరావు, యనమద్ది నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఎ.కొండూరు: మండలంలోని కంభంపాడు జూనియర్ కళాశాలలో 2017-18 విద్యాసంవత్సరానికి గాను ఖాళీగా ఉన్న జంతుశాస్త్రం, రసాయనశాస్త్రం, తెలుగు, ఇంగ్లీష్ బోధించే లెక్చరర్ల పోస్టుల భర్తీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్‌కె.ఆయుబ్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే కంభంపాడు జూనియర్ కాలేజీలో లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పలుమార్లు 'ఆంధ్రజ్యోతి' కథనాలు ప్రచురించింది. ఈ మేరకు కాంట్రాక్ట్ పద్ధతిపై భర్తీచేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో ఈ ప్రక్రియకు పూనుకున్నారు. పోస్టుగ్రాడ్యుయేట్ చేసిన వారు, రిటైర్ అయిన లెక్చరర్లు, ప్రొఫెసర్లు, స్కూల్ అసిస్టెంట్లు అర్హులని, మొదటి ప్రాధాన్యత రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. దరఖాస్తులను ఈనెల 28వ తేదీ లోపు కళాశాలలో అందించాలని, 30న ఇంటర్వ్యూలు, 31న అర్హుల జాబితా ప్రకటన జరుగుతుందని, నియమించిన వారికి గంటకు రూ.150 చొప్పున రూ.10వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

మొక్కలను సంరక్షించడం అందరి బాధ్యత

నందిగామ: మొక్కలు నాటడం, వాటిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, పట్టణంలో జీడీఎంఎం కళాశాల యాజమాన్యం మొక్కలు పోషిస్తున్న విధానం అభినందనీయమని శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. శనివారం కళాశాల ఆవరణతో పాటు డీవీఆర్ కాలనీలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు.